




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :274 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 14 - ఏప్రిల్ - 2026


## ముగిసిన దుర్గగుడి పాలకమండలి సమావేశం.. 37 అంశాలపై చర్చ



దుర్గగుడి పాలకమండలి సమావేశంలో ప్రధానంగా 37 అంశాలపై చర్చ జరిగింది.

ఆలయంతో పాటు క్యూలైన్లలోనూ భక్తుల కోసం టీవీలు పెట్టి అమ్మవారి పూజా కార్యక్రమాలు వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించినట్లు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ తెలిపారు.

టీవీలు ఇచ్చేందుకు దాతలు ముందుకొచ్చారని వెల్లడించారు.

విజయవాడ, ఏప్రిల్ 13: దుర్గగుడి పాలకమండలి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో 37 అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. మిగతా..2లో

## ఈ ప్రభుత్వం రైతుల కోసమా.. దళారుల కోసమా?



కోటా పూర్తయ్యిందనే సాకుతో కొనుగోళ్లు నిలిపివేయడంపై అధికారులను నిలదీశారు.

రైతులకు వెనక్కి ఇచ్చేయడం అత్యంత దారుణమని ఆయన ధ్వజమెత్తారు.

హైదరాబాద్: పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందంటూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కోటా పూర్తయ్యిందనే సాకుతో కొనుగోళ్లు నిలిపివేయడంపై అధికారులను నిలదీశారు. కాంగ్రెస్ హయాంలో మిగతా..2లో

## రాజకీయం చేయకండి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి విజ్ఞప్తి




- ఇక్కడి రాష్ట్రాలకు తాము ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వబోమని హామీ ఇచ్చారు.
- డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయవద్దని ఆయన కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని కోరారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో స్పందించారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయవద్దని ఆయన కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని కోరారు. డీలిమిటేషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోదని హామీ ఇచ్చారు.

## డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై

# సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

- డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ఉద్దేశ్యం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడమేనని ఆయన పేర్కొన్నారు.




హైదరాబాద్: డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు.

### దుష్ప్రచారం జరుగుతోంది

మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు.

## రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు

# రాజ్యాంగ విరుద్ధం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఖండించారు.
- “అత్యధిక ఆదాయం ఇచ్చే ప్రాంతాలకే ఎక్కువ సీట్లు ఇవ్వాలన్నది రేవంత్ రెడ్డి వాదన.
- గతంలో పార్లమెంట్‌లో బిల్లు కాపీలు చించివేసిన ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలతో కాంగ్రెస్ పొత్తులు పెట్టుకోవడంపై నిలదీశారు.



హైదరాబాద్: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఖండించారు. ఆదాయం ప్రాతిపదికన సీట్ల విభజన జరగాలన్న రేవంత్ రెడ్డి వాదనను రాజ్యాంగ విరుద్ధమని కొట్టిపారేశారు. “అత్యధిక ఆదాయం ఇచ్చే ప్రాంతాలకే ఎక్కువ సీట్లు ఇవ్వాలన్నది రేవంత్ రెడ్డి వాదన. అదే నిజమైతే హైదరాబాద్‌కే అన్ని సీట్లూ ఇవ్వాలా? వెనుకబడిన పాలమూరు, ఆదిలాబాద్ వంటి జిల్లాల పరిస్థితి ఏమిటి?“ అని సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు నిధులు పంపి, ఇప్పుడు డబ్బు చుట్టూనే సిద్ధాంతాలు అల్లుతున్నారా? అని ఎద్దేవా చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పునాదులను కాంగ్రెస్ బలహీన పరుస్తోందని విమర్శించారు. అంబేద్కర్ జయంతికి ముందే మిగతా..2లో

## విజయ్ చాలా పెద్ద స్టార్ ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయం




- జనసేనాని విత్ జెన్‌జీ కార్యక్రమంలో విజయ్ పై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు
- రాజకీయాల్లో రాణించడానికి విజయ్ కు సలహా ఇస్తారా అని పవన్ కల్యాణ్ కు ప్రశ్న

ఢిల్లీ : ఇటీవల రాజకీయాల్లోకి అడుపెట్టిన తమిళనాడు ఎన్నికల్లో బరిలోకి దిగిన నటుడు విజయ్ కు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మద్దతు తెలిపారు.

## మహిళా సీఎంగా అలాంటి

## సలహా ఇచ్చినందుకు సిగ్గుపడాలి‘

## మమతపై అమిత్ షా ఫైర్

- రాత్రి 7 తర్వాత ఇళ్ల బయటకు రావద్దన్నారు
- మహిళా సీఎంగా మహిళలకు ఇచ్చిన సలహాకు మమత సిగ్గుపడాలి
- బీజేపీ వస్తే, యువతులు అర్ధరాత్రీ స్కూటర్‌పై తిరగొచ్చు
- బంగాల్ ఎన్నికల ర్యాలీల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



ఢిల్లీ : మహిళా ముఖ్యమంత్రి అయినప్పటికీ మమతా బెనర్జీ బంగాల్ సోదరీమణులకు భద్రతను కల్పించలేక పోయారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మండిపడ్డారు. సంచలనం సృష్టించిన కోల్‌కతా ఆర్‌జీ కర్ రేప్ కేసుపై మమత స్పందిస్తూ, రాత్రి 7 తర్వాత ఇళ్ల బయటకు రావద్దని మహిళలకు సలహా ఇచ్చారని ఆయన విమర్శించారు. ఒక మహిళా సీఎంగా మహిళామణులకు ఆ విధమైన సలహా ఇచ్చినందుకు మిగతా..2లో

## పార్లమెంటు కొత్త చరిత్ర లిఖించడానికి

# చేరువలో ఉంది

- నారీ శక్తి వందన్ సమ్మేళన్‌లో ప్రధాని కీలక వ్యాఖ్యలు
- మహిళా రిజర్వేషన్ బిల్లు 21వ శతాబ్దపు పెద్ద నిర్ణయం
- 2029లోగా అమలు చేయాలని లక్ష్యం
- అన్ని పార్టీల సహకారం అవసరమని మోదీ పిలుపు



ఢిల్లీ : దేశం కొత్త చరిత్రను లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయాల్లో ఒకటిగా నిలిచే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసేందుకు భారత్ సిద్ధమవుతోందని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఈ నిర్ణయం పూర్తిగా మిగతా..2లో

## హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు




- శ్రీకాకుళం జిల్లా వాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది.
- తిరుపతికి నేరుగా మొదటి రెగ్యులర్ రైలు సర్వీసు ప్రారంభమైంది.
- ఇవాళ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఈ రైలును ప్రారంభించారు.

శ్రీకాకుళం, ఏప్రిల్ 13: శ్రీకాకుళం జిల్లావాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా మొదటి రెగ్యులర్ రైలు ప్రారంభమైంది. హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. రూ.35 కోట్లతో శ్రీకాకుళం రైల్వేస్టేషన్ అభివృద్ధి చేశామని రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం ప్రజల దీర్ఘకాలిక

## ప్రజల భద్రత, పర్యావరణంపై

# జాగ్రత్తల విషయంలో రాజీ పడొద్దు

- కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీ
- కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై సమీక్ష
- పరిశ్రమల ఏర్పాటులో వేగం అనుమతుల్లో సులభతరంపై చర్చ




అమరావతి : మే నెలాఖరులోగా డి-రెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని ఆ మేరకు ఆర్డినెన్సులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం భేటీ అయ్యారు. కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై సమీక్షించారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం, అనుమతుల్లో సులభతరం అనవసరపు పర్మిషన్ల నియంత్రణపై చర్చించారు. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ సీఎం ముందు ఉంచారు. స్టీల్ సెక్రటరీ ప్రతిపాదనలపై రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ సమీక్షించారు. 800కిపైగా ఉన్న నిబంధనలను 100 లోపునకు తీసుకురావాలని సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. పర్మిషన్లు, లైసెన్సులను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని సూచనలు చేశారు. ప్రజల భద్రత, పర్యావరణం వంటి అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. అటవీ చట్టాలను వీలైనంత మేరకు సరళీకరించాలని

## అమరావతి బిల్లుకు రాజముద్ర.. రాష్ట్రపతి ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్, ఎంపీలు

- “మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-మా రాజధాని అమరావతి“ అని ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునేలా చేశారని వారు హర్షం వ్యక్తం చేశారు.
- ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజముద్ర వేయడం చరిత్రాత్మకమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షను నెరవేర్చిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపేందుకు, మంత్రి లోకేశ్ నేతృత్వంలోని ఎన్డీఏ ఎంపీల బృందం సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ చారిత్రక నిర్ణయంతో “మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-మా రాజధాని అమరావతి“ అని ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునేలా చేశారని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ తీవ్రంగా నష్టపోయిందని రాష్ట్రపతికి వివరించారు. మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

# విజయ్ చాలా పెద్ద స్టార్ ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయం

విజయ్ సమర్ధుడని, చాలా పెద్ద స్టార్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తి ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయమని అన్నారు. ఇటీవల 'జనసేనాని విత్ జెన్‌జీ' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో విజయ్‌కు సలహా ఇస్తారా అని అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానిమిచ్చారు. 'నేను ఎవరికీ సలహా ఇవ్వను. నా పిల్లలకు విషయంలో కూడా అంతే. ప్రతి ఒక్కరూ తమదైన మార్గంలో ముందుకు వెళ్లగలరు. ఇక విజయ్ విషయానికొస్తే ఆయన చాలా పెద్ద స్టార్. ప్రతి పౌరుడికి రాజకీయాల్లోకి రావడానికి, పార్టీ స్థాపించడానికి హక్కు ఉంది. ఆయన ఏ పాత్రలో ఉన్నా ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయమని నేను భావిస్తున్నా' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

కోరిక నెరవేరిందంటూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల జిల్లా చరిత్రలో తొలిసారిగా శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రెగ్యులర్ రైలు సర్వీస్ ప్రారంభమైందని తెలిపారు. త్వరలో మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పూర్తవుతుందని తెలిపారు. ఇక హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు శ్రీకాకుళం రోడ్ నుంచి ప్రతి సోమవారం, తిరుపతి నుంచి ప్రతి ఆదివారం అందుబాటులో ఉంటుంది. గతంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని శ్రీకాకుళం నుంచి తిరుపతికి రైలు నడపాలని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరారు. వెంటనే స్పందించిన రైల్వేమంత్రి ఈ ప్రతిపాదనలపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో రెగ్యులర్ రైలును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈక్రమంలో తాజాగా శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి తిరుపతికి రైలు నంబర్ 17439/40 హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. ఈ హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం సాయంత్రం తిరుపతి నుంచి బయల్దేరుతుంది.. అలాగే ప్రతి సోమవారం శ్రీకాకుళం రోడ్డు నుంచి బయల్దేరుతుంది.

# ముగిసిన దుర్గగుడి పాలకమండలి సమావేశం.. 37 అంశాలపై చర్చ

అనంతరం దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు కల్పించాల్సిన మెరుగైన సౌకర్యాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు. ఆలయంతో పాటు క్యూలైన్లలోనూ భక్తుల కోసం టీవీలు పెట్టి అమ్మవారి పూజా కార్యక్రమాలు వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించామన్నారు. టీవీలు ఇచ్చేందుకు దాతలు ముందుకొచ్చారని వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్యరీత్యా ఓ హాస్పిటల్‌తో ఎంవోయూ చేసుకోబోతున్నామని చెప్పారు. కనకదుర్గానగర్‌లో మరుగుదొడ్లు గంజాయి బ్యాచ్ వాడుతున్నారని తెలిసిందని.. ఇకపై అలా జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోబోతున్నామని తెలిపారు. అమ్మవారికి 234 ఎకరాలు ఉన్నాయని... కొన్ని చోట్ల కౌలు జరగడం లేదని.. మరికొన్ని చోట్ల అన్యాక్రాంతమైనట్లు గుర్తించామన్నారు. వాటిపైన ఏం చేయాలనే అంశంపై చర్చించామని దుర్గగుడి చైర్మన్ రాధాకృష్ణ పేర్కొన్నారు.

### అన్నివిధాలుగా దుర్గగుడి అభివృద్ధి: ఈవో

ఇంద్రకీలాద్రిపై భక్తులకు క్యూలైన్లలో ఇబ్బందులు తెలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్ణయించామని ఈవో శీనానాయక్ తెలిపారు. దుర్గగుడి అన్నివిధాలా అభివృద్ధి చెందాలన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని నిర్ణయించినట్లు చెప్పారు. భూములను కౌలుకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. జూన్ నాటికి లడ్డూపోటు, అన్నదానం ప్రారంభిస్తామన్నారు. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగానే ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈవో శీనానాయక్ వెల్లడించారు.

# డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

### రెండూ వేర్వేరు

మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు.

### మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు

మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు రాజ్యాంగ విరుద్ధం

ఆయన ఆశయాలను కించపరిచేలా ముఖ్యమంత్రి మాట్లాడటం బాధాకరమని, అంబేద్కర్ బతికుంటే కాంగ్రెస్‌ను దేశం నుంచి బహిష్కరించేవారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకమని విమర్శించారు. గత 50 ఏళ్లలో 33 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించిన ఆయన, గతంలో పార్లమెంట్‌లో బిల్లు కాపీలు చించివేసిన ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలతో కాంగ్రెస్ పొత్తులు పెట్టుకోవడంపై నిలదీశారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచాలని ప్రధాని మోదీ నిర్ణయించారని, ఇది అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయడమేనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ విభజన రాజకీయాలకు నిదర్శనమని, ఇప్పటికైనా రాజ్యాంగ విలువలపై గౌరవంతో మాట్లాడాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# రాజకీయం చేయకండి: రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి విజ్ఞప్తి

మేం కూడా దక్షిణాది రాష్ట్రంలోనే ఉన్నామని వ్యాఖ్యానించారు. ఇక్కడి రాష్ట్రాలకు తాము ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వబోమని హామీ ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరుగుతుందని కిషన్ రెడ్డి అన్నారు. ఈ ప్రక్రియకు రెండేళ్ల సమయం పడుతుందని తెలిపారు. కాబట్టి ఈ ప్రక్రియను ఎవరు కూడా రాజకీయం చేయవద్దని కోరారు. దక్షిణాది నుంచి ప్రస్తుతం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రమంత్రులు అయ్యారని, డీలిమిటేషన్ జరిగితే చప్రాసీ పదవి కూడా రాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని, ఈ వ్యాఖ్యలపై మీరేం సమాధానం చెబుతారని కిషన్ రెడ్డిని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. దానికి కిషన్ రెడ్డి స్పందిస్తూ, రేవంత్ రెడ్డి వారానికి ఒకసారి ఢిల్లీకి వెళుతున్నారని, ఎందుకు అలా వెళుతున్నారో ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఏ పదవి కావాలన్నా ఆయన ఢిల్లీకి డబ్బులు మోసుకెళుతున్నారని ఆరోపించారు. కానీ బీజేపీలో అలా ఉండదని అన్నారు. అందుకే ఆయన చప్రాసీ వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.

# ఈ ప్రభుత్వం రైతుల కోసమా.. దళారుల కోసమా?



రైతులు తమ పంటను మద్దతు ధరకు అమ్ముకోలేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీ, కేరళ పర్యటనల్లో బిజీగా ఉంటూ గాలి మోటార్లలో తిరుగుతున్నారని, వారికి నేల మీద ఉన్న రైతుల బాధలు పట్టడం లేదని విమర్శించారు. సదాశివపేట మార్కెట్‌లో ఇప్పటికే కొన్న శనగలను కూడా, బిల్లులు కావడం లేదనే సాకుతో బస్తాలు ఖాళీ చేసి రైతులకు వెనక్కి ఇచ్చేయడం అత్యంత దారుణమని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన 60 వేల క్వింటాళ్ల శనగలను వెంటనే రూ. 5,870 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రతి పంటకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు ఆ మాటను 'బోగస్' చేసిందని విమర్శించారు. కనీసం సన్న వడ్లకైనా బోనస్ ఇస్తారో లేదో స్పష్టం చేయాలన్నారు. మొక్కజొన్న, జొన్న, సన్ ఫ్లవర్ కొనుగోలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు పక్క రాష్ట్రాలకు వెళ్లి తక్కువ ధరకే అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీసం 24 గంటల ఉచిత విద్యుత్ కూడా ఇవ్వడం లేదని, కేవలం 10 గంటల కరెంటుతో పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. "కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను కొనరు. ఈ ప్రభుత్వం రైతుల కోసమా? లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా?" అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే ఢిల్లీ పర్యటనలు ఆపి, పంట కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత, పర్యావరణంపై జాగ్రత్తల విషయంలో రాజీ పడొద్దు

మొదటి పేజీ తరువాయి

కేంద్ర బృందానికి సూచనలు చేశారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర నిబంధనలు పెట్టాలని డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలని చెప్పారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవిత కాలం చెల్లుబాటు కావాలని అన్నారు. వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాలి: దరఖాస్తు నుంచి అనుమతుల వరకూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలని సీఎం తెలిపారు. ఫేజ్-2 అమలు తర్వాత పరిశ్రమల అనుమతులకు ఏర్పాటుకు ఇప్పుడున్న ప్రక్రియలో 40 శాతం మేర సమయం తగ్గాలని అన్నారు. పరిశ్రమలకు అనుమతులు, నిబంధనలను సడలించే విషయంలో తమ ప్రతిపాదనలకంటే రాష్ట్రం చాలా ముందుందని కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ అభిప్రాయపడ్డారు. తాము ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్ర బృందానికి వివరించారు. ప్రజలకు సేవలు అందించడం కోసం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాన్ని అవలంభిస్తున్నట్టు సీఎం వెల్లడించారు. డి-రెగ్యులేషన్ ఫేజ్-3ను చేపడుతున్నారా అని స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ ను సీఎం చంద్రబాబు అడిగారు. జూన్ నుంచి ఫేజ్-3పై పని చేస్తామని స్టీల్ సెక్రటరీ చెప్పారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఏఐ టూల్స్ వినియోగానికి పెద్ద పీట వేయాలని స్టీల్ సెక్రటరీకి సీఎం సూచనలు చేశారు. డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్, అవేర్-2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థలను తాము వినియోగిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# పార్లమెంటు కొత్త చరిత్ర లిఖించడానికి చేరువలో ఉంది

మొదటి పేజీ తరువాయి

మహిళల సాధికారతకు అంకితమైందని స్పష్టం చేశారు.

మహిళల శక్తికి అంకితమైన నిర్ణయం

దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలక దశలో ఉన్న ఈ సమయంలో మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం అత్యవసరమని మోదీ అన్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న మహిళా రిజర్వేషన్ అంశంపై ఇప్పుడు స్పష్టమైన ముందడుగు పడబోతోందని పేర్కొన్నారు. "ఇది కేవలం ఒక బిల్లు కాదు. మహిళల శక్తికి అంకితమైన నిర్ణయం. దేశ భవిష్యత్తు సంకల్పాలను నెరవేర్చే దిశగా ఇది కీలకమైన అడుగు" అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ అవసరం దాదాపు నాలుగు దశాబ్దాలుగా చర్చలో ఉందని, అన్ని రాజకీయ పార్టీలూ తమ తమ స్థాయిలో ఈ అంశాన్ని ముందుకు తీసుకువచ్చాయని మోదీ గుర్తు చేశారు. 2023లో పార్లమెంట్‌లో నారీ శక్తి వందన్ అధినియమాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఆ సమయంలోనే 2029లోగా అమలు చేయాలని అన్ని పార్టీలు కోరిన విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు.

### రాజకీయాలను పక్కనపెట్టి సహకరించాలని మోదీ పిలుపు

ఈ నేపథ్యంలో 2029ను లక్ష్యంగా పెట్టుకుని మహిళా రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రధాని తెలిపారు. ఏప్రిల్ 16



నుంచి పార్లమెంటులో ఈ అంశంపై సమగ్ర చర్చలు జరగనున్నాయని చెప్పారు. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలను పక్కనపెట్టి సహకరించాలని పిలుపునిచ్చారు. "సమష్టి కృషితో పార్లమెంట్ గౌరవం మరింత పెరుగుతుంది. దేశంలోని ప్రతి మహిళ గర్వపడేలా ఈ నిర్ణయం ఉండాలి" అని అన్నారు. మహిళల ప్రాతినిధ్యం పెరగడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని మోదీ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కేవలం నినాదంగా కాకుండా, పాలనలో సహజ భాగంగా మారాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. ఈ బిల్లు ఆ దిశగా ఒక పెద్ద అడుగు అవుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళల పాత్రను ఉదాహరణగా చూపిస్తూ, ప్రస్తుతం దేశవ్యాప్తంగా లక్షలాది మహిళలు స్థానిక సంస్థల్లో సమర్థవంతంగా పనిచేస్తున్నారని చెప్పారు. సుమారు 14 లక్షలకుపైగా మహిళలు స్థానిక సంస్థల్లో సేవలందిస్తున్నారని, కొన్ని రాష్ట్రాల్లో వారి ప్రాతినిధ్యం 50 శాతానికి చేరుకుందని వివరించారు. ఇది మహిళల నాయకత్వానికి నిదర్శనమని అన్నారు.

### మహిళలకు తోడుగా ఉండే విధంగా!

దేశంలో రాష్ట్రపతి నుంచి ఆర్థిక మంత్రివరకు కీలక పదవుల్లో మహిళలు సేవలందించడం గర్వకారణమని మోదీ పేర్కొన్నారు. మహిళలు తమ ప్రత్యేకమైన రాజకీయ వారసత్వాన్ని నిర్మించుకుంటున్నారని, ఇది దేశ అభివృద్ధికి కీలకమని చెప్పారు. మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి అనేక పథకాలు అమలు చేస్తోందని ప్రధాని వివరించారు. పుట్టినప్పటి నుంచి జీవితాంతం వరకు మహిళలకు తోడుగా ఉండే విధంగా ప్రభుత్వ విధానాలు రూపొందించామని చెప్పారు. ఇక మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన కీలక అంశాల్లో జనగణన, నియోజకవర్గాల పునర్విభజన (డెలిమిటేషన్) కూడా భాగమని సమాచారం. ప్రస్తుతం జనగణన ఆలస్యమవుతున్న నేపథ్యంలో 2011 జనగణన ఆధారంగా ఈ ప్రక్రియను కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. డెలిమిటేషన్ అనంతరం లోక్‌సభ స్థానాలు పెరగవచ్చని అంచనా. ఏప్రిల్ 16 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన సవరణ బిల్లు, అలాగే డెలిమిటేషన్ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ రెండు బిల్లులు రాజ్యాంగ సవరణలుగా ఆమోదం పొందాల్సి ఉంటుంది. మొత్తానికి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ఈ నిర్ణయం దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశముంది.

# మహిళా సీఎంగా అలాంటి సలహా ఇచ్చినందుకు సిగ్గుపడాలి

మొదటి పేజీ తరువాయి

మమత సిగ్గుపడాలని షా ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో మహిళలకు భద్రతను కల్పించడంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వం విఫలమైందన్నారు. సోమవారం బీర్భూమ్ జిల్లా మయూరేశ్వర్, ఖేరాసోల్, పశ్చిమ్ బర్ధమాన్ జిల్లా రాణీ గంజ్‌లలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే, యువతులు అర్ధరాత్రి 1 గంటలకూ స్కూటర్‌పై ప్రయాణించే సురక్షిత పరిస్థితి బంగాల్‌లో వస్తుందన్నారు. సందేశ్ ఖాళి, ఆర్‌జీ కర్, దుర్గాపూర్ లా కాలేజ్ (దక్షిణ కోల్‌కతా లా కాలేజ్) తరహా పైశాచిక ఘటనలు ఇక జరగవని కేంద్ర హోంమంత్రి చెప్పారు.

అల్లర్లు జరిగినప్పుడు మమత ఎక్కడికి పోయారు?

"ఇప్పుడే నేను మమతా బెనర్జీ ప్రసంగం ఒకటి విన్నాను. అందులో ఆమె మెజారిటీ సామాజిక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేసేలా మాట్లాడుతున్నారు. ఈ ఎన్నికల్లో టీఎంసీ గెలవకుంటే, మెజారిటీ సామాజిక వర్గం మనుగడ సాధ్యం కాదని మమత అంటున్నారు. టీఎంసీ పాలనలోనే ముర్షిదాబాద్ అల్లర్లు జరిగాయన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. రామ నవమి వేడుకలపైనా దాడులు జరిగాయి. సరస్వతీ పూజపై నిషేధం విధించారు. అవన్నీ జరిగినప్పుడు మమత ఎక్కడికి పోయారు? రాష్ట్రంలోని మెజారిటీ సామాజిక వర్గాన్ని సీఎం మమత భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దీదీ మేం ఎన్నో శతాబ్దాలుగా ఇదే దేశంలో నివసిస్తున్నాం. మమ్మల్ని బెదిరించడానికి మీరెవ్వరు? అయోధ్యలో రామ్ లల్లాను 550 ఏళ్ల పాటు టెంటు కింద ఉంచడానికి మమతా బెనర్జీ లాంటి నేతలే కారకులు. చివరకు ప్రధాని మోదీ సారథ్యంలోనే అయోధ్య రామమందిరం నిర్మాణం జరిగింది. మమతా బెనర్జీ తొత్తు హుమాయూన్ కబీర్ బంగాల్‌లో బాబ్రీ మసీదును నిర్మించాలని కోరుతున్నారు. కానీ అందుకు బీజేపీ అస్సలు అనుమతించదు" అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు.

టీఎంసీ సిండికేట్లను తలకిందులుగా వేలాడదీస్తాం

"ఈ ఎన్నికలు బంగాల్‌కు టర్నింగ్ పాయింట్‌గా మారుతాయి. టీఎంసీ గూండాలు ఇకపై బాంబు పేలుళ్లతో బంగాల్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేరు. బంగాల్ ప్రజలు ఆ బాంబులకు బ్యాలట్లతో, భయానికి విశ్వాసంతో సమాధానం ఇస్తారు. బంగాల్ ప్రజలంతా కమలం (తామర పువ్వు) గుర్తుకే ఓటేయాలి. బంగాల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు అనేది గోడపై రాత లాంటిది. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి టాటా బైబై చెప్పాలని బంగాల్ ప్రజలు డిసైడయ్యారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే అందరు టీఎంసీ గూండాల భరతం పడుతుంది. నేను ఇవాళ టీఎంసీ గూండాలకు ఒకే విషయం చెబుతున్నాను. మొదటిదశ పోలింగ్ జరగనున్న ఏప్రిల్ 23న మీరంతా ఇళ్లలోనే ఉండండి. లేదంటే మే 4న ఎన్నికల ఫలితాలు వచ్చాక మిమ్మల్ని అరెస్టు చేయించి జైల్లో పెట్టిస్తాం. బీజేపీ గెలవగానే టీఎంసీ ప్రభుత్వంలోని సిండికేట్లు, అవినీతిపరులను తలకిందులుగా వేలాడదీసి సరి చేసే బాధ్యతను తీసుకుంటుంది. నేరచరితులకు నెలవుగా టీఎంసీ మారింది. ఆ నేరచరితులే చాలా ఏళ్లుగా బంగాల్‌లోని బీజేపీ క్యాడర్‌ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఓట్ల లెక్కింపు జరిగిన మరుసటి రోజు (మే 5న) బీజేపీ కార్యకర్తలు తమను హింసించిన టీఎంసీ గూండాలను బయటకు లాగి న్యాయస్థానాల ఎదుట నిలబెడతారు" అని అమిత్ షా హెచ్చరించారు.

### టీఎంసీ ప్రభుత్వం స్కాంల పుట్ట

"టీఎంసీ ప్రభుత్వం చాలా స్కాంలు చేసింది. దాదాపు రూ.5వేల కోట్ల మేర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసింది. భారత పార్లమెంటులో జరిగిన ప్రశ్నకు డబ్బులు స్కాంకూ టీఎంసీయే కారణం. 26వేల స్కూల్ టీచర్ల ఉద్యోగాల తొలగింపు యత్నం, రేషన్ పంపిణీ స్కాం, పశువుల స్మగ్లింగ్, స్థానిక సంస్థల్లో ఉద్యోగాల భర్తీ, ఉపాధి హామీ పథకం, పీఎం ఆవాస్ వంటి వాటిలోనూ టీఎంసీ ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. మేం అధికారంలోకి వచ్చాక అవినీతిపరుల నుంచి ప్రతీ రూపాయిని కక్కిస్తాం. 7వ వేతన సంఘం సిఫారసులను రాష్ట్రంలో 45 రోజుల్లోగా అమల్లోకి తెస్తాం. మహిళలు, నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.3వేలు, గర్భిణులకు రూ.21వేలు, దివ్యాంగులకు ప్రతినెలా రూ.2వేలు ఇస్తాం. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. రాష్ట్ర బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతిని కల్పిస్తాం. ఆయుష్మాన్ భారత్ స్కీం ద్వారా రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా అందరికీ అందుబాటులోకి వస్తుంది. రైతులకు ఏటా ఇచ్చే ఆర్థికసాయాన్ని రూ.9వేలకు పెంచుతాం. మేం అధికారంలోకి వచ్చాక బంగాల్‌లో 5 పారిశ్రామిక ఎస్టేట్‌లను నిర్మిస్తాం. తద్వారా రాష్ట్రంలోకి పెట్టుబడుల ప్రవాహానికి మార్గాన్ని సుగమం చేస్తాం" అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

చొరబాటుదారులను తరిమేస్తాం

"బంగాల్ సహా దేశం నుంచి చొరబాటుదారులను తరిమేయడానికే ఈ అసెంబ్లీ ఎన్నికలు. బంగాల్ నుంచి చొరబాటుదారులను తరిమేసే సత్తా మమతకు లేదా ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ఉందా? టీఎంసీ ప్రభుత్వం కనీసం దేశ సరిహద్దు కంచెకు కూడా భూమిని కేటాయించడం లేదు. కానీ బంగాల్‌లో చొరబాట్లకు బీఎస్ఎఫ్ కారణమని మమత ఆరోపిస్తున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే, ప్రభుత్వం ఏర్పాటైన 45 రోజుల్లోగా సరిహద్దు కంచె కోసం భూమిని కేటాయిస్తాం. బంగాల్ సహా యావత్ దేశంలో చొరబాటుదారులను గుర్తించి వాళ్లవాళ్ల దేశాలకు సాగనంపుతాం. టీఎంసీ సహకారంతో కేంద్రంలో నడిచిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పాకిస్థాన్ ఉగ్రవాదులపై మెతక వైఖరిని అవలంభించింది. కానీ ఇప్పుడు ప్రధాని మోదీ సర్కారు పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. పహల్గాం ఉగ్రదాడి జరిగిన వెంటనే ఈ సైనిక చర్యను భారత్ చేసింది. మావోయిజాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం అంతం చేసింది. తదుపరిగా చొరబాటుదారులను దేశం నుంచి తరిమేయాల్సి ఉంది. బంగాల్‌లోనూ యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ)ను అమల్లోకి తెస్తాం. దీనివల్ల నాలుగు చొప్పున పెళ్లిళ్లు చేసుకునే వాళ్లకు చెక్ పడుతుంది" అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధ్వజమెత్తారు.

మేనల్లుడి కోసమే మమత తాపత్రయం

"మేనల్లుడు అభిషేక్ భవిష్యత్తు కోసం సీఎం మమత తాపత్రయ పడుతున్నారు. కానీ ప్రధాని మోదీ బంగాల్ యువతను బలోపేతం చేసేందుకు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేంద్ర ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాలన్నీ మహిళలు, యువత, పేదలకు అందుబాటులోకి వస్తాయి. బీజేపీ గెలిస్తే దిల్లీ నుంచి బంగాల్‌ను నడుపుతారని దీదీ విమర్శిస్తున్నారు. కానీ బీజేపీ గెలిచాక బంగాలీ బిడ్డనే సీఎం చేస్తాం" అని అమిత్ షా తెలిపారు.

# అమరావతి బిల్లుకు రాజముద్ర.. రాష్ట్రపతి ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్, ఎంపీలు

మొదటి పేజీ తరువాయి

ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. అమరావతికి శంకుస్థాపన చేసింది ప్రధాని నరేంద్ర మోదీయేనని, 2024లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన నాయకత్వంలోనే పనులు తిరిగి ప్రారంభమయ్యాయని గుర్తుచేశారు. అనంతరం, అమరావతి చరిత్ర, సంస్కృతి, రైతుల ఉద్యమం, మాస్టర్ ప్లాన్, పర్యావరణ హిత నిర్మాణాల విశేషాలతో కూడిన పుస్తకాన్ని రాష్ట్రపతికి అందజేశారు.

### రైతుల త్యాగఫలం అమరావతి

రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఇచ్చిన పిలుపుతో రైతులు కేవలం 58 రోజుల్లో 34 వేల ఎకరాల భూములను స్వచ్ఛందంగా త్యాగం చేశారని లోకేష్ రాష్ట్రపతికి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వారిపై దాడులు జరిగినా, అక్రమ కేసులు బనాయించినా వెనకడుగు వేయకుండా శాంతియుతంగా ఉద్యమం కొనసాగించారని వివరించారు.

### పోరాడితేనే చిరస్థాయిగా నిలుస్తుంది: రాష్ట్రపతి

మంత్రి లోకేశ్, ఎంపీల బృందం చెప్పిన విషయాలను సావధానంగా విన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అమరావతి చట్టం తన హయాంలో రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంపై ప్రేమతో రైతులు తమ భూములను త్యాగం చేయడాన్ని ఆమె ప్రశంసించారు. "పోరాడి సాధించుకున్నది చిరస్థాయిగా గుర్తుండిపోతుంది" అని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, ఆయన దూరదృష్టితో రాష్ట్రాన్ని, రాజధానిని అద్భుతంగా అభివృద్ధి చేస్తారన్న విశ్వాసం తనకుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనించాలని, రాజధాని నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

# మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు- రాజకీయ లబ్ది కోసమే మోదీ సర్కార్ అలా చేస్తోంది

మహిళా రిజర్వేషన్ల చట్టం గురించి చర్చించేందుకు ఏప్రిల్ 15న తమ పార్టీ ఒక అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఈ బిల్లుపై సంబంధిత వర్గాలన్నింటితోనూ సమగ్ర సంప్రదింపులు జరపడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల చట్టానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. అయితే జాతీయ స్థాయిలో దీని ప్రభావం విస్తృతంగా ఉన్నందున, మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుపై విస్తృత చర్చలు జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని వెల్లడించారు. కర్ణాటకలోని బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. "మహిళా రిజర్వేషన్ల చట్టంపై చర్చించేందుకు కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ పార్టీ పాల్గొంటుంది. తగు సూచనలను అందిస్తుంది. కానీ కేంద్రం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా లేదు. అందుకే మేము ఏప్రిల్ 15న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నాం. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తూనే ఉంది. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని వ్యతిరేకిస్తున్నామని చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. అంతేకాకుండా నారీ శక్తి వందన్ అధినియంకు మేం వ్యతిరేకం కాదు. పార్లమెంట్‌లో ఇది ఏకగ్రీవంగా ఆమోదించిన చట్టం. మోదీ సర్కార్ కేవలం ఈ చట్టం ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తోంది. మేము ఇప్పటికే పంచాయతీలు, జిల్లా పరిషత్తులు, కార్పొరేషన్లలో ఈ చట్టాన్ని దీనిని అమలు చేశాము. కాబట్టి మాకు ఎవరూ నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. దేశానికి సంబంధించిన ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు, దానికి విస్తృతమైన పర్యవసానాలు ఉంటాయి."

మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు

మోదీ సర్కార్‌పై సోనియా ఫైర్

అలాగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు, మహిళా రిజర్వేషన్ల చట్టం తదితర అంశాలపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ సైతం మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టం కంటే నియోజకవర్గాల పునర్విభజనే అత్యంత ముఖ్యమైన అంశమన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అత్యంత ప్రమాదకరమైనదిగా అభివర్ణించారు. అలాగే ఈ ప్రక్రియను రాజ్యాంగంపైన చేస్తున్న దాడిగా పేర్కొన్నారు. లోక్‌సభ సీట్ల సంఖ్యను పెంచే ఏ పునర్విభజన అయినా కేవలం సంఖ్యాపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా సమానంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. కులగణనను మరింత ఆలస్యం చేసి, దాన్ని పట్టాలు తప్పించడమే ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ అసలు ఉద్దేశమని ఆరోపించారు. "తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని చూస్తోంది. బలవంతంగా ఆమోదింపజేయాలనుకుంటున్న బిల్లులకు మద్దతు ఇవ్వాలని ప్రధాని మోదీ ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ తొందరపాటుకు ఒక కారణం ఉంది. రాజకీయ లబ్ధి పొందడం కోసం, ప్రతిపక్షాన్ని ఆత్మరక్షణలో పడేయడం కోసమే మోదీ ఇలా చేస్తున్నారు. ప్రధాని మోదీ ఎప్పటిలాగే నిజాన్ని దాచిపెడుతున్నారు. మహిళా రిజర్వేషన్ చట్టం సవరణలపై చర్చించడానికి బంగాల్ చివరి దశ ఎన్నికలు (ఏప్రిల్ 29) ముగిసిన తర్వాత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ విపక్ష నేతలు ప్రభుత్వానికి ఏకంగా మూడుసార్లు లేఖలు రాశారు. కానీ మోదీ సర్కార్ విపక్షాల అభ్యర్థనను తిరస్కరించింది. అందుకు బదులుగా ప్రధానమంత్రి సంపాదకీయాలు రాయడం, రాజకీయ పార్టీలకు విజ్ఞప్తులు చేయడం, ఇతర సమావేశాలు నిర్వహించడం వంటివి చేస్తున్నారు. నిర్ణయాలు తీసుకునే విషయంలో తన మాటే నెగ్గాలి అన్నట్లు మోదీ వ్యవహరిస్తున్నారు. నారీ శక్తి వందన అధినియం సవరణ బిల్లును పార్లమెంట్ స్పెషల్ సెషన్‌లో కాకుండా పార్లమెంట్ వర్షాకాల సమావేశంలోనే తీసుకురావాలని కోరుతున్నాను." అని సోనియా గాంధీ పేర్కొన్నారు.

ఆ హక్కులను పది కోట్ల మంది కోల్పోయారు : సోనియా గాంధీ

నారీ శక్తి వందన్ అధినియం- 2023 చట్టం 73, 74వ రాజ్యాంగ సవరణ బిల్లుల విజయాల పునాదిపైనే రూపుదిద్దుకుందని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఆ సవరణ బిల్లులు ఆమోదం పొందిన తర్వాతే పంచాయతీలు, నగరపాలక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చట్టం అమలులోకి వచ్చిందని గుర్తుచేశారు. ప్రతి పదేళ్లకు ఒకసారి నిర్వహించే జనాభా లెక్కల ప్రక్రియ వాస్తవానికి 2021లోనే జరగాల్సి ఉందని, కానీ మోదీ ప్రభుత్వం దానిని వాయిదా వేస్తూ వచ్చిందని మండిపడ్డారు.

# ప్రజా పాలన 99వ రోజు లో భాగంగా అన్నారం గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన

### హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి ప్రజలకు భద్రతా నియమాలపై విస్తృత ప్రచారం



**విజేత మెదక్ :** సోమవారం ప్రజా పాలన కార్యక్రమం 99వ రోజు లో భాగంగా అన్నారం గ్రామంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో, ప్రజలు ఎక్కువగా చేరే ప్రదేశాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు, పోలీసు అధికారులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు కీలకమని పేర్కొన్నారు. సదస్సులో మాట్లాడిన అధికారులు, "హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాల్లో తలకు గాయాలు ఎక్కువగా ఉండి, ప్రాణనష్టం అధికంగా జరుగుతోంది. కాబట్టి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. అలాగే, వెనుక కూర్చునే ప్రయాణికులు (పిలియన్ రైడర్లు) కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. గ్రామంలో ప్రత్యేకంగా ర్యాలీ నిర్వహించి "హెల్మెట్ ధరించండి -- మీ కుటుంబాన్ని కాపాడండి", "రోడ్డు నియమాలు పాటించండి సురక్షితంగా గమ్యానికి చేరండి" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్లకార్డులు ప్రదర్శించారు. అలాగే, మద్యం సేవించి వాహనం నడపడం, వేగంగా డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి ప్రమాదకర అలవాట్లపై కూడా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల మాత్రమే ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ఉపయోగించే విధానం, సరైన సైజు ఎంపిక, ISI గుర్తింపు ఉన్న హెల్మెట్ ప్రాముఖ్యత వంటి అంశాలను కూడా వివరించారు. గ్రామంలోని యువతకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ భవిష్యత్తులో బాధ్యతాయుతమైన డ్రైవర్లుగా మారాలని సూచించారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి అవగాహన సదస్సులు తరచుగా నిర్వహించాలని కోరారు. రోడ్డు భద్రతపై అవగాహన పెరిగితేనే ప్రమాదాలను తగ్గించగలమని అభిప్రాయపడ్డారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో బాధ్యతా భావం పెరుగుతుందని అధికారులు తెలిపారు. హెల్మెట్ వినియోగం ప్రతి ఒక్కరి జీవితాన్ని కాపాడే అలవాటుగా మారాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట రాణి సుధీర్. ఉప సర్పంచ్ లింగం. గ్రామ సెక్రెటరీ జగదీష్. గ్రామ వార్డ్ మెంబర్లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు . ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు . ఆశా వర్కర్ . గ్రామ నాయకులు పెద్దలు యువసేన యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి
# సురక్షిత ప్రయాణమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ కె. హైమావతి






**విజేత, సిద్దిపేట ప్రతినిధి :** రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని, అందుకోసం రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు. సోమవారం కొండపాక మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన "అరైవ్-అలైవ్" కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలోనే రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద ప్రతి వారం ఒక ప్రత్యేక థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ నెల 13 నుండి 18 వరకు "రోడ్డు భద్రత వారంగా" అరైవ్-అలైవ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వాహనదారులు ఇంటి నుండి బయలుదేరి క్షేమంగా తిరిగి ఇంటికి చేరడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. గ్రామస్థాయిలో రహదారి భద్రతను బలోపేతం చేసేందుకు సర్పంచ్, ఏఎన్ఎం, సమాఖ్య సభ్యులు, వార్డు సభ్యులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీలు గ్రామాల్లో చెడు రహదారులను గుర్తించడం, రోడ్డుపక్కన ఉన్న చెట్లు, పొదలను తొలగించడం, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొంటూ, రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. అధిక వేగం, ఓవర్‌లోడ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘన వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని తెలిపారు. వాహనాలు సరిగా నిర్వహణలో ఉండాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రమాదాల సమయంలో టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా సహాయం పొందవచ్చని, బాధితులను రక్షించిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహక నగదు అందిస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో రహదారి భద్రతపై చర్చించి అవగాహన పెంపొందించుకోవాలని, ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం "అరైవ్-అలైవ్" కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ శంకర్ నారాయణ, గ్రామ సర్పంచ్ మంచాల నవీన, ఎంపీఐ, తహసీల్దార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 'గుడ్డు' ప్రవచనం జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు



**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ పిల్లలకు అన్నం పెట్టడం భారమని ఏ తల్లిదండ్రీ అనుకోరు. తిన్నా తినకపోయినా బిడ్డల పొట్ట నింపాలనే అమ్మానాన్న అనుకుంటారు. అయితే ఆకలి తీరడమే కష్టమైన పరిస్థితుల్లో చదువు చెప్పించాలన్న ఆలోచన కూడా రాని కుటుంబాలు సమాజంలో ఉన్నాయి. అలాంటి పిల్లల్లో ఇప్పుడు చాలామంది బడికి వెళ్తున్నారంటే కారణం స్కూల్లో మధ్యాహ్న భోజనం పెట్టడం. పిల్లల దృష్టిలో ఇది పథకం కాదు. ఆకలి తీరే మార్గం. అందులో గుడ్డు ఉందా,వాళ్లకు అక్కర్లేదు. ఆ పూట కడుపు నిండిదా లేదా అన్నదే వాళ్లకు ముఖ్యం. పరగడుపున మంచినీళ్లు తాగి బడికి వచ్చిన పిల్లలు ఆకలితో కళ్లుతిరిగి పడిపోయిన సందర్భాలు చాలామంది ఉపాధ్యాయులకు అనుభవమే..బడిలో పెట్టే తమ భోజనంపై ఇటీవల అవాకులు చవాకులు పేలిన పెద్దాయనను ఆ పిల్లలు అమాయకంగా ఇలా ప్రశ్నించారు, 'తాతగారూ' ఓ తాతగారూ మాకై ఎందుకు ఈ మితిమీరాలు పెద్ద పెద్ద వేదికలపై గొప్ప గొప్ప ఉపన్యాసాలు మీకే మీకే చెల్లన్న కాలం ఇది కాదు,కానే కాదు, బళ్లలో మధ్యాహ్న భోజనమే ముఖ్యమైంది. చదువు మిథ్యాహ్నమైంది' అని ఎంత తేలికగా అనేశారు. మేం స్కూళ్లకు వచ్చేది చదువు కోసమా, భోజనం కోసమా, అని ఎగతాళి చేసిన మీకు ఓ విషయం చెబుతాం. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2025 నాటికి రాష్ట్రంలో 1.46 కోట్ల తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. ఆ గణాంకాలను బట్టి మా కుటుంబాల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరానికి రూ. 1.20 లక్షలు, పట్టణాల్లో రూ. 1.44 లక్షలుగా ఉంది. ఇంత తక్కువ ఆదాయం వచ్చే మా అమ్మానాన్నకు మాకు తిండి పెట్టడం ఎంత కష్టమో.. పొద్దున్నే చీకటితో కూలికెళ్లే అమ్మ..ఇంట్లో అన్నం వండేందుకు డబ్బుల్లేక ఎంతలా తల్లడిల్లేదో,మేం నిద్రలేస్తే ఎక్కడ ఆకలి అంటామో అని ఎంతలా భయపడేదో, అమ్మ కాచిన గంజినీళ్లు తాగి మధ్యాహ్నం బాగా ఎండెక్కాక వాళ్లు వచ్చేంత వరకు ఆకలితో అలానే ఎదురుచూసేవాళ్లం. ఆకలికి ఒక్కోసారి కాళ్లు, చేతులు వణికిపోయేవి తెలుసా..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి. హనుమంతు తెలిపారు. అమ్మ వస్తూ వస్తూ తెచ్చిన నూకలు ఉడకపెట్టి అన్నం పెట్టేదాకా పొయ్యి చుట్టూనే తిరిగేవాళ్లం. ఆకలి బాధ మాకు తెలిసినంతగా మీకెలా తెలుస్తుంది తాతగారు. 'అసలు పిల్లలకు భోజనం పెట్టడమేంటి? వాళ్ల భోజనాలు వాళ్లను తెచ్చుకోమనండి. లేకపోతే మానేయమనండి. భోజనం పెట్టి, పుస్తకాలు ఇచ్చి, యూనిఫాం ఇచ్చి..ఇన్ని చేస్తే వాడు చదువుతాడా? మంచమెక్కి కూర్చుంటాడు అని మీరు హేళన చేశారు కదా.ఇరవై ఏళ్ల క్రితం దేశంలో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉంది. స్కూలుకు వెళితే అన్నం పెడతారని తెలిసినప్పుడు ఎంత సంతోషమేసిందో అప్పుడు మేం ఆ భోజనం కోసమే స్కూలుకు వెళ్లాం. చదువు గురించి మాకు, మా అమ్మానాన్నకు అసలు తెలియదు. ఎప్పుడూ స్కూలు ముఖం చూడని మా కుటుంబాల్లోని పిల్లలు అప్పటి నుండే బడి గుమ్మం ఎక్కారు. తైల సంస్కారం లేని చింపిరి తలలతో, చిరిగిన బట్టలతో విరిగిపోయిన పలక పట్టుకుని చాలా దూరంలో ఉన్న బడికి పరుగులు పెట్టుకుంటూ వెళ్లేవాళ్లం. భోజనం సమయానికి పళ్లేలు పట్టుకుని క్యూలో నిలబడేవాళ్లం. మా చుట్టూ మాలాగే చాలామంది పిల్లలు ఉండేవాళ్లు. అయితే వాళ్లల్లో కొంతమంది పిల్లలు మమ్మల్ని చూసి దూరం జరిగేవాళ్లు. వాళ్లతో పాటు మేం బడిలో ఉండాలంటే మా అవతారాలు మార్చుకోమని మాస్టార్లు చెప్పారు. అప్పుడే తాతగారూ..మాకు సమాజంలో గౌరవంగా బతకడం ఎలాగో మొదటిసారి అర్థమైంది. బడిలో ఇచ్చిన యూనిఫామ్ వేసుకుని, నున్నగా నూనె రాసి తలదువ్వుకుని పుస్తకాల సంచి తగిలించుకుని స్కూలుకు వెళుతున్న మమ్మల్ని చూసి ఆనందంతో అమ్మానాన్న కళ్లల్లో నీళ్లు వచ్చేవి. ఇదంతా ఆ ఒక్కపూట భోజనం తెచ్చిన మార్పే తాతగారూ. తిండి కోసం స్కూలుకెళ్లిన మేం నిదానంగా చదువు విలువ తెలుసుకోవడం ప్రారంభించాం. బతకడమే భారమైన మేము, బతుకులు బాగు చేసుకోవడం ఎలాగో అర్థం చేసుకున్నాం. మాకు పెట్టే భోజనంలో గుడ్డు గురించి మీరు భలే చమత్కారంగా మాట్లాడారు తాతగారూ. చదువు ఎవరికి అక్కర్లే..భోజనంలో గుడ్డెట్టారా, అన్నం తినేవారికి కోడిగుడ్లు పెట్టడం ఏంది? బుద్ధుందా లేదా కోడిగుడ్ల కోసం వస్తావా నీవు అని చాలా మాటలే అన్నారు. అయితే తాత గారూ..ఓ విషయం చెబుతాం వినండి. స్కూలుకు వచ్చే చాలామంది పిల్లలు 'ఈ రోజు పాఠాలు ఏం చెబుతారో?' అని ఆలోచిస్తారు. కానీ తాతగారూ..మేము మాత్రం 'ఈ రోజు మాకు తిండి దొరుకుతుందో లేదో' అనుకుంటూ వచ్చేవాళ్లం. ఆహారం అంటేనే అర్థం కాని మాకు పోషకాహారం ఎలా ఉంటుందో కూడా తెలియదు. ఎప్పుడూ జ్వరాలు, అనారోగ్యాలతో ఈసురోమంటూ ఉండేవాళ్లం. వైద్యం చేయించే స్తోమత లేని అమ్మానాన్న కళ్లముందే మాలాంటి వాళ్లు ఎంతోమంది ప్రాణాలు వదిలారని మీకు తెలుసా? బడి భోజనంలో గుడ్డు మాకు లభించిన గొప్ప అవకాశం. పుష్కలంగా అవకాశాలు ఉన్న వాళ్లకు ఇది చాలా చిన్న విషయం. కానీ తాతగారూ. ఇది మాకు అన్నీ ఇచ్చింది ఎలా అంటే ఆహారంలో పోషకాలు చేర్చుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని తెలుసుకున్నాం. ఆరోగ్యంపై శ్రద్ధ పెంచుకున్న మేము పెద్దయ్యాక కూడా అలాగే ఉండాలనుకుంటున్నాం. 'పిల్లలు ఆరోగ్యంగా ఎదగడం అంటే సమాజం అభివృద్ధి చెందుతున్నట్లే' అని మీలాంటి పెద్దలు ఎప్పుడూ అంటుంటారు. ఆ పెద్ద పెద్ద మాటలు అర్థం కాకపోయినా మాకు తెలిసిన ఒక అక్క గురించి చెబుతాం వినండి. 'అక్క ఇంట్లో మూడు పూటలా తినే పరిస్థితి ఉండేది కాదు. భోజనం కోసమే స్కూలుకు వెళ్లడం మొదలుపెట్టింది. క్రమంగా అక్క చదువుపై శ్రద్ధ పెంచుకుంది. రోజూ స్కూలుకు వెళ్లేది. మంచి మార్కులు తెచ్చుకునేది. ఇప్పుడు నర్సింగ్ చదువుతోంది. దీని గురించి అక్క ఒకసారి మాతో మాట్లాడింది. 'మధ్యాహ్న భోజనం అందరికీ ఒక పథకం..కానీ మనలాంటి వాళ్లకి అది జీవితం. ఆ ఆహారం చుట్టూ ఎన్నో కథలు ఉంటాయి. అవి మనకు తెలియని ఎన్నో విషయాలు చెబుతాయి. 'పిల్లలకు పోషకాహారం అందించడం భిక్ష కాదు,హక్కు అని అర్థం అయ్యేలా చేస్తాయి అని చెప్పింది. 'చదువు రావట్లేదు ఎవరికి? భోజనాలే వస్తున్నాయి. ఎంతమందికి ఇస్తారు? దానం పోస్తారు ప్రభుత్వం వాళ్లు అన్న మీ మాటలకు అక్క చెప్పిన మాటలు సరిపోతాయా తాత గారూ. విమర్శలు చేయడం చాలా సులభం తాతగారూ. చిన్నారుల కడుపు నింపడంపై ఇంతలా విరుచుకుపడిన మీకు ఇలానే సమాధానం చెప్పాలి మీ మాటలపై తక్షణం క్షమాపణ కోరాలి..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# రోడ్డు భద్రతపై 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

### ప్రాణాలను నిర్లక్ష్యం చేయకండి
### రామకృష్ణ కాలనీలో ఘనంగా అవగాహన సదస్సు
### పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ చిత్రా మిశ్రా, సిపి గౌస్ ఆలం







**విజేత, కరీంనగర్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ మరియు రవాణా శాఖల సమన్వయంతో తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

**చట్టాలను కఠినంగా అమలు చేయాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి**

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు పేద, ధనిక అనే తేడా లేకుండా అందరినీ దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, తాగి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. "డ్రంకన్ డ్రైవ్‌లో ఎవరైనా పట్టుబడితే రికమండేషన్ కోసం నాకు ఫోన్ చేయవద్దు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం క్షేమంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**గ్రామసభల్లో భద్రతపై చర్చించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా**

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల వల్ల ఛిన్నాభిన్నమైన కుటుంబాల గాథలు వింటే మనసు కలచివేస్తోందని అన్నారు. సర్పంచులు తమ గ్రామసభల్లో రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా చర్చించాలని, స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ వంటి ఏర్పాట్లపై శ్రద్ధ వహించాలని సూచించారు.

**హెల్మెట్ ధరించడం తప్పనిసరి: సిపి గౌస్ ఆలం**

సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ, జిల్లాలో గతేడాది 200 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, అందులో ద్విచక్ర వాహనదారులే ఎక్కువని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకపోవడం మరణాలకు ప్రధాన కారణాలన్నారు. పోలీసుల చర్యల వల్ల ప్రమాదాల రేటు 17 శాతం తగ్గిందని, ప్రమాదం జరిగిన 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ. 25 వేల బహుమతి ఇస్తుందని తెలిపారు. 'రహ వీర్' పథకం కింద ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స అందుబాటులో ఉందని వివరించారు.

**కన్నీళ్లు పెట్టించిన బాధితుల గాథలు**

ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల్లో తమ కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధితులు స్టేజీపై తమ ఆవేదనను పంచుకున్నారు. వారి మాటలు సభికులను కంటతడి పెట్టించాయి. గ్రామ సర్పంచ్ శ్వేత మాట్లాడుతూ, తమ గ్రామాన్ని ఈ కార్యక్రమానికి ఎంచుకున్నందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసుశాఖ తరుపున, ఎమ్మెల్యే చేతులమీదుగా పలువురికి హెల్మెట్లను అందజేశారు. అంతేకాకుండా స్థానికులకు, డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులచే రోడ్డు నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేపించారు. అరైవ్ - అలైవ్ కార్యక్రమ గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, రవాణా, పోలీసు శాఖల అధికారులు, సర్పంచులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అవగాహన, ఉపాధి నైపుణ్యాలు సాధించాలి

### ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాధిక.
### వైభవంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షిక దినోత్సవం.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం వార్షిక దినోత్సవం వేడుకలు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాధిక అధ్యర్యంలో ఇబ్రహీంపట్నం వైష్ణవి ఫంక్షన్ హాల్ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాధిక మాట్లాడుతూ... 600 మంది విద్యార్థులు వివిధ గ్రూపులలో మా కళాశాల యందు చదువుతున్నారని 20 మంది అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పని చేస్తున్నారు అని, విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి మా కళాశాలలో సర్టిఫికెట్ కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటితోపాటు కల్చరల్ ఆక్టివిటీస్ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. కళాశాలలో జాతీయస్థాయిలో విద్యార్థులు క్రీడారంగంలో రాణిస్తున్నారు. త్వరలోనే నూతన డిగ్రీ కళాశాల భవనం ప్రారంభించుకొని నాక్ సర్టిఫికెట్ ర్యాంక్ పొందుతాము అన్నారు. వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి వ్యాస రచన, పెయింటింగ్, డిబేట్, డాన్స్, సింగింగ్, మిమిక్రీ, రిల్ మేకినింగ్, మెహందీ, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తోటి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.సురేష్, అధ్యాపకులు సిహెచ్.రాకేష్, అధ్యాపకుల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై గ్రామ సభ

### అరైవ్ అలైవ్ కార్యక్రమం పై సమీక్షా.



**విజేత, కరీంనగర్ :** మానకొండూరు నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం తాళ్ళలా పల్లెలో సోమవారం 13, 2026 న గ్రామసభ జరిగింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలపై అధికారులు గ్రామ సర్పంచ్ మీసాల కనకరాజు సిపి కార్యదర్శి ప్రవీణ్ ఎస్సై కల్పతి ప్రజలకు సమీక్ష నిర్వహించారు. ఇందులో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**విజేత,రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 270 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ప్రణాళిక అధికారి, సీ,డీ,ఈ సెక్షన్, తహసీల్ ఆఫీస్ రుద్రంగి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్ల, అటవీ శాఖ, జిల్లా ఎక్సైజ్ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈఓ, ఆర్ అండ్ బీ, జీజీహెచ్ సిరిసిల్ల, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి, జిల్లా పశు సంవర్ధక అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల, డీపీఆర్ఓ, జిల్లా వ్యవసాయ అధికారి, సహకార అధికారికి ఒకటి చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, నీటి పారుదల శాఖ, జిల్లా వైద్యాధికారి, తహసీల్ ఆఫీస్ చందుర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 2 చొప్పున, జిల్లా విద్యాధికారి, తహసీల్ ఆఫీస్ వేములవాడ, బోయినపల్లికి 3 చొప్పున, ఉపాధి కల్పన అధికారి, తహసీల్ ఆఫీస్ గంభీరావుపేట, ఆర్డీఓ వేములవాడకు 4 చొప్పున, విద్యుత్ శాఖ, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ కు 5 చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, తహసీల్ ఆఫీస్ వేములవాడ రూరల్, కోనరావుపేట, ఆర్డీఓ సిరిసిల్లకు 6 చొప్పున, తహసీల్ ఆఫీస్ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు 7 చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8, జిల్లా పంచాయతీ అధికారికి 13, గృహ నిర్మాణ శాఖకు 68, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 73 వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కౌన్సిలర్ ఎర్రవిశాలి నాగరాజు గౌడ్...




**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచనలతో ప్రజల వినతిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని 13వ వార్డు కౌన్సిలర్ విషయాన్ని నాగరాజు గౌడ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు నిర్వహించిన వార్డు సభలో ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వందకు పైగా వివిధ రకాల సమస్యల గురించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి సంబంధిత శాఖలతో సంప్రదించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అత్యవసరమైన వాటికి తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నట్లు ఆమె అన్నారు. పారిశుధ్యం,వీధి దీపాలు నీటి సరఫరా, విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పురపాలక శాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రోడ్డు సేఫ్టీ గురించి ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గొడ్డేండ్ల హేమలత శ్రీహరి అధ్యక్షతన సోమవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభలో ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చందర్ సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రోడ్డు సేఫ్టీ గురించి ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. రోడ్డు దాటేటప్పుడు గానీ, రోడ్డుపైన వెళ్లేటప్పుడు గాని జాగ్రత్తగా చూసి నడవవలెనని, బండి నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని ఎండాకాలంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజకుమార్ ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి అంగన్వాడీ టీచర్ అమరావతి, సీసీ జయం, వివిధ సంఘాల సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటిపై నిద్ర! అబ్బురపరుస్తున్న యువకుడి విన్యాసం



**విజేత,తరిగొప్పుల :** సాధారణంగా మనుషులు నీటిలో ఈదడం చూస్తుంటాం. కానీ, ఒక యువకుడు మాత్రం నీటిపై పరుపు మీద పడుకున్నట్లుగా ఎంతో హాయిగా తేలుతూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాడు. ఎటువంటి ఆధారం లేకుండా, గంటల తరబడి నీటిపై స్థిరంగా ఉండగలిగే అతని ప్రతిభ ఇప్పుడు మండలంలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే తరిగొప్పుల మండల కేంద్రంనికి చెందిన చిలివేరు మధు అనే యువకుడు గంటల తరబడి నీటిపై తేలుతూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నాడు.సాధారణంగా నీటిలో శరీరాన్ని బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కొంచెం పట్టు తప్పినా మునిగిపోయే ప్రమాదం ఉంటుంది. కానీ ఈ యువకుడు మాత్రం ఒక అద్భుత విద్యను ప్రదర్శిస్తున్నాడు. చెరువులు, కుంటలు లేదా స్విమ్మింగ్ పూల్స్‌లో అతను వెల్లకిలా పడుకుని, కదలకుండా అలానే ఉండిపోతాడు. నీటిపై తేలడం అనేది కేవలం శారీరక శక్తి మాత్రమే కాదు, అది శ్వాస మీద నియంత్రణ మరియు ఏకాగ్రతతో కూడిన విద్య.అని ఆ యువకుడు పేర్కొన్నాడు. దీనిని చూసిన గ్రామస్తులు ఇతను మనిషా లేక జలకన్య మగ రూపమా?" అని కొందరు సరదాగా కామెంట్ చేస్తుంటే, మరికొందరు అతని ఏకాగ్రతను మెచ్చుకుంటున్నారు. సరైన శిక్షణ, పట్టుదల ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని ఈ యువకుడు నిరూపిస్తున్నాడు.

# పద్మావతి ఏజెన్సీ వల్ల శ్రీశైల దేవస్థానానికి చెడ్డ పేరా





**విజేత, శ్రీశైలం :** శ్రీశైలం దేవస్థానం హౌస్ కీపింగ్ సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న పద్మావతి ఏజెన్సీ. వేతనాలు అందకపోవటంతో కుటుంబ పోషణ భారం కావటం, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక ధైర్యం చేసి హౌస్ కీపింగ్ సిబ్బంది ఆదివారం ఈవో కార్యాలయానికి వెళ్లారు.అక్కడ కూడ మీరు డ్యూటీ లకు వెళ్తారా లేదా అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. వర్కర్స్ ను టెండర్ ప్రకారం ఎంత మందిని ఉంచాలో ఉంచకుండా ఒక ప్లేస్ నుండి ఇంకో ప్లేస్ కి అడ్జస్ట్ చేస్తూ వారి ప్లేస్ లో జీతాలు రాసుకుంటున్నట్లు తెలిసింది .పారిశుధ్య విభాగం లో టెండర్ ప్రకారం ఎంత మంది సప్లయ్ చేయాలో చేయకుండా తక్కువ సంఖ్యలో సప్లయ్ చేస్తూ ఆ పనిని హౌస్ కీపింగ్ విభాగం వర్కర్స్ తో పని చేయిస్తూ పని చేయిస్తున్న వర్కర్స్ ను సప్లయ్ చేస్తున్న అని వారి యొక్క వేతనాలు కూడ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. పద్మావతి ఏజెన్సీ ఏర్పాటు అయ్యాక శ్రీశైలం దేవస్థానం పారిశుధ్య విభాగం యొక్క ర్యాంక్ 7 స్థానానికి దిగజారింది గతం తో పోలిస్తే అధిక సంఖ్యలో వర్కర్స్ మరియు మెటీరియల్ మరియు మెషినరీ ఉంది అయిన కూడ ర్యాంకింగ్ లో చివరి స్థానంలో ఉండటం వారి పని తీరుకు అద్దం పడుతుంది. అంతే కాకుండా వర్కర్స్ కి విధులలో ఏమైనా ప్రమాదం జరిగిన కూడ వారి కి ఏజెన్సీ నుండి ఎటువంటి సహాయం కూడ అందడం లేదు . కనీసం వారికి ఏమి జరిగింది అని కూడ అడగకపోగా ఎవరైనా చెప్తూ ఉంటే వారిని అరుస్తూ వెళ్తున్నాడు అంటే వర్కర్స్ అంటే అతనికి ఎంత చులకన భావము ఉందో తెలుస్తుంది ఆఖరికి చనిపోయిన వ్యక్తికి కూడ మట్టి ఖర్చులకు కూడ ఇవ్వలేదు అని వర్కర్ వాపోతున్నారు. ఇటువంటి ఏజెన్సీ ప్రతినిధులు మనకే ఎందుకు వచ్చారురా అని బాధపడుతూ మల్లన్న ను శరణు వేడుతున్నారు. ఒక్కసారైనా అధికారులు కూడ ఏజెన్సీ నిర్వాహకులు లేకుండా సమావేశం ఏర్పాటు చేస్తే వారి బాధలు వ్యక్తం చేస్తాము అని వాపోతున్నారు. ఏజెన్సీ ద్వారా కాకుండా దేవస్థానం నేరుగా వేతనాలు చెల్లిస్తే ఈ ఇబ్బందులు తప్పుతాయని సిబ్బంది కోరుకుంటున్నారు.

# వరంగల్ ఆర్వో సబ్ రిజిస్ట్రార్- I సస్పెన్షన్

**విజేత హన్మకొండ బ్యూరోచీఫ్** వరంగల్ ఆర్వో సబ్ రిజిస్ట్రార్-1 జమలాపురి రామనర్సింహారావును సస్పెండ్ చేస్తూ కమిషనర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్వర్వులు సోమవారం వరంగల్ కార్యాలయానికి చేరుకోనున్నాయి.ఈ నెల 3న అవినీతి నిరోధక శాఖ అధికారులు వరంగల్ ఆర్వో కార్యాలయం మీద దాడులు చేసి అక్రమ రిజిస్ట్రేషన్లు, అక్రమ ఆస్తులనుగుర్తించారు.అవినీతికిపాల్పడినందుకుగాను సబ్ రిజిస్ట్రార్-2 ఆనంద్ను ఇప్పటికే సస్పెండచేశారు.రామనర్సింహారావుపై చర్యల కోసం డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ సుభాషిణి కమిషనర్కు సమర్పించారు. ఆయనపై ఈ నెల 10న చర్యలు తీసుకున్నారు. కానీ సెలవులు రావడంతో ఉత్తర్వులు ఇంకా వరంగల్ కార్యాలయా నికి అందలేదు. వరంగల్‌ఆర్వో కార్యాలయంలో ఏక కాలంలో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు అవినీతికి పాల్పడడం , అక్రమ ఆస్తులు కలిగి ఉండటం సంచలనం కలిగించింది.రామనర్సింహారావు, ఆనంద్కు మధ్య ఆన్లైన్లో రూ.43 లక్షల లావాదేవీలు జరిగినట్లు అవినీతి నిరోధక శాఖ గుర్తించిన విషయం తెలిసిందే.

# భద్రాచలం రామయ్య కళ్యాణ తలంబ్రాలు భక్తులకు పంపిణీ

## ఉమ్మడి జిల్లా సేవ సమితి బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్



**విజేత ,గణపురం:** గణపురం మండలంసోమవారం చైత్రమాసం కృష్ణ పక్షం బహుళ ఏకాదశి పర్వదినం సందర్భంగా భద్రాచలం సీత రాములా కల్యాణ తలంబ్రాలను ఆలయ అధికారులు శ్రీరామ దాసు సేవ సమితి ఉమ్మడి జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ కి అందించడం జరిగింది. శ్రీ రామ దాసు సేవ సమితి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలనుండి భద్రాచలం రామయ్య కు కోటి గోటి తలంబ్రాల సామూహిక కార్యక్రమం నిర్వహించి శ్రీ రామ నవమి కి అందించడం అనవాయితీగా రావడం తెలిసిన విషయమే.కల్యాణ అనంతరం తిరిగి ఆ తలంబ్రాలను భక్తులందరికి సేవ సమితి ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరుగుతుందని ఆకుల సుభాష్ తెలిపారు.

# మండిపోతున్న ఎండలు







## చెరువుల్లో యువత జలకాలాటలు

**విజేత,తరిగొప్పుల/జనగామ :** రాష్ట్రంలో ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో జనం విలవిల్లాడిపోతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా, వేడి నుంచి ఉపశమనం పొందేందుకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని యువత చెరువులు, కుంటల బాట పడుతున్నారు. సోమవారం తరిగొప్పుల మండల కేంద్రంలోని పెద్ద చెరువులో యువకులు గంటల తరబడి ఈత కొడుతూ మండే ఎండల నుంచి ఉపశమనం పొందుతున్నారు.

**నీటిలో కేరింతలు.. ఎండ నుంచి ఉపశమనం**

నగర శివార్లలోని మరియు జిల్లాల్లోని చెరువుల వద్ద ప్రస్తుతం కోలాహలం కనిపిస్తోంది. స్విమ్మింగ్ పూల్స్ ఖరీదుగా మారడం, సెలవుల సమయం కావడంతో స్నేహితులందరూ కలిసి చెరువుల్లో ఈత కొట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎండ తీవ్రతను మర్చిపోయేందుకు గంటల తరబడి నీటిలోనే గడుపుతూ యువత సందడి చేస్తున్నారు.బావుల వద్ద మోటార్ల కింద స్నానాలు చేయడం, చెరువు గట్లపై నుంచి నీటిలోకి దూకుతూ పోటీలు పడటం వంటి దృశ్యాలు సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి.

**అప్రమత్తత అవసరం**

వినోదం పక్కన పెడితే, చెరువుల్లో ఈత కొట్టే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు మరియు స్థానికులు సూచిస్తున్నారు. నీటి లోతు తెలియకుండా చెరువుల్లోకి దిగడం ప్రమాదకరం.ముఖ్యంగా పాచి పట్టిన రాళ్లు, బురద ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలి.మద్యం సేవించి నీటిలోకి దిగడం ప్రాణాపాయానికి దారితీస్తుంది.ఎండల నుంచి తప్పించుకోవడానికి ఈత మంచి మార్గమే అయినప్పటికీ, ప్రాణాల కంటే వినోదం ముఖ్యం కాదని యువత గుర్తించాలి. ఈత రాని వారు లోతు తక్కువగా ఉన్న చోట మాత్రమే స్నానాలు చేయాలని పెద్దలు హెచ్చరిస్తున్నారు.

# ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



జర్నలిస్ట్ లకు ఆర్డీవో సూచన

**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ప్రతి నిత్యం వృత్తిపరమైన ఒత్తిడితో సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులు వారి వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తాడేపల్లిగూడెం ఇన్చార్జ్ ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి సూచించారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు తాడేపల్లి గూడెం ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో జర్నలిస్టులకు నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో కలెక్టర్ నాగరాణి ఉచిత వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖలోని విఆర్వోలు, వీఆర్ఏలకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఇప్పుడు సమాజం కోసం పని చేసే జర్నలిస్టుల కోసం కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. జర్నలిస్టు అంటే సమాజానికి దిక్సూచి లాంటి వారని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టు ఆరోగ్యంగా ఉంటే సమాజం మేలు కోసం మరింత సమర్థవంతమైన సేవలు అందించగలుగుతారు అన్నారు. ముందుగా అక్రిడిటేషన్ జర్నలిస్టులకు మాత్రమే అని చెప్పినప్పటికీ పలువురి విజ్ఞప్తి మేరకు వచ్చిన వారందరికీ వైద్య సేవలు అందించే ఏర్పాటు చేశామన్నా రు. తహసిల్దార్ తలారి రాజరాజేశ్వరి మాట్లాడుతూ కలెక్టర్ కల్పించిన ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందించడం సహజమే అయినప్పటికీ జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా మెరుగైన రీతిలో వైద్య సేవలు అందేలా ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జే.విజయలక్ష్మి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల వీఆర్వోలు, వీఆర్ఏల కు నిర్వహించిన శిబిరం ఎంతో విజయవంతమైందన్నారు. అదే రీతిన జర్నలిస్టులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించు కుని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డుతో నిమిత్తం లేకుండా విలేకరులు ఎవరు వచ్చినా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని వైద్య సేవలు అందిస్తామని ఆమె ప్రకటించారు. తాడేపల్లిగూడెం, పెంటపాడు, గణపవరం మండలాలకు చెందిన విలేకరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు వివిధ రకాల స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జిల్లాలో కలెక్టర్ చొరవ తీసుకుని జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం పట్ల పాత్రికేయులు ధన్యవాదాలు తెలియజేశారు

# ఆర్టిజెన్స్ కార్మికుల సమ్మెకు శశిధర్ రెడ్డి మద్దతు



సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి డిమాండ్

ఆరు రోజులుగా కొనసాగుతున్న సమ్మె

యాజమాన్యాల నిర్లక్ష్యంపై ఆగ్రహం



**విజేత మెదక్** మెదక్ జిల్లా కేంద్రంలోని. విద్యుత్ సర్కిల్ ఆఫీస్ వద్ద ఆర్టిజెన్స్ కార్మికుల సమ్మె రోజురోజుకు ఉధృతమవుతోంది. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కార్మికులు చేపట్టిన ఈ సమ్మెకు టీజీ ఈఆర్సీ సలహా సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి మద్దతు ప్రకటించడం తో ఉద్యమానికి మరింత బలం చేకూరింది. కార్మికుల సమస్యలను ప్రభుత్వం మరియు సంబంధిత యాజమాన్యాలు తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టంగా డిమాండ్ చేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఆర్టిజెన్స్ కార్మికులు పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొంటూ తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. విద్యుత్ శాఖలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ కార్మికులు అనేక సంవత్సరాలుగా వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ వాటి పరిష్కారంలో ఆలస్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వేతనాలు, ఉద్యోగ భద్రత, సేవా నిబంధనలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో స్పష్టత లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, సమ్మెకు సంఘీభావంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి కార్మికులను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఆర్టిజెన్స్ కార్మికులు విద్యుత్ రంగంలో వెన్నెముకలాంటివారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేందుకు వీరు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ఇలాంటి కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం చాలా బాధాకరం" అని పేర్కొన్నారు. సమ్మె ఇప్పటికే ఆరు రోజులుగా కొనసాగుతున్నప్పటికీ యాజమాన్యాలు స్పందించకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్మికులు తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్నప్పటికీ వారి సమస్యలను పట్టించుకోకపోవడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్చలకు పిలవాలని, సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టిజెన్స్ కార్మికులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని శశిధర్ రెడ్డికి సమర్పించారు. అమల్లో ఉన్న ఏపీ ఎస్ ఈబి , నిబంధనలను యథాతథంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆ నిబంధనల ప్రకారం తమకు లభించాల్సిన హక్కులు, సౌకర్యాలు ప్రస్తుతం అందడం లేదని వారు వివరించారు. అలాగే, కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న కార్మికులకు సరైన భద్రత లేకపోవడం, ప్రమాద బీమా సదుపాయాలు తగినంతగా లేకపోవడం, పనిలో ప్రమాదాలు జరిగితే సరైన పరిహారం అందకపోవడం వంటి సమస్యలను కూడా వారు ప్రస్తావించారు. విద్యుత్ పనులు స్వభావంగా ప్రమాదకరమైనవి కావడంతో తగిన భద్రతా పరికరాలు, శిక్షణ, రక్షణ చర్యలు కల్పించాలని కోరారు. కార్మికుల వేతనాల పెంపు, సమయానికి జీతాల చెల్లింపు, ఇపీఎఫ్, ఈఎస్ఐ వంటి సంక్షేమ పథకాల అమలు, పదోన్నతులలో పారదర్శకత వంటి అంశాలు కూడా వారి ప్రధాన డిమాండ్లలో ఉన్నాయి. ఈ సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటం వల్లే తాము సమ్మెకు దిగాల్సి వచ్చిందని కార్మికులు తెలిపారు. పట్లోళ్ల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వం ఇకపై ఆలస్యం చేయకూడదు. వెంటనే కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలు ప్రారంభించి, పరస్పర అవగాహనతో సమస్యలకు పరిష్కారం చూపాలి. కార్మికుల హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత" అని స్పష్టం చేశారు. అతను ఇంకా మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. సమ్మె కారణంగా విద్యుత్ సేవలపై కూడా ప్రభావం పడే అవకాశముందని, అందువల్ల ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని సూచించారు. సమ్మెలో పాల్గొంటున్న కార్మికులు కూడా తమ పోరాటం న్యాయమైనదేనని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబాల భవిష్యత్తు, ఉద్యోగ భద్రత కోసం ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ సమ్మెకు స్థానిక ప్రజలు కూడా మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం. విద్యుత్ శాఖలో పనిచేసే కార్మికుల కష్టం ప్రజలకు తెలుసునని, వారి సమస్యలు త్వరగా పరిష్కారమవాలని వారు ఆకాంక్షిస్తున్నారు. మొత్తానికి, మెదక్ జిల్లాలో కొనసాగుతున్న ఆర్టిజెన్స్ కార్మికుల సమ్మెకు రాజకీయ, సామాజిక మద్దతు పెరుగుతోంది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని కార్మికుల సమస్యలను పరిష్కరిస్తేనే పరిస్థితి సాధారణ స్థితికి చేరుకునే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన వేదాంతు విద్యార్థులు



**విజేత హన్మకొండ బ్యూరోచీఫ్** హనుమకొండ రామ్‌నగర్‌లో ఉన్న వేదాంత్ లర్నింగ్ సెంటర్,ఈ సంవత్సరం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మా విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించి సంస్థకు గర్వకారణంగా నిలిచారు. క్రమశిక్షణ, నాణ్యమైన బోధన, నిరంతర పరీక్షలు వ్యక్తిగత శ్రద్ధ అనే నాలుగు సూత్రాలపై ఆధారపడి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న వేదాంతు లర్నింగ్ సెంటర్, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసి అత్యుత్తమ ఫలితాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. మొదటి సంవత్సరం ఫలితాలలో మెరిసిన విద్యార్థులు,మారోజు సాహితీ 468/470 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలవగా, పెద్దోజు సాయి కీర్తి ప్రసన్న 466/470 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సంపాదించింది. రామగిరి హరిణి, ఇప్పకాయల వైష్ణవి, బొమ్మినేని అమూల్య ముగ్గురు 465/470 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. నెల్లుట్ల సాత్విక్, పల్లెపాటి హృతిక్ రెడ్డిలు ఇద్దరూ 464/470 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. ఈ విజయాల వెనుక ఉన్న కృషి విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనం. ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా పర్యవేక్షించబడుతూ, వారి బలహీనతలను సరిదిద్దే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వలన ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయి. ఈ సందర్భంగా వేదాంతు లర్నింగ్ సెంటర్ అకాడమిక్ హెడ్ పూర్ణ చందర్ విద్యార్థిని విద్యార్థులను అభినందించిన అనంతరం మాట్లాడుతూ, "విద్యార్థుల విజయం మా సంస్థ లక్ష్యసాధనలో ఒక ముఖ్యమైన మెట్టు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో ఫలితాలు సాధించేందుకు కట్టుబడి ఉంటాం" అని తెలిపారు.కార్యక్రమం లో మేనేజర్ సోమేశ్వరరావు,రాధాకృష్ణ, శ్రవణ్, కోటి, చందు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు





**విజేత కరీంనగర్ :** 2025 - 26 సంవత్సరం గాను పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మీ విషయ అని చెప్పొచ్చు 10వ తరగతి పరీక్షలు రాసిన పిల్లలు చాలా ఉత్సాహంగా మరియు సంతోషంగా ఉన్నారు ఎవరిని చూసినా చాలా బాగా రాశాం అని చెప్పుకుంటూ వచ్చారు కరీంనగర్ గన్నగర్ వాడి స్కూల్ హెడ్మాస్టర్ G ప్రమోద మాట్లాడుతూ ఈ సంవత్సరం పిల్లలు చాలా ప్రశాంతంగా పరీక్షలు రాశారని ఈ సెంటర్లో సుమారు 7 రూములలో రూముకు 25 చొప్పున మంది చొప్పున ఏడు రూములలో స్ట్రెంత్ తో రాశారు సుమారు 175 మంది వరకు పరీక్షలు ప్రశాంతంగా రాశారు ఎటువంటి ఒడిదడుగులు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్





**విజేత తాడేపల్లిగూడెం (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని వైఎస్సార్ సీపీ నియోజక వర్గ ఇన్చార్జి వడ్డీ రఘురామ్ నాయుడు పేర్కొన్నారు. నియోజకవర్గం పెంటపాడు మండలం ముదునూరు లో అద్దంకి విజయరత్నం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ చదువు ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమ న్నారు. అంబేద్కర్ కేవలం దళితుల నాయకుడు మాత్రమే కాదన్నారు. భారత దేశ ప్రజాస్వామ్యానికి, సమాన త్వానికి ప్రతీక అని ఆయన ఆలోచనలు, రాజ్యాంగం అందించిన విలువలు నేటికీ మార్గదర్శకమని నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవలన్నారు. కార్యక్రమంలో మాలమహనాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు, గొర్రెల శ్రీనివాస్, కైగాల శ్రీనివాస్, నల్లిమిల్లి అంజిరెడ్డి, ఆర్ లక్ష్మణరావు, ముదునూరు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు టౌన్ ఇన్చార్జిలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టీజెన్స్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి







ఏపీఎస్ఈబి రూల్స్ యధాతథంగా అమలు చేయాలి

ఆర్టీజేన్స్ సమ్మెకు మద్దతు తెలిపిన తెలంగాణ విద్యుత్ నియంత్రణ సలహా కమిటీ సభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శశిధర్ రెడ్డికి మెమోరాండం సమర్పించిన నాయకులు

**విజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఆర్టిజెన్ల సమస్యలను ప్రభుత్వం-యాజమాన్యాలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యులు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మెదక్ జిల్లా ఆర్టిజెన్ల సమ్మెకు శశిధర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. సమ్మె కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిజెన్స్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం - యాజమాన్యాలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆరు రోజులుగా సమ్మె కొనసాగుతున్నప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆర్టిజెన్స్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ ఆర్ సి సభ్యులు శశిధర్ రెడ్డికి విద్యుత్ కార్మిక నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు ఏపీఎస్ఈబి రూల్స్‌ను యథాతథంగా అమలు చేయాలని కోరారు. ఇంకా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి, ఆర్టిజెన్స్ సమస్యలను పరిష్కరించాలని పట్లోళ్ల శశిధర్ రెడ్డి కోరారు. ఆర్టిజెన్ల కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని-యాజామాన్యాలను కొరతానని శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, ఏడుపాయల మాజీ చైర్మన్ ఎస్ బాలాగౌడ్, విద్యుత్ ఆర్టీజెన్లు కార్మిక నాయకులు, ఆర్టిజెన్లు నాయికోటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడి వారసులకు సంబంధించిన భూమికి ఎట్ట కేలకు విముక్తి

తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు




**విజేత,రామసముద్రం :** మండలం ఎలవనెల్లూరు గ్రామ పరిధిలోని స్వాతంత్ర సమరయోధులు శ్రీనివాసరావు వారసులకు సంబంధించిన భూమికి ఎట్టకేలకు విముక్తి లభించింది. రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని సెక్షన్ 22(ఎ ) కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న ఈ భూమిని ఆ జాబితా నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.రామసముద్రం కర్నాల వీధికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు దివంగత శ్రీనివాసరావు కుమారుడు సి. సీతారామయ్యకు ఎలవనెల్లూరు గ్రామంలోని సర్వే నంబర్ 100/1ఎ లో 5.00 ఎకరాలు, మరియు సర్వే నంబర్ 100/2లో 1.06 ఎకరాల భూమి ఉంది. అయితే, సాంకేతిక కారణాల వల్ల ఈ మొత్తం 6.06 ఎకరాల భూమి గతంలో నిషేధిత ఆస్తుల జాబితా (22-ఎ )లో చేర్చబడింది. దీనిపై బాధితుడు సీతారామయ్య 2022లో ఆన్‌లైన్ ద్వారా జిల్లా యంత్రాంగానికి విన్నవించుకున్నారు.బాధితుడి అభ్యర్థనపై స్పందించిన జిల్లా కలెక్టర్, క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. దీనిపై రామసముద్రం తహసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ మరియు మదనపల్లె సబ్ కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి నివేదికలను సమర్పించారు. ప్రభుత్వ ఉత్తర్వులు (జి ఓ 279) మరియు తాజా సర్క్యులర్ల ఆధారంగా, ఈ భూమిపై నిషేధం కొనసాగించాల్సిన అవసరం లేదని జిల్లా స్థాయి కమిటీ సిఫార్సు చేసింది.ఈ సిఫార్సులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సదరు భూమిని నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ తుది ఆదేశాలు జారీ చేశారు. దీంతో దశాబ్దాలుగా నలుగుతున్న భూ సమస్య పరిష్కారం కావడమే కాకుండా, స్వాతంత్ర సమరయోధుల కుటుంబానికి న్యాయం చేకూరిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్,రెవిన్యూ సిబ్బంది,టిడిపి సీనియర్ నాయకులు సీతారామ స్వామి, బాబు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో శాంతిభద్రతలకు పోలీసు వ్యవస్థ కీలకం




**విజేత,కంగ్టి :** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని తడ్కల్ గ్రామంలో స్థానిక రైతు వేదికలో సోమవారం పోలీసు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి అధ్యక్షత వహించగా, సీఐ వెంకట్ రెడ్డి, ఎస్ఐ దుర్గారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం పోలీసుల ముఖ్య బాధ్యత అని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం ప్రమాదకరమని వివరించారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, మైనర్ డ్రైవింగ్ నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పౌర హక్కులపై కూడా వివరంగా మాట్లాడి, చట్టపరమైన హక్కులను తెలుసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎస్ఐ దుర్గారెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోరాదని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ పొందేందుకు అవగాహన అవసరమని తెలిపారు. సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళా భద్రత, బాల్య వివాహాల నివారణ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం వంటి అంశాలపై గ్రామస్థులకు సూచనలు చేశారు. గ్రామాల్లో దొంగతనాలు, నేరాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉప సర్పంచ్ సమీర్ మాట్లాడుతూ పోలీసులు గ్రామస్థాయిలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. పోలీసుల పనితీరును అర్థం చేసుకోవడం ద్వారా సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. కార్యదర్శి జ్ఞానదేవ్ మాట్లాడుతూ పోలీసులు 24 గంటలు ప్రజల భద్రత కోసం కష్టపడుతూ, క్లిష్ట పరిస్థితుల్లో కూడా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నేరాల దర్యాప్తు, నిందితుల పట్టివేత, చట్టపరమైన చర్యలు తీసుకోవడం పోలీసుల ప్రధాన బాధ్యతలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘ ప్రతినిధులు, రైతులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు మరియు పోలీసుల మధ్య సమన్వయం పెరగడం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని కార్యక్రమంలో స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలి సీఐ రామ్ లాల్

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్





**విజేత కృష్ణ :** అర్రివ్ అలీవ్ కార్యక్రమం భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్, ఉట్కూరు, మగనూరు, కృష్ణ మండలాలలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు ఈ సందర్భంగా ఆయా మండలాల పరిధిలోని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి, రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అంటేనే డిఫెన్స్ డ్రైవింగ్ అని వివరించారు. ప్రతి ఒక్కరూ డిఫెన్స్ డ్రైవింగ్ పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని గ్రామస్థులకు సూచించారు ఈ కార్యక్రమం స్థానిక పోలీసులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రధాన రహదారిపై బైఠాయించిన పాఠశాల విద్యార్థులు

కలెక్టర్ సారు మీరైనా మా మొర వినరా



**విజేత వెంకటాపురం. నూగురు / :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బోదాపురం గ్రామంలోని ఐటీడీఏ పాఠశాలకు చెందిన విద్యార్థులు మా పాఠశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. . గతంలో ఐ.టీ.డీ.ఏ . ఏటూరు నాగారం. ప్రాజెక్ట్ అధికారి కి. ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదని ఈ నెల 10న మంత్రి పర్యటన సమయంలో విద్యార్థులు గ్రామస్తులతో కలిసి మంత్రి సీతక్కకు విన్నవించడం జరిగింది. స్పందించిన మంత్రి సీతక్క మూడు రోజుల్లో పరిష్కారం చూపుతానని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో సోమవారం. విద్యార్థులు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు మొత్తం విద్యార్థులు 52 మంది ఉండగా ఉపాధ్యాయులు లేక మాకు సరైన విద్యా బోధన జరగడంలేదని విద్యార్థులు వాపోతున్నారు. అలాగే మా పాఠశాలకు కొత్త భవనం నిర్మించాలని ఇద్దరు ఉపాధ్యాయులను తక్షణమే పంపించాలని మండుటెండలో విద్యార్థులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ధర్నా కారణంగా రహదారికి ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. పిల్లలు మండుటెండలో ఆందోళన చేస్తూ ఉంటే మద్దతుగా గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి





**విజేత నిజాంసాగర్ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తో సొంతింటి కలలు నెరవేరుతు న్నాయని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మహమ్మద్ నగర్ మండలం నర్వ గ్రామ పంచాయతీలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్, సర్పంచులు గొట్టం అనసూయ, కుమ్మరి రాములు, గజ్జల జీవన్, కిరణ్, డిసిసి కార్యదర్శి గొట్టం నరసింహులు, కాంగ్రెస్ నాయకులు మల్లయ్య ఆకాష్, చింతకింది కాశయ్య, రామాగౌడ్, మల్లయ్య శివరాజ్, ఇష్తాకర్ తోటరాజు గుణుకుల్ ఉపసర్పంచ్ కోరమండల్ సాయా గౌడ్ వార్డు సభ్యుడు గొట్టం కపిల్, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి రవీందర్ తదితరులు ఉన్నారు

## అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి

కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పిలుపు



**విజేత నిజాంసాగర్ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలని డిసిబి చైర్మన్ మల్లికార్జున్ అన్నారు సంబంధించిన అన్ని మండలాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించాలని కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పిలుపునిచ్చారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళు లర్పించాలని సూచించారు. ప్రతి మండలంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వ సమాజ నిర్మాణం దిశగా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## గౌడ రమేష్ ఈ ఎన్ టీ ఆసుపత్రి లో దారుణం..










**విజేత హన్మకొండ జిల్లా బ్యూరోచిఫ్ :** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి కి చెందిన పద్మ (50)మహిళకు ముక్కు ఆపరేషన్ చేసిన డా.గౌడ రమేష్ దంపతులు,డా. గౌడ రమేష్ దంపతులు చేసిన వైద్యం వికటించడంతో.. బాధిత మహిళ రోగికి తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె భర్త, బంధువులు హన్మకొండలోని గౌడ ఈ ఎన్ టీ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు.స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా డబ్బులను క్లైమ్ చేసుకొని అనంతరం మరికొంత మొత్తాన్ని కట్టించుకోని తమ భార్య ప్రాణాలను తీసే విధంగా వ్యవహరించిన గౌడ ఈ ఎన్ టీ ఆస్పత్రివైద్యుల,యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని.. సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి ఆసుపత్రిలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత బంధువులు డిమాండ్ చేశారు. ఆస్పత్రి ఎదుట ఆందోళన చేస్తున్నారని సమాచారం అందుకున్న సుబేదారి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేసిన బంధువులు తమకు జరిగిన అన్యాయానికి వారిపై చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు.

## బడిబాట కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతపై అవగాహన



**విజేత నల్లబెల్లి :** నాగరాజుపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని పంతులు పల్లెలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ ఎరుకల లలిత మాట్లాడుతూ, ఐదవ తరగతి లోపు చదువుకునే విద్యార్థులందరూ తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలలపై మోజు విడిచిపెట్టి, ప్రభుత్వ పాఠశాలలో లభించే ఉచిత, నాణ్యమైన విద్యను వినియోగించుకోవాలని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విష్ణు, ఉప సర్పంచ్ బైరి శోభన, ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయులు కూనమల్ల రాజన్ బాబు, మద్ది మేడారం ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సేవతోనే ఉన్నతస్థితి సాధ్యం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** సమాజ సేవతోనే ఉన్నత స్థితి లభిస్తుందని, ప్రతీ ఒక్కరూ సేవా మార్గంలో నడవాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీ నివాస్ అన్నారు. మండలం లోని పెద తాడేపల్లి రిలయన్స్ పెట్రోల్ బంకు సమీపంలో కీర్తిశేషులు ఈతకోట సత్యనారాయణ, అప్పాయమ్మ దంపతుల సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాతాజీ కుటుంబం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అందులో భాగంగా ఈరోజు తాతాజీ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శ్రీనివాస గోడౌన్స వద్ద చలివేంద్రం ప్రారంభించడం అభినందనీయమన్నారు. వేసవిలో ప్రజల దాహం తీర్చే విధంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంద న్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించాలంటే దైవానుగ్రహం ఉండాలని, తాతాజీని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిం చాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నియోజక వర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, నరసాపురం పార్లమెంటు మీడియా ఇన్చార్జి నరిసే సోమేశ్వర రావు, టైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, వర్తనపల్లి కాశి, చాపల రమేష్, పుల్ల బాబి, మద్దాల మణికుమార్, పై బోయిన వెంకటరమణయ్య, బైన పాలపు ముఖేష్, మట్ట రామకృష్ణ, సూరపనేని శ్రీనివాస్, గట్టం నాని, అడబాల మురళి పాల్గొన్నారు.

## ఎస్సై హృషికేశవ రెడ్డి ని కలిసిన జనసేన నాయకులు ఎం జి పి వినోద్



**విజేత,రామసముద్రం :** రామసముద్రం మండలం ఊలపాడు గ్రామ పంచాయతీ నరసాపురం గ్రామానికి చెందిన జనసేన నాయకులు ఎం జి పి వినోద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కి నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన హృషికేశవరెడ్డి ని సోమవారం శాలువ కప్పి పూలబొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు, ఈ సమావేశంలో ఎస్సై వారితో మాట్లాడుతూ మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నేను మాసిబ్బంది మీ సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎం జి పి వినోద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పైగా వెళ్లుతున్న 11కేవీ విద్యుత్ తీగలు రాజారాం తాండ వాసుల ఆందోళన



**విజేత, కంగ్టి :** కంగ్టి మండలం రాజారాం తాండలో ఇండ్ల పైగా వెళు ్లతున్న 11కేవీ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయని గ్రామస్థులు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. గాలి వేగంగా వీస్తే ఈ తీగలు ఒకదానికొకటి తగిలి నిప్పురవ్వలు పడుతున్నాయని, దీంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని భయపడుతున్నామని తెలిపారు. బాధితుడు సజన్ లాల్ మాట్లాడుతూ తమ ఇళ్లపైగా విద్యుత్ లైన్లు ఉండడం వల్ల చిన్నపిల్లలు, కుటుంబ సభ్యులు భయంతో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని, ఎప్పుడైనా అగ్ని ప్రమాదం లేదా ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ సమస్యను ఇప్పటికే గ్రామ సర్పంచ్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇటీవల కంగ్టిలో జరిగిన సమీక్షా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రజలు వెంటనే స్పందించి విద్యుత్ తీగలను మార్చి సురక్షిత ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి తమ ప్రాణాలను కాపాడాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

# రోటరీ క్లబ్ అందజేసే సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సమాజ సేవలో రోటరీ క్లబ్ ముందు వరుసలో ఉంటుంది

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సమాజ సేవలో రోటరీ క్లబ్ ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని, నగరవాసులు రోటరీ క్లబ్ అందజేసే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని బర్కత్ పుర లో గల రోటరీ కేంద్రంలో సోమవారం వినికిడి సాధన పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోటరీ అంటేనే సేవా కార్యక్రమాలతో పేరుపొందిందన్నారు. వికలాంగులకు జైపూర్ కాళ్ళను అందించడం, వినికిడి సమస్య ఉన్నవాళ్లకు పరికరాలు అందించడం అభినందనీయమన్నారు. గతంలోనూ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నానని గుర్తు చేశారు. వినికిడి లోపం ఉన్నవారు, మొహమాటం పడకుండా పరికరాలను వాడాలని సూచించారు. ధన్ పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో రెండు లక్షల విలువ గల వినికిడి పరికరాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. మొత్తం 18 మందికి వినికిడి సాధన పరికరాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు జగదీష్ కులకర్ణి, దాంపల్లి జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యాం అగర్వాల్, కార్యదర్శి గోవింద్ జవహర్, కోశాధికారి జుగల్ జాజు, రోటరీ ట్రస్ట్ చైర్మన్ ఆకుల అశోక్ క్లబ్ డైరెక్టర్ రాజ్కుమార్ సుబేదార్, కార్యనిర్వాహణాధికారి డాక్టర్ హరీష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలపోస్టర్ ఆవిష్కరణ



**విజేత చొప్పదండి :** రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్లను చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు గంగాధర చొప్పదండి మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు .జయంతోత్సవ కార్యక్రమనికి మండల కేంద్రంల నుండి అధికసంఖ్యలోఅంబేద్కర్ వాదులుదళిత, బహుజనులందరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికోరారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుకఆంజనేయులు, మాల మహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శిమేడిఅంజయ్య,జిల్లా అధ్యక్షులు కాడే శంకర్ జక్కుల బాబు, దామెర సత్యం దండి రవీందర్ తాళ్ల శ్రీనివాస్, చొప్పదండి టౌన్ ప్రెసిడెంట్ సంబోజీ సునీల్,కునుమల్ల చంద్రయ్య, కనమల చందు, బాబు పల్నాటి చంద్రయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థులు




**విజేత చొప్పదండి :** పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో సత్తా చాటారు. సీఇ సీవిభాగంలో సిద్దిక 478/500 , ఎంపీసీ ప్రథమ సంవత్సరం విభాగంలో సాత్విక 450, శరణ్య 448 దివ్యశ్రీ 430సౌమ్య 418 ,అక్షయ 416త్రివేణి 408,ఐశ్వన్య 406 సాహితి 404 ద్వితీయ సంవత్సరశీ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను విభాగంలో పూజ 968, అంజలి 959,అక్షయ 955, శశివర్ధన్ 950, నితిక 928, బిందు 922, ఉజ్మా సుహాన 919,శ్రీజ 909, దీపిక 907 మార్కులు సాధించారు. వీరికి కళాశాల యాజమాన్యం సన్మానం చేసి భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్ వెంగళ హరిప్రసాద్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఇంటర్మీడియేట్ ఫలితాల్లో మంచి మార్కులు సాదించిన పద్మశాలి బిడ్డలకు సన్మానం



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం యువజన సంఘం అద్యక్షులు పచ్చునూరి తిరుపతి,అనుమల్ల సత్యంలు ఆదివారం వెలువడిన ఇంటర్మీడియేట్ బోర్డు ఫలితాల్లో మంచి ర్యాంకులు సాదించిన ఉత్తమ పద్మశాలి ముద్దుబిడ్డలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన మాజీ జడ్పీటీసీ సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి మంచి ర్యాంకులు సాదించిన పిల్లలు పద్మశాలి కులానికి మంచి పేరు తెచ్చిపెట్టారని ఇలాగే అన్ని రంగాలలో ముందు ఉండి పట్టణ పద్మశాలి కుటుంబాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు . ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల జగన్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ గౌరవ అద్యక్షులు దండె రాజయ్య , సబ్ కమిటి చైర్మన్ ఎన్నం మునిందర్ ఉపాద్యక్షులు కొక్కుల కనుకయ్య,వెంకటేశం జాయింట్ సెక్రటరీ దూస రాము కార్యవర్గ సభ్యులు మహేశుని మల్లేశం,దండె క్రిష్ణ జక్కని మల్లేశం,మంచికట్ల మల్లేశం,అనుమల్ల లక్ష్మిరాజం,మంచికట్ల విఠల్, దూస లక్ష్మినర్సయ్య, ఉడుత శంకరయ్య, స్వర్గం శ్రీనివాస్ ఎలిగేటి ప్రసాద్, ఎలిగేటి క్రిష్ణహరి వల్లాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత సత్తుపల్లి డిపో మేనేజర్

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం 'అరైవ్-అలైవ్' అవగాహన ర్యాలీ







**విజేత,సత్తుపల్లి :** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకుని ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమాన్ని ఎంవీఐ రాజశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్ జి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్టీసీలో శిక్షణ పొందిన నిపుణులైన డ్రైవర్లు ఉంటారని, అందువల్ల ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, సుఖదాయకమని తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. వాహనదారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని, మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో నుంచి ప్లకార్డులు చేతబూని ర్యాలీ నిర్వహించి, రింగ్ సెంటర్ వద్ద మానవహారం చేపట్టారు. అనంతరం డిపో గేటు వద్ద ఉద్యోగులతో కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై జి అశోక్, ఎంవీఐ రాజశేఖర్, ఏఎంవీఐ రాజశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ పి. ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్. సాహితి, ఏడీసీలు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కన్నపేట గ్రామ శివారులోని కొత్తచెరువు వద్ద ఎవరో గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

కేసు నమోదు చేసిన రామాయంపేట పోలీసులు.

**విజేత. రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులో గల కొత్తచెరువు నందు ఎవరో గుర్తుతెలియని 35 నుండి 45 సంవత్సరాల మధ్య గల మగ మనిషి శవం నీటిలో తేలియున్నది అని గ్రామపంచాయతీ వర్కర్ ముత్యం రాజు చూసి అక్కన్నపేట గ్రామ పంచాయతీ సెక్రటరీ అయినా ఎర్రన్న గారి సరితా దేవి గారికి ఫోన్ చేసి తెలుపగా ఆమె వారి సిబ్బందితో కలిసి కొత్తచెరువు వద్దకు వచ్చి చూడగా నిజముగానే శవాన్ని చూసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుని శవం పై ముదురు ఆకుపచ్చ,నలుపు రంగు గీతల ఫుల్ షర్టు,ఎరుపు రంగు బనియన్, బ్లూ జీన్ ప్యాంట్ మరియు చిలకపచ్చ రంగు లుంగీ కలదు.మృతదేహం సుమారు 4-5 రోజుల క్రితం నీటిలో మునిగినట్లుగా ఉండి కుళ్ళిన దశలో కలదు. ఇట్టి గుర్తుతెలియని శవాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే ాx రామాయంపేట 8712657934 శీతీ జx రామయంపేట 8712657933 గారికి తెలియజేయగలరు.

## అతివేగం అజాగ్రత్తతోనే రోడ్డు ప్రమాదాలు..

ఎస్సై గుగులోత్ శ్రీదేవి



**విజేత,తరిగొప్పుల :** ప్రజా పాలన ప్రగతి భాగంగా 99 రోజుల్లో వారం రోజుల కార్యక్రమం భాగంగా రోడ్డు రవాణా అతి జాగ్రత్త కార్యక్రమం లో భాగంగా అతివేగం, అజాగ్రత్త, కాస్త ఏమరపాటు వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలలో ముఖ్యంగా యువత ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి పేర్కొన్నారు. , వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు, నిబంధనల పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి మహిళలు, వాహనదారులు భారీ ఎత్తున తరలివచ్చి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందన్నారు. కారులో సీటు బెల్టు ధరించాలన్నారు. పోలీసుల జరిమానా విధిస్తారని హెల్మెట్ ధరించడం కాదు.. మీ ప్రాణాలు కాపాడుకోవడం కోసమన్నారు. ఎవరికి వాళ్లు స్వతహగా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు. ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్, మైనర్లు డ్రైవింగ్, ఓవర్ టేకింగ్, టర్నింగ్ పాయింట్ వద్ద క్రాసింగ్ లు చేయడంవల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వార్డ్ నెంబర్లు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

ఎస్ ఐ నరేష్ రెడ్డి





**విజేత చొప్పదండి :** రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని, సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రవర్తించాలని ఎస్ఐ నరేష్ రెడ్డి అన్నారు.ఈ మేరకు సోమవారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లొ భాగంగా అరైవ్ లైవ్ కార్యక్రమంలో భాగంగా చొప్పదండి పట్టణం తో పాటు మండల పరిధిలోని రుక్మాపూర్, చాకుంట, కొలిమికుంట, కాట్నపల్లి, గుమ్లాపూర్, ఆర్నకొండ, రాగంపేట భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో పోలీస్ శాఖ, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ వాహన దారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, ట్రిపుల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయరాదని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు అప్పగించవద్దని తెలియజేశారు. రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఎంపిడివో వేణుగోపాల్ రావు, మున్సిపాలిటీ కమీషనర్ మనోహర్, చైర్ పర్సన్ సరిత, సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ఏఎన్ఎం లు, అంగన్వాడీ టీచర్ లు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి'



**విజేత.రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలోరోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రామాయంపేట రెండవ ఎస్ఐ నరేష్ సూచించారు. మండల పరిధిలోని కాట్రియాలలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు నాయక్.గ్రామ కార్యదర్శి ధనలక్ష్మి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## యువికా యంగ్ సైంటిస్ట్ కు దామరకుంట పాఠశాల పత్తి వర్షిత ఎంపిక



**విజేత గజ్వేల్ :** సిద్ధిపేట జిల్లా, మర్కుక్ మండలం, దామరకుంట ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని పత్తి వర్షిత ప్రతిష్టాత్మకమైన యువికా యంగ్ సైంటిస్ట్ 2026 కార్యక్రమానికి ఎంపిక కావడం పాఠశాలకే కాకుండా మొత్తం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఈ మెరిటోరియస్ విద్యార్థిని వారి గైడ్ టీచర్ వై చిన్న బ్రహ్మయ్య భౌతికశాస్త్రం ఆధ్వర్యంలో గతంలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో ప్రతిభ చాటడమే కాకుండా, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిర్వహించిన ఇన్నోవాషన్ ఎక్స్ప్రెస్ పోటీలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. అంతేకాకుండా, గీత నిర్వహించిన జాతీయ స్థాయి యంగ్ సైంటిస్ట్ పోటీలో కూడా ద్వితీయ స్థానం పొందుతూ నగదు బహుమతిని గెలుచుకుంది. ఈ నేపథ్యంలో యువికా కార్యక్రమానికి ఎంపికైన వర్షితను జిల్లా విద్యాశాఖ అధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి జిల్లా సైన్స్ అధికారి కే శ్రీనివాస్ మండల విద్యాధికారి వెంకట రాములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాల్ రెడ్డి ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం ఐఎస్ఆర్ ఓ లో జరుగుతున్న పరిశోధనలు ప్రయోగాలను తెలుసుకోవడం శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా కలుసుకునే అవకాశం ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థినికి దక్కడం ఎంతో ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. ఈ అవకాశం వర్షిత భవిష్యత్తులో శాస్త్రవేత్తగా లేదా ఇంజనీర్గా ఎదగడానికి ఒక ముఖ్యమైన మొదటి మెట్టుగా నిలుస్తుందని డీఈఓ తెలిపారు.

## జాతీయ సాఫ్ట్ బాల్ అండర్-14 పోటీలకు నారాయణ విద్యార్థి నిహాల్ చంద్ర ఎంపిక



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈ నెల 16 నుండి 22 వరకు ఢిల్లీలో జరిగే 69వ స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్ బాల్ అండర్-14 పోటీలకు ఆర్మూర్ నారాయణ విద్యార్థి మర్కంటి నిహాల్ చంద్ర ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రజిని కుమారి తెలిపారు. గత నెల 7 నుండి 9 వరకు నెల్లికుదురు, మహబూబాబాద్ జిల్లాలో జరిగిన 69వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో నారాయణ హై స్కూల్ ఆర్మూర్ విద్యార్థి మర్కంటి నిహాల్ చంద్ర జిల్లా జట్టుకు సారథ్యం వహించి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించాడన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఘనంగా సన్మానం నిర్వహించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. అనంతరం ఏజీఎం శివాజీ పటేల్ మాట్లాడుతూ మర్కంటి నిహాల్ చంద్ర సాధించిన విజయం కేవలం వ్యక్తిగత గౌరవమే కాదని, మన పాఠశాలకు, జిల్లాకు గర్వకారణమన్నారు. క్రమశిక్షణ, కష్టపడి సాధన చేయడం, గురువుల మార్గదర్శనం ఉంటే ఎవరైనా జాతీయ స్థాయికి ఎదగగలరని ఈ విజయం నిరూపించిందన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు మీనా, మోహన్ తదితరులు కూడా అభినందించారు.

## కూతురు వివాహ సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన కొట్టంలో శ్రీశైలం, లక్ష్మి ల కూతురు ప్రణతి భాస్కర్ ల వివాహ అనంతరం సోమవారం వినోబానగర్ లోని మాతా పితరుల సేవాస సదానం స్ఫూర్తిజ్యోతి ఫౌండేషన్ లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అని భావనతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని శ్రీశైలం అన్నారు. రానున్న రోజులలో మాతా పిత్రుల సేవాసదనం స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ వారికి తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బన్నీ, చంటి, సిద్దు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు









**విజేత, గణపురం :** గణపురం గ్రామపంచాయతీ పరిధిలోనీ పోచమ్మ వాడకు చెందిన కడాసుల రాజారాం వయస్సు 66 సంవత్సరాల ఇంటి ముందు కూర్చున్న వృద్ధుడి పైకోతులు విచ్చలవిడిగా దాడి చేసి తీవ్రంగాగాయపరిచాయి. తీవ్రంగా గాయపడిన రాజారామ్ ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గ్రామంలో ఇలాంటి సంఘటనలు పూర్వం కూడా జరిగి నార్ల సమ్మయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన సంఘటన తెలిసిన విషయమే. ఇదే కాకుండా కుక్కలు కూడా గ్రామస్తులపై దాడి చేస్తున్నాయని ఇలాంటి పరిస్థితులు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ పాలకులను, అధికారులను గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం: కమిటీ వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్



**విజేత ,మాసాయిపేట :** ఏప్రిల్ 14 న జరగబోయే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం మన మెదక్ జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహిస్తున్న జయంతి ఉత్సవానికి మెదక్ జిల్లాలో ఉండబడే అనుబంధ సంఘాలలో జిల్లా కమిటీ నాయకులు మండల కమిటీ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా మెదక్ జిల్లాలో జరుగుతున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని అందర్నీ ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా కమిటీ పక్షాన ఆహ్వానిస్తున్నాం .మెదక్ జిల్లాలో ఉండబడే 21 మండలాల్లో దళిత సంఘాల నేతలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు తో పాటు నాయకత్వం వహిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ అందరూ తప్పనిసరిగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానిస్తున్నాం .

## పాపన్నపేటలో నేడు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

హాజరుకానున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ - మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

సర్పంచ్ పావణి-నరేందర్ గౌడ్



**విజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట లో నేడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు లు వస్తున్నట్లు పాపన్నపేట సర్పంచ్ లింగంపేట పావణి నరేందర్ గౌడ్ తెలిపారు.

## వైసీపీ నాయకులు రెడ్డిశేఖర్ నూతన గృహ ప్రవేశంలో వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు కేశవ రెడ్డి



**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలంలోని ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ ఎగువ బొంపల్లె గ్రామానికి చెందిన కన్నెమడుగు పార్వతమ్మ, నరసింహనాయుడు వీరి తనయుడు రెడ్డిశేఖర్ నాయుడు నూతన గృహప్రవేశానికి వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి హాజరయ్యారు.ఈ గృహప్రవేశ వేడుకలకు విచ్చేసి ఫల, పుష్ప తాంబులాదులు స్వీకరించారు. ఈ నూతన గృహప్రవేశానికి విచ్చేసిన కేశవరెడ్డి, వైసీపీ యూత్ అధ్యక్షులు దర్శన్ గౌడ్ మండల వైసీపీ మైనారిటీ అధ్యక్షులు సర్దార్ బాషా, మండలవైసీపీ పార్టీ బిసి అధ్యక్షులు రెడ్డి వీరేగౌడ్, ఆర్. నడింపల్లె ఎంపిటీసీ రెడ్డిశేఖర్,గుండ్లపల్లె వేణుగోపాల్ రెడ్డి,కమతం పల్లె విజయారెడ్డి, చాకల సుబ్రహ్మణ్యం, షమి తదితరులు హాజరయ్యారు.

## వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో భోజనాలు పొట్లాలు అందజేత





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:** పట్టణంలోని కొంతమంది నిరుపేద వృద్ధులకు,బిక్షాటన చేసేవారికి వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సభ్యులు పెంద్యాల రాజు ఆధ్వర్యంలో భోజనాల పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఉప్పులూరి పూర్ణసాయి చంద్రావు, సరస్వతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి ఆర్థిక సాయంతో నిరుపేద వృద్ధులకు భోజనం ప్యాకెట్లను అందజేయడం జరిగిందని మానవసేవే మాధవసేవ అన్నారు.ఈ కార్యక్రమంలో వాతాడ డేవిడ్ రాజ్, సేనాధిపతి రాజు, పెంద్యాల రాజ్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్,బుజ్జి బాబు,ఎస్కే షారుక్,ఆకుల శంకర్, బషీర్ లు పాల్గొన్నారు.ం

## చదువుతోపాటు నాలెడ్జ్ ను పెంపొందించుకోవాలి....

వండర్ కిడ్స్ స్కూల్ 33వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే అంజిబాబు...




**విజేత,భీమవరం ;** విద్యార్థులు చదువుతోపాటు నాలెడ్జ్ ను పెంపొందించుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మెంటే వారి తోటలో వండర్ కిడ్స్ స్కూల్ 33వ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ విద్య అనేది ఎంతో గొప్పదని, ప్రతిఒక్కరూ చదువుకోవాలని, విద్యకు ప్రభుత్వం పెద్దపీటవేస్తుందన్నారు.భీమవరమంటే ఎడ్యుకేషనల్ హబ్ గా మారుతుందని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉందన్నారు. స్కూల్ చైర్మన్ అల్లు రామకృష్ణ మాట్లాడుతూ 5 గురు విద్యార్థులతో స్కూల్ ను ప్రారంభించామని, నేటి పోటీ ప్రపంచంలో 825 మంది విద్యార్థులతో అందరి సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. స్కూల్ తరుపున ఉచిత మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేస్తున్నామని, 1800 మంది ఉచిత ఆరోగ్య పరీక్షలకు, 450 మందికి కళ్ళ జోళ్లు అందించామన్నారు. విద్యార్థులకు అన్ని సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబు ను సత్కరించారు. జబర్దస్త్ నటులు ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ ఎన్ వి పాపారావు నాయుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, జబర్దస్త్ నటులు అప్పారావు, గెడ్డం నవీన్, పి వినోద్ కుమార్, స్కూల్ హెడ్ మిస్ట్రెస్ అల్లు వనజాక్షి, డైరెక్టర్ అల్లు వంశీ కృష్ణ, ప్రిన్సిపాల్ చెక్కపల్లి వాణి, వైస్ ప్రిన్సిపాల్ అల్లు విజయ బాగ్యశ్రీ లక్ష్మి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పచ్చి రొట్ట నవధాన్యాల కిట్లతో సహజ వ్యవసాయానికి కొత్త ఊపు

జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్






**విజేత గోపాలపురం :** దేవరపల్లి మండలంలో సహజ వ్యవసాయానికి ప్రోత్సాహం కల్పించే దిశగా పచ్చి రొట్ట (రావీణా) మరియు నవధాన్యాల కిట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడిందిసోమవారం ఎర్నగూడెం శ్రీ వేణుగోపాల ప్రాథమిక పరపతి సంఘం ఆధ్వర్యంలో మొత్తం 500 నవధాన్యాల కిట్లు తయారు చేసి రైతులకు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ మాట్లాడుతూ, పచ్చి రొట్ట (గ్రీన్ మాన్యూరింగ్) విధానం రైతులకు అనేక విధాలుగా ఉపయోగకరమని తెలిపారు. నవధాన్యాల సాగుతో భూమిలో సేంద్రియ కార్బన్ శాతం పెరగడం, భూసారం మెరుగుపడడం, తేమ నిల్వ సామర్థ్యం పెరగడం జరుగుతాయని చెప్పారు. అంతేకాకుండా పశువులకు పోషకాహార మేత లభించడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గడం, పంటలకు పురుగు తెగుళ్లను తట్టుకునే శక్తి పెరగడం ద్వారా దిగుబడులు పెరిగి, సాగు ఖర్చులు తగ్గి రైతులకు నికర ఆదాయం పెరుగుతుందని వివరించారు. ఒక్కో కిట్‌లో 15 రకాల విత్తనాలను 10 కిలోల చొప్పున ప్యాక్ చేసి, రూ.800 ధరకు సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఇదే విధంగా సొసైటీలు ముందుకు వచ్చి నవధాన్యాల కిట్లు తయారు చేసి రైతులకు అందించాలని ఆయన సూచించారు. తూర్పు గోదావరి జిల్లాలో 21 మండలాల్లో కలిపి సుమారు 60,000 ఎకరాల్లో పచ్చి రొట్ట సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. తాతారావు మాట్లాడుతూ, సహజ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం కాపాడడంతో పాటు స్థిరమైన వ్యవసాయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. నవధాన్యాల పచ్చి రొట్ట పద్ధతి ద్వారా పశువులకు పోషకమైన పచ్చి మేత లభించడం వల్ల పశు

## మీ చిరునవ్వును అందంగా మార్చుకోవడానికి దంత సంరక్షణ ముఖ్యం....

కార్తికేయ మల్టి స్పెషాలిటీ డెంటల్, స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు....



**విజేత,భీమవరం :** దంత సంరక్షణ కోసం ప్రతి 6 నెలలకు ఒకసారి డెంటల్ చెకప్ చేయించుకోవడం ఎంతో మంచిదని, మీ చిరునవ్వును అందంగా మార్చుకోవడానికి దంత సంరక్షణ ముఖ్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం జెపి రోడ్డులో కార్తికేయ మల్టి స్పెషాలిటీ డెంటల్, స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ ను సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. విద్య, వైద్య రంగంలో భీమవరం పట్టణం ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, అత్యాధునిక పరికరాలతో డెంటల్, స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ ను మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అధునాతన వైద్య సదుపాయాలతో ప్రజలకు మెరుగైన దంత, స్కిన్ వైద్య సేవలను అందించాలన్నారు. దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ మేనల్లుడు, క్లినిక్ చీఫ్ డెంటల్ సర్జన్ పివిఎస్ అనిల్ మాట్లాడుతూ అత్యాధునిక టెక్నలజితో కూడిన వైద్య సేవలను ప్రజలకు అందిస్తామని, దంత స్కిన్ సంరక్షణకు వైద్యుల సూచనలను ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఎయు భాస్కరరావు, పీఎస్ చంద్ర మౌళి, పివిఎన్ పద్మావతి, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, వేగేశ్న గణేష్ వర్మ, చల్లా రాము, కొప్పినిడి బాబీ, యాసా అనిల్, చిరుకూరి రామకృష్ణ చౌదరి, కారుమూరి సత్యనారాయణ మూర్తి, యడ్లపల్లి రాంబాబు, గంటా ప్రదీప్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రూ 8 కోట్లతో చిన అమిరంలో అభివృద్ధి పనులు...

గ్రామాలను ఆదర్శ గ్రాములుగా తీర్చిదిద్దుతా .. త్వరలోనే పూర్తి అయిన పనులు ప్రారంభిస్తాం ..

చిన అమిరం గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అంజిబాబు...





**విజేత,భీమవరం ;** భీమవరం మండలం చిన అమిరం గ్రామంలో సుమారు రూ 8 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, త్వరలో పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం చిన అమిరం గ్రామంలో జరుగుతున్న రోడ్డు పనులను సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు పరిశీలించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అభివృద్ధి అంటే చిన అమిరమని, చిన అమిరమంటే అభివృద్ధి అని, ఉత్తమ పంచాయతీ అవార్డు పొందిన గ్రామం చిన అమిరంలో ఎన్నో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి 2009 నుంచి ఇప్పటి వరకు అంజి గ్రామంలోనూ పట్టణంలోనూ సిమెంట్ రోడ్లనే వేస్తున్నామన్నారు. తారు రోడ్డు వేయడం లేదని, శాశ్వత పరిష్కారం కోసం సిమెంట్ రోడ్లకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రాములుగా తీర్చిదిద్దుతున్నామని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈ మూడేళ్ల లో మరెంత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, వివిధ కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## సిహెచ్సిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వివేకానంద సేవా సమితి,హాస్పిటల్ చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో 4వ వారం యిమ్మడిశెట్టి చిన ఆంజనేయులు జ్ఞాపకార్థం భార్య సత్యనారాయణమ్మ, కుమారుడు కృష్ణ, వెంకటరత్నం ఆర్థిక సహకారంతో మజ్జిగ పంపిణీ సోమవారం కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ వాగు రాజేష్ మీడియాతో మాట్లాడుతూ దాతల సహకారంతో గత నాలుగు వారాల నుంచి మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని,చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ఆసుపత్రికి వచ్చే రోగులకు వేసవికాలం కావడంతో దాహార్తిని మజ్జిగ తీర్చుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్,గొల్లపూడి త్రిమూర్తులు,వాగు బద్రిష్,చల్లంచర్ల నాగేశ్వరరావు,బుజ్జి బాబు,టీ జగన్,జుత్తుల శ్రీను,స్కూల్ చైర్మన్ శ్రీను,వాగు బాబులు,రాకేష్,చక్రవర్తి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ బలిజ 14వ మహాసభలో పాల్గొన్న కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ త్రిమూర్తులు....




**విజేత,భీమవరం ;** ఒంగోలులో జరిగిన కృష్ణ బలిజ 14వ మహాసభలో రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు పాల్గొని మాట్లాడారు. కృష్ణ బలిజ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు పలు సమస్యలపై వినతిపత్రాలను సమర్పించినట్లు త్రిమూర్తులు తెలిపారు. ఈ వినతిపత్రంలో కృష్ణ బలిజ సమాజాన్ని ప్రస్తుతం ఉన్న బీసీ-డి వర్గం నుండి బీసీ-ఏ వర్గంలోకి మార్చాలని కోరారు. ఈ మార్పు ద్వారా సమాజానికి విద్య, ఉపాధి, ప్రభుత్వ పథకాలలో మరింత ప్రాధాన్యత అవకాశాలు లభిస్తాయని వివరించారు. కులవృత్తి లేకపోవడం వల్ల సమాజం ఆర్థికంగా వెనుకబడుతున్నందున, వారికి ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రత్యేక ఆర్థిక నిధులు, కార్పొరేషన్ ద్వారా రుణాలు, శిక్షణా కార్యక్రమాలు కల్పించాలని ముఖ్యమంత్రి, మంత్రిని కోరినట్లు త్రిమూర్తులు తెలిపారు. సంఘ ఐక్యత అత్యంత ముఖ్యమని, ప్రతి సభ్యుడు ముందుకు వచ్చి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సంఘ నాయకులు, పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు. ముఖ్య అతిథిలుగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, చీరాల ఎమ్మెల్యే ఎం మాలకొండయ్య యాదవ్ , కృష్ణ బలిజ గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు తీర్లుక శ్రీనివాసరావు, గడ్డం రాధాకృష్ణ, బత్తుల అనిల్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అన్నం శివ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డా.నాగమోహన్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా ఫోరెన్సిక్ హెచ్ వోడి ప్రొఫెసర్ డా.నాగమోహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా ఉన్న నాగమోహన్ కు ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ గా నియమిస్తూ డీఎంఈ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెల్సిందే. నిజామాబాద్ ఇంచార్జి సూపరింటెండెంట్ గా పని చేసిన శ్రీనివాస్ స్థానంలో నాగమోహన్ ను నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. డా.నాగమోహన్ ను ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, అధికారులు కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# డేటింగ్‌లో చీటింగ్.. ఈగో స్ట్రోలింగ్!

కాస్త బోర్‌గా ఫీలైనా.. రాత్రి ఒంటరిగా ఉన్నా.. తెలియకుండానే మన వేళ్లు ఫోన్‌లో యాప్‌ల వైపే వెళ్తాయి. అందులోనూ డేటింగ్ యాప్‌లపై పడుతుంటారు చాలామంది. చక్కగా ప్రొఫైల్ క్రియేట్ చేసి.. స్క్రోల్ చేస్తూ ఉంటారు. నచ్చిన ప్రొఫైల్ కంటపడితే కుడివైపు.. లేదంటే ఎడమవైపు స్వైప్ చేస్తుంటారు. మనకు ఎవరైనా, మనం మరెవరికైనా మ్యాచ్ అయ్యామా చిన్న హ్యాపీ ఫీలింగ్ కలుగుతుంది. ఇంతవరకు బాగానే ఉంది! కానీ, డేటింగ్ యాప్ ట్రెండ్‌లో ఇప్పుడు కొత్త పోకడ పొద్దుపొడిచింది. ప్రొఫైల్‌ని మ్యాచ్ చేస్తారు కానీ, మాట్లాడటానికి ఆసక్తి చూపరన్నమాట! ఈ కొత్త అలవాటుకు 'ఈగో స్ట్రోలింగ్' అని నామకరణం చేశారు. డేటింగ్ యాప్స్‌లో మన విలువ ఎప్పుడూ పూర్తిగా కనిపించదు. మనలో ఉన్న మంచి గుణాలన్నీ డిజిటల్ ప్రపంచంలో ఎప్పుడూ చూపించలేం. సో.. వీటి ప్రభావం నుంచి బయటపడేందుకు నిజ జీవితంలో స్నేహితులతో ఎక్కువగా గడపండి. డిజిటల్ డేటింగ్‌కు వీలైనంత దూరం పాటించండి. కొంతమంది రియల్ లైఫ్‌లో ఎలాగైతే చాటు, మాటు వ్యవహారాలు చేస్తుంటారో.. అలాంటి వాళ్లే డేటింగ్ యాప్‌లో దోబూచులాడుతున్నారు. ఈగో స్ట్రోలింగ్ చేస్తూ.. టైమ్ పాస్ చేస్తున్నారట. ఇది కనెక్షన్ కోసం కాదు. వాళ్ల ఈగో సాటిస్ఫ్యాక్షన్ కోసం!! ఈ మధ్య యూజర్స్‌లో కొందరు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడానికి మాత్రమే డేటింగ్ యాప్స్ జోలికి వస్తున్నారట. వీళు నిజంగా డేటింగ్‌కు వెళ్లాలని అనుకోరు. కేవలం వాళ్ల డిమాండ్ నిరూపించుకోవడానికే స్క్రోలింగ్, స్వైప్ చేస్తుంటారు. ఇందులో ఏం ఇబ్బంది ఉంది అనుకున్నా.. దీనివల్ల ఇతరులకు చాలా సమస్యలు






తలెత్తుతున్నాయట! ఈగో స్ట్రోలింగ్ చేసేవారు తమ వల్ల ఎవరికీ ఇబ్బంది లేదని భావిస్తూ ఉంటారు. కానీ, దీనివల్ల నిజమైన కనెక్షన్ కోసం ఎదురుచూస్తున్న వారికి చాలా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని నిపుణుల మాట. మ్యాచ్ అవుతున్నవారు చాలామందే ఉన్నా.. ఎవరూ తనతో మాట కలపకపోవడంతో తమ ప్రొఫైల్‌ని ఎవరూ పట్టించుకోవడం లేదనే ఒత్తిడికి గురవుతారట. కొందరైతే ఆత్మవిశ్వాసం సన్నగిల్లి నిరాశలో కూరుకుపోతున్నారట. కొందరు సరదా కోసం, ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఇలా ఈగో స్ట్రోలింగ్ చేస్తుంటారు. అవతలి వ్యక్తి గురించి తెలుసుకోవాలనే ఆసక్తి వారికి ఏమాత్రం ఉండదు. మీరూ ఈ కోవకు చెందిన వ్యక్తే అయితే.. మీ వల్ల ఇతరులు ఇబ్బందిపడుతున్నారని గుర్తెరగాలి. మీకు నిజంగా అవసరం అనిపిస్తేనే డేటింగ్ యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. నిజంగా డేటింగ్ కోరుకున్నట్లయితే.. మీకు సూటబుల్ మ్యాచ్‌తో

కనెక్ట్ అవ్వాలి. అంతేకాని, అవతలి వ్యక్తి భావోద్వేగాలతో ఆటలాడొద్దు.

డేటింగ్ యాప్‌లలో మీకంటూ సరిహద్దులు పెట్టుకోవాలి. డేటింగ్ ఎంతవరకు అన్నదానిపై స్పష్టత కలిగి ఉండాలి. మీకు నిజంగా మ్యాచ్ అయ్యేవారుంటే మాట కలపాలి. అంతేకానీ, మాట్లాడేసి.. చాటుగా మాటేస్తానంటే కుదరదు! ఒక్కోసారి కొందరు ఇలా మాట్లాడేసి%ా% అలా పలకరించడం మానేస్తారు!! ఇలాంటి సందర్భాల్లో మనసు బాగా అలసిపోతుంది. దీన్నే డిజిటల్ ఎమోషనల్ బర్నవుట్ అంటారు.

## కంటి పరీక్షలతో గుండె ఆరోగ్యాన్ని పసిగట్టొచ్చు..!



సాధారణ కంటి పరీక్ష సైతం ఓ వ్యక్తి గుండె ఆరోగ్యంపై కీలక సంకేతాలను ఇస్తుందని తేలింది. కెనడాలో నిర్వహించిన పరిశోధనలో శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించారు. రెటీనాలోని చిన్న రక్తనాళాలను ప్రత్యేక స్కాన్‌లతో పరిశీలిస్తే, శరీర మొత్తం రక్తనాళ వ్యవస్థ పరిస్థితి, శరీరం ఎంత వేగంగా జీవ సంబంధమైన వృద్ధాప్యం స్థితిని అంచనా వేయవచ్చని తేల్చారు. ఈ పరిశోధన వివరాలు 'సైన్స్ అడ్వాన్సెస్' పత్రికలో వెల్లడయ్యాయి. మెక్‌మాస్టర్ యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ మేరీ పిగెర్ వివరిస్తూ.. 'మన రక్తప్రసరణ వ్యవస్థను బయట నుంచి నేరుగా గమనించడానికి అవకాశం ఇచ్చే ఏకైక భాగం కంటి రెటీనా. అక్కడ కనిపించే నాళాల్లో మార్పులు, శరీరంలోని ఇతర సూక్ష్మ నాళాల పరిస్థితిని కూడా ప్రతిబింబిస్తాయి' అని తెలిపారు. అధ్యయనం కోసం 74,000 మందికి పైగా వ్యక్తుల రెటీనా చిత్రాలు, వారి జన్యు వివరాలు, రక్త నమూనాలు విశ్లేషించారు. రక్తనాళాల శాఖలు తక్కువగా, సూటిగా కనిపించే రెటీనా నిర్మాణం ఉన్నవారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండటమే కాకుండా, వృద్ధాప్య ఛాయలు కూడా వేగంగా కనిపించినట్లు గుర్తించారు. ప్రస్తుతం గుండె సమస్యలు, స్ట్రోక్, డిమెన్షియా వంటి వయస్సుతో పెరిగే వ్యాధులను గుర్తించడానికి పలు పరీక్షలు అవసరం అవుతాయి. కానీ భవిష్యత్‌లో ఒక్క రెటీనా స్కాన్‌తోనే ఈ రిస్క్‌ను త్వరగా అంచనా వేసే అవకాశం ఉందని పరిశోధకులు భావిస్తున్నారు. అయితే దీన్ని వైద్యపరంగా పూర్తిగా ఉపయోగించే ముందు మరిన్ని పరిశోధనలు అవసరమని పరిశోధకులు చెబుతున్నారు. అలాగే, రక్తంలో ఉన్న బయోమార్కర్ల విశ్లేషణలో రెటీనా నాళాల్లో మార్పులకు కారణమవుతున్న రెండు ప్రధాన ప్రోటీన్లు కూడా గుర్తించారు. ఎంఎంపీ12 (%వీప్మీ%12), ఐజీజీ-ఎఫ్‌సీ రిసెప్టార్2బీ (%×స్త్ర+-ఖీఏ =వఏవజ్ఞ్‌శీతీ 2దీ%) అనే ఈ ప్రోటీన్లు వాపు, రక్తనాళాల వృద్ధాప్యాన్ని పెంచుతాయని తేలింది. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ మేరీ పిగెర్ మాట్లాడుతూ.. ఈ సమాచారంతో రక్తనాళాల వృద్ధాప్యాన్ని తగ్గించే కొత్త ఔషధాల అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని.. గుండె సంబంధిత వ్యాధుల భారాన్ని కూడా తగ్గించగలుగుతామన్నారు.

## గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఆహారాలను తీసుకోకూడదు.. లేదంటే బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదం..



గర్భం దాల్చిన మహిళలు ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలను పాటించాలన్న విషయం అందరికీ తెలిసిందే. వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆ ఆహారం శిశువు ఎదుగుదలకు, పుట్టుక లోపాలు రాకుండా ఉండేందుకు సహాయం చేయాలి. అలాంటి ఆహారాన్నే గర్భిణీలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వారి ఆహారంపై వైద్యులు, పోషకాహార నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అయితే గర్భిణీలు కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం పూర్తిగా మానేయాలి. లేదంటే శిశువు ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. పుట్టుక లోపాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. గర్భిణీలు ఏ ఆహారం తీసుకోవాలనుకున్నా డాక్టర్ సలహా పాటిస్తే ఉత్తమం. లేదా పోషకాహార నిపుణులను సైతం సంప్రదించవచ్చు.

**రెడీ టు ఈట్ ఫుడ్స్..**

గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ రెడీ టు ఈట్ ఫుడ్స్‌ను అసలు తినకూడదు. తింటే వారికి పుట్టబోయే పిల్లలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. రెడీ టు ఈట్ ఫుడ్ అంటే ప్యాక్‌లో ఉండే ఆహారాలకు కొద్దిగా నీళ్లు కలిపి లేదా వేడి చేసి లేదా నూనె కలిపి వండేవి అన్నమాట. అలాంటి ఆహారాలను కేవలం కొన్ని నిమిషాల్లోనే వండవచ్చు. అలాంటి ఆహారాలనే తినకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక గర్భిణీలు చేపలు, రొయ్యలను తినడం మానేయాలి. ఎందుకంటే అవి సీ ఫుడ్ జాబితాకు చెందుతాయి. ఆ ఆహారంలో పాదరసం అధికంగా ఉండే అవకాశం ఉంటుంది. అలాంటి ఆహారాలు శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయి. కనుక వాటిని తినకపోవడమే మంచిది.

**పచ్చి కోడిగుడ్లు..**

గర్భిణీలు ప్రాసెస్ చేయబడిన మాంసాహారాలను కూడా తినకూడదు. అలాంటి ఆహారాలను తప్పనిసరిగా తినాల్సి వస్తే కచ్చితంగా బాగా ఉడికించి తినాలి. కీమా రూపంలో తీసుకుంటే మేలు జరుగుతుంది. గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ కోడిగుడ్లను పచ్చిగా తినకూడదు. అలాంటి గుడ్లలో సాల్మొనెల్లా బ్యాక్టీరియా అధికంగా ఉంటుంది. ఇది తల్లికి, శిశువుకు ఇన్‌ఫెక్షన్లను కలిగించే ప్రమాదం ఉంటుంది. కనుక పచ్చి గుడ్లను తినకూడదు. బాగా ఉడకబెట్టిన గుడ్లను తింటే మేలు జరుగుతుంది. ఇవి అనేక పోషకాలను అందిస్తాయి. గర్భం దాల్చిన మహిళలు టీ, కాఫీలను అధికంగా తాగకూడదు. వీటిల్లో ఉండే కెఫీన్ ఆరోగ్యానికి హాని చేస్తుంది. గర్భస్థ శిశువు ఆరోగ్యంపై కెఫీన్ దుష్ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక టీ, కాఫీలను అతిగా సేవించకూడదు.

**మొలకలు..**

గర్భిణీలు మొలకెత్తిన గింజలను తినవచ్చు. కానీ నేరుగా తినకూడదు. మొలకల్లో సాల్మొనెల్లా బ్యాక్టీరియా ఉంటుంది. కనుక వాటిని శుభ్రంగా కడిగి పెనంపై కాస్త వేయించి తింటే మేలు జరుగుతుంది. మొలకలకు కాస్త నెయ్యి కలిపి తింటే ఇంకా ఎంతో ఉపయోగం ఉంటుంది. గర్భిణీలు పాలను తాగే విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. పాలను బాగా మరిగించి తాగాల్సి ఉంటుంది. లేదంటే సరిగ్గా జీర్ణం కావు. పాలను తాగితే అందులో చక్కెర కలపకుండా తాగాలి. అవసరం అనుకుంటే డాక్టర్ సూచన మేరకు అందులో కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఇక ప్యాకెట్లలో అమ్మే పండ్ల రసాలను సైతం గర్భిణీలు తాగకూడదు. వీటిల్లో ఉండే రసాయనాలు బిడ్డ ఆరోగ్యపై ప్రభావం చూపిస్తాయి. కనుక పండ్ల రసాలను సేవిస్తే ఇంట్లోనే సహజసిద్ధంగా తయారు చేసి తాగాలి. ప్యాకెట్లలో ఉండేవి తాగకూడదు. ఇక గర్భిణీలు మద్యాన్ని ఎట్టి పరిస్థితిలోనూ సేవించకూడదు. ఇది బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అలాగే కూరగాయలను బాగా కడిగి వండిన తరువాతే తినాలి. జంక్ ఫుడ్‌ను పూర్తిగా మానేయాలి. ఇలా ఆహారం విషయంలో గర్భిణీలు జాగ్రత్తలు పాటిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది. పుట్టుక లోపాలు లేకుండా జన్మిస్తారు.

## అమెరికాలో పెరిగిన ధరలు.. సుంకాలు తొలగించిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలు దేశాలపై సుంకాలు విధించి దారికి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. కానీ ఆ ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ట్రంప్ సుంకాల కారణంగా అమెరికాలో పలు వస్తువుల ధరలు పెరిగిపోయాయి. వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో ఒత్తిడికి తలొగ్గిన ట్రంప్.. ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇటీవల ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగలడం కూడా ట్రంప్ దిగి రావడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. ఎట్టకేలకు దిగొచ్చిన ట్రంప్. గొడ్డు మాంసం, కాఫీ, అరటి పండ్లు, నారింజ, పండ్ల రసం లాంటి పలు ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. పలు దేశాలపై భారీగా సుంకాలు విధించినప్పటికీ ఆ ప్రభావం వినియోగదారులపై పడదని ఇంతకాలం ట్రంప్ చెబుతూ వచ్చారు. కానీ గొడ్డు మాంసం ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడంతో వినియోగదారుల్లో ఆందోళన మొదలైంది. ఎన్నికల్లో తమ ప్రతాపం చూపించారు. అమెరికాకు బ్రెజిల్ నుంచి భారీగా గొడ్డు మాంసం ఎగుమతి అవుతుంది. బ్రెజిల్‌పై కూడా ట్రంప్ భారీ సుంకాలు విధించారు. దాంతో గొడ్డు మాంసం ధర భారీగా పెరిగిపోయింది. వినియోగదారుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో ట్రంప్ దిగొచ్చారు. గొడ్డు మాంసంతోపాటు పలు ఆహార ఉత్పత్తులు, ఎరువులపై సుంకాలను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# పత్తి రైతు మెడకు సీసీఐ కొత్త ఉరి



రైతును రాజును చేస్తామని, అన్నదాతల వల్లనే దేశం సుభిక్షంగా ఉందని మన దేశంలో పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. కానీ,వాస్తవికంగా రైతుల సంక్షేమం విషయానికి వచ్చేటప్పటికి పాలకులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. రైతులకు మేలు కలిగించే పథకాలను, ఆలోచనలను అమలు చేయడానికి ఏండ్లకేండ్లు కాలయాపన చేసే ప్రభుత్వాలు.. ఆంక్షలు, కొర్రీల విషయంలో మాత్రం క్షణకాలంపాటు కూడా ఆలోచించడం లేదు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఇటీవల తీసుకువచ్చిన కొత్త నిబంధనలే అందుకు తాజా నిదర్శనం. పత్తి కొనుగోళ్ల విషయంలో నూతన నిబంధనలు తీసుకురావడానికి సీసీఐ చెప్పిన కారణం అత్యంత హాస్యాస్పదంగా, అసహ్యంగా నూ తోస్తున్నది. పత్తి కొనుగోళ్లలో జిన్నింగ్ మిల్లు లు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాయని, వాటిని అరికట్టడానికే నూతన నియమాలు, నిబంధనలను తీసుకొచ్చినట్టు సీసీఐ చెప్తున్నది. తప్పొకరు చేస్తే శిక్ష మరొకరికి వేసినట్టుగా ఉన్నది సీసీఐ తీరు. మన దేశంలో పత్తి కొనుగోళ్లు, పత్తికి మద్దతు ధర కల్పించడం, ధరల స్థిరత్వం, పత్తి పరిశ్రమలను బలోపేతం చేయడం కోసం 1970లలో భారత ప్రభుత్వం సీసీఐని ఏర్పాటు చేసింది. రైతులకు మేలు చేయడానికే దీన్ని స్థాపించారని అందరూ భావిస్తారు. కానీ, వాస్తవానికి ఆ సంస్థ ఎన్నడూ రైతులకు లాభం చేకూర్చే పనికి నిజాయితీగా పూనుకోలేదు. తద్విరుద్ధంగా రైతులకు నష్టాలు చేసే ప్రతిపాదనలనే ఎక్కువసార్లు ప్రవేశపెట్టి రైతుల నడ్డి విరగ్గొడుతున్నది. ప్రభుత్వాలు తప్పించుకోవడానికి, తమపై నిందరాకుండా చూసుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ఓ అధికార దళారి వ్యవస్థనే ఈ సంస్థ.

జూలైలో 2025-26 (అక్టోబర్ %-% సెప్టెంబర్) సీజన్ కోసం పత్తి పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని ఇటీవల సీసీఐ ప్రకటించింది. వివిధ రకాలుగా పత్తి నాణ్యతను వర్గీకరించి మద్దతు ధరలను నిర్ణయించింది. దీంట్లో ప్రధానంగా మీడియం స్టాప్ కాటన్‌కు క్వింటాలుకు రూ.7,710, లాంగ్ స్టాప్ కాటన్‌కు రూ.8,110 మద్దతు ధరను ప్రకటించింది. అయితే, గతంలో ఒక ఎకరాకు 12 క్వింటాల కంటే ఎక్కువ పత్తిని కొనుగోలు చేయలేమని చెప్పిన సీసీఐ.. ఇప్పుడు తీరా మార్కెట్లకు పత్తి చేరుకుంటున్న సమయంలో ఏకంగా ఎకరాకు ఏడు క్వింటాళ్లకు మించి పత్తి కొనుగోలు చేయబోమని కొత్త నిబంధనను తీసుకువచ్చింది. ఇదేమిటని ప్రశ్నిస్తే.. జిన్నింగ్ మిల్లుల అవినీతి కథ చెప్తూ రైతుల మెడకు ఉరితాళ్లు పేనుతున్నది. అంతేకాదు, పత్తిలో 8 లేదా అంతకంటే తక్కువ శాతం తేమ ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని అంటున్నది. లేదంటే తక్కువ ధర వస్తుందని సెలవిచ్చింది. ఈ నిబంధనలను సమర్థించుకోడానికి సీసీఐ కొత్త పాట పాడుతున్నది. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం.. రైతుల దగ్గర మిల్లర్లు తక్కువ ధరకు పత్తి కొని, సీసీఐకి ఎక్కువ ధరకు అమ్మి లాభాలు గడిస్తున్నాయని సాకులు చెప్తున్నది. సగటున ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వస్తుందని, అందుకే ఆ పరిమితి పెట్టామని అంటున్నది. నిజానికి ఒక ఎకరాకు సగటున 8-12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. కరువు ప్రభావిత లేదా అధిక వరద ప్రభావిత ప్రాంతాల్లో 6-8 క్వింటాళ్ల సగటు దిగుబడి వస్తుందనేది రైతులు, వ్యవసాయ నిపుణుల మాట. నిజానికి సీసీఐ చెప్పిందే నిజమనుకుంటే, నిన్నమొన్నటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేస్తామని ఎట్లా చెప్పింది? జిన్నింగ్ మిల్లులను కట్టడి చేయడానికి కాదు, రైతులను ముంచడానికే ఈ నిబంధనలు తెచ్చినట్టు తెలుస్తూనే ఉన్నది. జిన్నింగ్ మిల్లుల వద్ద అవినీతి, అక్రమాలు జరగకుండా పర్యవేక్షించడం సీసీఐకి పెద్ద కష్టమేమీ కాదు. ప్రభుత్వం తలుచుకుంటే రైతులు తమ ఉత్పత్తులను అమ్మిన ప్రతీచోట మద్దతు ధర పొందేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చు. జిన్నింగ్ మిల్లులు, దళారుల వల్ల అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనుకుంటే నేరుగా అవి కొనకుండా అడ్డుకోవాలి. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను (ఐకేపీ) ఏర్పాటు చేసినట్టు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా రైతులకు లాభం జరుగుతుంది. అవినీతి కూడా కట్టడవుతుంది. ఇవన్నీ చేయడం చేతకాక, రైతులకు మంచి చేయడం ఇష్టం లేక సీసీఐ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నది. ఇంకొక కొత్త సమస్యను రైతుల మెడకు కట్టింది సీసీఐ. అది 'కపాస్ కిసాన్' యాప్. ఈ యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్నవారే పత్తి అమ్ముకోగలరు. అది కూడా రైతులు ఏ రోజు అమ్ముకోవాలని ముందుగా చెప్తే, ఆ రోజే పత్తి కొంటారు. కానీ రైతు లు తమ వీలును బట్టి తీసుకుపోతే కొనరనే కొర్రీ రైతులకు ఏ విధంగా లాభదాయకమో సీసీఐ సమాధానం చెప్పాలి? అకాల వర్షాలతో నిండా రైతులను ముంచే వాతావరణం కలిగిన ఈ దేశంలో చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం చేయడమంటే సాహసమే కాదు, ప్రాణాలను పణంగా పెట్టడం కూడా. అటువంటిది రైతులు తాము అనుకున్న రోజు పత్తిని అమ్ముకునే అవకాశం కూడా లేకపోవడం శోచనీయం. ఆ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న రోజునే పత్తి కొంటామని సీసీఐ అంటున్నది. ఒకవేళ స్లాట్ బుక్ చేసుకున్న రోజున హఠాత్తుగా వర్షం పడితే ఎటుపోవాలి? నూటికి 90 శాతం నిరక్షరాస్యులైన రైతులు యాప్ ద్వారానే తమ ఉత్పత్తులను అమ్మాలంటే ఎట్లా సాధ్యమవుతుంది?

అయితే, ఇందులో అత్యంత అన్యాయానికి గురవుతున్నది కౌలు రైతులే. వ్యవసాయదారుల్లో నూటికి 50 శాతం ఉన్న వీరిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కౌలు రైతులు వారి పంటలను ఎట్లా అమ్ముకోవాలి? భూ యజమాని దయాదాక్షిణ్యాలపై ఆధారపడే వీరికి మద్దతు ధర కూడా అందట్లేదు. నకిలీ విత్తనాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కల్తీ పురుగుమందుల వల్ల దిగుబడి రాక అప్పుల్లో కూరుకుపోతున్నా సదరు కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు. మేలైన పత్తి విత్తనం గురించి రైతులకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవు. ఎలాంటి విధానాలు అవలంబిస్తే అధిక దిగుబడి వస్తుందన్న శిక్షణ ఇవ్వడం లేదు. కానీ, తాము చెప్పిన ప్రమాణాలతో లేకుంటే పత్తి కొనుగోలు చెయ్యబోమని, మద్దతు ధరలు ఇవ్వబోమని నిబంధనలు మాత్రం తీసుకొస్తున్నది. దేశంలోని వాతావరణ పరిస్థితులు పాలకులకు పట్టవు. వాతావరణం వల్ల దెబ్బతిన్న పంటలు, రైతుల కష్టాలు వారికి కనపడవు. కానీ, మేలైన పతి కే మద్దతు ధర ఇస్తామంటారు. అసలు సీసీఐ ఉన్న ది రైతుల కోసమా లేకా దళారీల కోసమా, కార్పొరే ట్ శక్తుల కోసమా? సమాధానం చెప్పాలి. ఇటీవల తెలంగాణలో అకాల వర్షాల కారణంగా వేల ఎకరాల్లో పత్తి ఆగమైంది. ఇలాంటి పరిస్థితుల్లో 8 శాతం తేమ ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తామంటే ఎలా? ఇప్పుడు ఆ పత్తి రైతులంతా విధిలేక అగ్గువసగ్గువకు దళారీలకు అమ్ముకోక తప్పని పరిస్థితి కల్పించింది ఈ సీసీఐ కాదా? సీసీఐని ముందుపెట్టి పత్తి రైతులతో ప్రభుత్వాలు ఆడుతున్న నాటకమే ఇదంతా. పెద్ద పెద్ద కాటన్ పరిశ్రమలకు లాభాలు చేకూర్చేందుకు చేస్తున్న ఉపాయాలే ఇవి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిజానికి పత్తి పరిశ్రమను బలోపేతం చేయడానికే ఉద్దేశించినదైతే, అది ముందుగా బలోపేతం చేయాల్సింది పత్తి రైతులను. అందుకు నిత్యం నూతనంగా వస్తున్న మార్పులను రైతులకు వివరించాలి. వాతావరణ మార్పులను తట్టుకునే విత్తనాలు ఏవో ప్రచారం చేయాలి. ప్రకృతి ప్రకోపించినప్పుడు తేమ తదితర విషయాలను పక్కనపెట్టి కొనుగోళ్లు చేయాలి. తద్వారా రైతు నష్టాలపాలు కాకుండా చూడాలి. రైతుకి స్థిరంగా మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే పత్తి పరిశ్రమను బలోపేతం చేసినట్టు అవుతుంది.

ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఏమీ ఎరుగనట్టు గమ్మునుండటం విషాదకరం. కార్పొరేట్ కంపెనీలకు నష్టాలు వచ్చాయని, కట్టలేని స్థితిలో ఉన్నాయని ఎంతో ఉదారంగా రూ.వేల కోట్ల రుణాలను రైటాఫ్ చేసే ప్రభుత్వం రైతుల కష్టాల గురించి ఇసుమంతైనా పట్టించుకోకపోవడం పక్షపాత ధోరణికి నిలువుటద్దం. దీన్నిబట్టి పాలకులు పనిచేస్తున్నది ఎవరికోసమో తేటతెల్లమవుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని పత్తి రైతుల మెడలపై పెట్టిన నూతన రూల్స్ కత్తిని తొలగించాలి. ఇందుకు సమాజం మొత్తం ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. లేకుంటే తమ అనుయాయుల కోసం ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు తమ ఇష్టానుసారం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటూనే ఉంటాయి. సామాన్యుల నెత్తి మీద మోయలేని భారం పడుతూనే ఉంటుంది. పేదలు పరోక్షంగా ధరాఘాతానికి బలవుతూనే ఉంటారు. (వ్యాసకర్త: ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ, మానవ హక్కుల వేదిక)

# ఉద్యమ వేదిక.. చైతన్య దీపిక

1893 నుంచి 1945 మధ్య అర్ధ శతాబ్దానికి పైగా సికింద్రాబాద్‌లోని మహబూబ్ కాలేజ్ తెలంగాణ ప్రజల చైతన్య వేదికగా నిలిచింది. 1862లో ఏర్పాటైన ఈ హైస్కూల్/ కాలేజ్ ప్రాంగణంలోనే జాతీయ స్థాయి సంస్కరణవాదులు, ఉద్యమకారులు,




ఉద్యమ సంస్థల నాయకులు తమ కార్యకలాపాలను ప్రారంభించి, కొనసాగించారు. 1893 ఫిబ్రవరి 13న మహబూబ్ కాలేజీలో స్వామి వివేకానంద జరిపిన మహాసభ, చేసిన ప్రసంగం (మై మిషన్ టు ది వెస్ట్) ఇటు తెలంగాణలోనూ, అటు ఆయన జీవితంలోనూ చేసిన మొదటి చైతన్యపూరిత ప్రసంగం. అంతకుముందు చెన్నపట్నం (చెన్నై) నుంచి రైలులో వస్తూ దారి పొడువునా తెలుగు ప్రజలకు ఆయన దర్శనమిస్తూ వచ్చారు. 1893 ఫిబ్రవరి 9న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జంట నగరవాసులకు కనువిందు చేశారు. రైల్వేస్టేషన్లలో ఆయనకు సుమారు 500 మంది స్వాగతం పలకడం అప్పట్లో అపూర్వ సంఘటన. అలనాటి పురప్రసిద్ధులు రాజా శ్రీనివాసరావు బహదూర్, మహారాజు రంగనాథ బహదూర్, పండిత రతన్‌లాల్, నవాబ్ ఇమామ్‌సింగ్ బహదూర్ మొదలగువారు రైల్వే ప్లాట్‌ఫారం మీద స్వామికి ప్రణమిల్లారు. వివేకానందుడు బసచేసిన అతిథిగృహానికి జనప్రవాహం వెల్లువెత్తింది. ఫిబ్రవరి 17 వరకు సికింద్రాబాద్‌లో స్వామి ఉన్నారు. గోలకొండకు విచ్చేసి వివిధ ప్రాంతాలను ఆయన తిలకించారు. అప్పటి నిజాం మహబూబ్ అలీఖాన్ ప్రాసాదంలో రెండు గంటలు ప్రసంగించారు. హిందుత్వం భారత జాతీయ మౌలికతత్వమని, సనాతన సత్యమని వివరించారు. ఆ తర్వాతనే అమెరికా (చికాగో)లో సర్వమత సమ్మేళనంలో వివేకానంద పాల్గొనడం, ఆయన ఉపన్యాసం విని పూర్తిగా వివశులైన అన్ని దేశాల నాయకులు తబ్బిబ్బులైపోయి దీర్ఘ కరతాళ ధ్వనులతో స్వామిజీకి జేజేలు పలికారట. భారత కోకిల, హైదరాబాద్ ముద్దుల కోడలు సరోజినీ నాయుడు విచ్చేసిన సందర్భంలో మహబూబ్ కాలేజీలో ఆమె ఉపన్యాస సభ జరిగింది. 1938లో అంతర్యుద్ధంలో గాయపడినవారికి సేవలందించడానికి బొంబాయి నుంచి చైనాకు వెళ్లిన డాక్టర్ కోట్నీస్ దురదృష్టవశాత్తు వాతావరణ ప్రతికూలతల కారణంగా ప్రాణాలు విడిచారు. 1942లో మహబూబ్ కాలేజీలోనే ఆయన సంస్మరణ సభ జరిగింది. చైనా ఉద్యమ నాయకుడు చాంగ్ కై షేక్ ప్రతినిధిగా మరో ముఖ్య నాయకుడొకరు ఇక్కడికి వచ్చి నివాళులర్పించారు. అంతేకాదు, భారత వైద్య బృందం అందించిన సేవలను కొనియాడారు. 1942 ఆగస్టులో 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని మహాత్మాగాంధీ ప్రారంభించారు. మహాత్ముడి పిలుపుతో ఆగస్టు 9న జంట నగరాల్లో సత్యాగ్రహాలు మొదలయ్యాయి. మొట్టమొదటి బృందంలో వట్టికోట ఆళ్వారుస్వామి, గోపిశెట్టి రాజేశ్వరరావు, నాగం బాబురావు, జంగయ్య, శ్రీకృష్ణ దూబే, కంకర్ల పెంటయ్య, బొలుసాని శ్రీధర్, సినిమా రాజయ్య, ముత్యాల వేంకటేశం సహా 142 మంది యువకులు ఇందులో పాల్గొని చిరునవ్వుతో జైలుకు వెళ్లారు. ఈ ఉద్యమంలో మహబూబ్ కాలేజీ విద్యార్థులు విజృంభించిన తీరును అందరూ ప్రశంసించారు. ప్రిన్సిపాల్ హనుమంతరావు పోలీసులను కాలేజీ ఆవరణలోకి అనుమతించలేదు. దాంతో విద్యార్థులు బయటికి రాగానే పోలీసులు కసితో చితకబాదారు. అవి రెండవ ప్రపంచయుద్ధం జరుగుతున్న రోజులు కావడంతో యుద్ధ విమానాల దాడి నుంచి రక్షణ కోసం రోడ్లపై గోతులను తవ్వారు. వాటిలో పడేసి విద్యార్థులను పోలీసులు హింసించారు. అయినా వెరవని విద్యార్థులు పోలీసులను గుంతల్లోకి నెట్టి వారిని పరాభవించారు. కొన్ని వారాలపాటు ఈ ఉద్యమం మహోధృతంగా నడిచింది. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థుల నుంచి నాలుగు అణాల చొప్పున అపరాధ రుసుము వసూలు చేశారు. రుసుము చెల్లించని విద్యార్థులు బహిష్కరణకు గురయ్యారు. వారి తల్లిదండ్రులకు హెచ్చరికలు పంపించారు. ఈ విధంగా చాలామంది చదువుల్లో వెనకబడిపోయారు. ఎస్.ఆర్.వేంకటేశం, బాబురావు, ఎం.రామ య్య, వి.విశ్వనాథశాస్త్రి, జి.రాజేశ్వరరావు, పి.భాస్కరమూర్తి, సోమ వేంకటేశం, ఎస్.బాలరాం మున్నగువారు ఉద్యమం నడిపినవారిలో ప్రముఖులు. ఈ ఉద్యమాల పర్యవసానంగా 1943లో సికింద్రాబాద్ విద్యార్థి సం ఘం ఏర్పడింది. 1943లో మహబూబ్ కాలేజీలో కోలాహలంగా జరిగిన ఆంధ్ర సారస్వత మహాసభలలో 'నాజర్' చెప్పిన బుర్రకథలు జనాలను ఉర్రూతలూగించాయి. కామ్రేడ్ వట్టికొండ నాగేశ్వరరావు బృందం కూడా కందుకూరి వీరేశలింగం జీవిత చరిత్రను బుర్రకథగా చెప్పింది. హిందూ కాలేజీ అధ్యాపకులు, ప్రముఖ గ్రాంథిక భాషావాది జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి ప్రధానోపన్యాసం చేశారు. ఈ సాహిత్య మహాసభలలో ఆటవెలది దత్తాత్రేయశర్మ పంతులు ప్రోత్సాహంతో పాల్గొన్న విద్యార్థులు క్రమంగా బస్తీల్లో యువజన సంఘాలు నెలకొల్పి, అనేక సామాజిక సేవా కార్యకలాపాలు చేపట్టారు. పర్యవసానంగా జంట నగరాల్లో పలు యువజన సంఘాలు, వ్యాయామశాలలు, గ్రంథాలయాలు, భజన మండళ్లు వెలిశాయి. నాటి హైదరాబాద్ రాష్ట్ర విముక్తి ఉద్యమంలో పాలుపంచుకున్నాయి. ఆఫ్రికా ఖండంలో స్వాతంత్ర్య పోరాటం చేస్తున్న కెన్యా నాయకులు 1945లో మహబూబ్ కాలేజీలో జరిగిన సంఘీభావ సభలో పాల్గొన్నారు. ఆఫ్రికాను పాలిస్తున్న యూరోపియన్ ప్రభుత్వాలు ప్రజలను ఏ విధంగా హింసిస్తున్నాయో, లైంగికదాడులకు పాల్పడుతున్నాయో, అవమానాలకు గురిచేస్తున్నయో, ఆ దౌర్జన్యాల పట్ల అక్కడి ప్రజలు తిరగబడి ఏ విధంగా పోరాటం చేశారో ఆయన వివరించారు. అంతేకాదు, తాము కూడా మహాత్మాగాంధీని ఆదర్శంగా భావించి ఆయన సిద్ధాంతాల ప్రకారమే స్వాతంత్ర్య సమరం సాగిస్తున్నట్లు చెప్పారు. ఇలా మహబూబ్ కాలేజీ ఎన్నో సంస్కరణలు, చైతన్యాలు, సాహిత్య కార్యక్రమాలు, జాతీయ, అంతర్జాతీయ స్పృహలు, ఉద్యమ కార్యక్రమాల ఆరంభ వికాసాలకు వేదికైందని 'అలనాటి సికింద్రాబాద్ నగర జీవనం ఉద్యమాల చరిత్ర' వేదాంతం విశ్వనాథశాస్త్రి తెలిపారు.

# ఇరాన్ అమెరికా మధ్య సీజ్‌ఫైర్! ఎల్పిజిపై కేంద్రం కీలక నిర్ణయం!



అమెరికా-ఇరాన్ ఘర్షణ కారణంగా ఏర్పడిన ఎల్పిజి కొరతను అధిగమించడానికి, కేంద్రం పారిశ్రామిక రంగానికి కొత్త సరఫరా విధానాన్ని ప్రకటించింది. PNG మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసే రాష్ట్రాలకు అదనపు 10 శాతం ఎల్పిజి కేటాయింపు ఉంటుంది. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి. అమెరికా ఇరాన్ మధ్య సుమారు 39 రోజుల పాటు కొనసాగిన ఘర్షణ ముగిసిన నేపథ్యంలో భారత ప్రభుత్వం ఎల్పిజి సరఫరా విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. యుద్ధ సమయంలో హోర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా ప్రపంచ ఇంధన సరఫరా దెబ్బతినగా, భారత్‌లో కూడా ఎల్పిజి కొరత ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, కేంద్రం పారిశ్రామిక రంగానికి ఎల్పిజి సరఫరా కోసం కొత్త ఫార్ములాను అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే గృహేతర (నాన్-డొమెస్టిక్) ఎల్పిజిలో రాష్ట్రాలకు కేటాయించిన 70 శాతం కోటాకు అదనంగా మరో 10 శాతం కేటాయింపు ఇవ్వనుంది. అయితే ఈ అదనపు కోటా, పైప్డ్ నేచురల్ గ్యాస్ (PNG) మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసే రాష్ట్రాలకే లభిస్తుంది. ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, స్టీల్, పాలిమర్స్, వ్యవసాయం, ప్యాకేజింగ్, పెయింట్స్, గ్లాస్, సిరామిక్స్ వంటి అనేక రంగాలకు బల్క్ ఎల్పిజి సరఫరా చేయాలని నిర్ణయించారు. ఈ పరిశ్రమలు 2026 మార్చి నాటికి తమ అవసరాల్లో కనీసం 70 శాతం ఎల్పిజి పొందేలా లక్ష్యంగా పెట్టుకున్నారు. రోజుకు 0.2 ఎమీ పరిమితితో ఎల్పిజి సరఫరా ఉంటుంది. సహజ వాయువుకు మారడం సాధ్యం కాని పరిశ్రమలకు మొదట ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఇందుకోసం ఆయా యూనిట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (OMCs) వద్ద నమోదు చేసుకోవాలి. అలాగే, సాధ్యమైన చోట ౖాచీ+ కనెక్షన్ కోసం దరఖాస్తు చేయడం తప్పనిసరి. కేంద్రం, నేచ్యురల్ గ్యాస్ అండ్ పెట్రోలియం ప్రొడక్ట్స్ సప్లై ఆర్డర్ అమలు పై రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. అదనపు 10 శాతం కోటాను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అలాగే కంప్రెస్డ్ బయోగ్యాస్ (జదీ+) విధానాలను త్వరగా అమలు చేయాలని సూచించింది. యుద్ధానంతర ఇంధన ఒత్తిడిని తగ్గించేందుకు కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం, పరిశ్రమలకు తక్షణ ఉపశమనం కల్పించడమే కాకుండా, భవిష్యత్తులో గ్యాస్ వినియోగాన్ని సమతుల్యం చేసే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు.

## ఇరాన్ ఒక ఆర్థిక శక్తిగా మారనుందా
## యుద్ధం, సీజ్‌ఫైర్‌తో ఎలాంటి లాభం పొందిందంటే?



అమెరికా ఇరాన్ కాల్పుల విరమణ తరువాత, హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ నియంత్రణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తోంది. ముడిచమురు రవాణాకు కీలకమైన ఈ మార్గంలో ఇరాన్ టోల్ విధించడంతో అంతర్జాతీయ షిప్పింగ్, చమురు ధరలు పెరుగుతాయి. భారత్ వంటి దేశాలపై ద్రవ్యోల్బణ ప్రభావం పడి, ప్రపంచ వాణిజ్యానికి కొత్త రిస్క్ ఏర్పడుతుంది. అమెరికా ఇరాన్ మధ్య 39 రోజుల పాటు కొనసాగిన ఘర్షణకు కాల్పుల విరమణతో ముగింపు వచ్చినప్పటికీ, దాని ఆర్థిక ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి పై ఇరాన్ సాధించిన కొత్త ప్రభావం, అంతర్జాతీయ వాణిజ్య సమీకరణాలను మారుస్తోంది. ప్రపంచ ముడి చమురులో దాదాపు 20 శాతం ఈ జలసంధి గుండా రవాణా అవుతుంది. యుద్ధ సమయంలో ఇరాన్ ఈ మార్గాన్ని అడ్డుకోవడంతో చమురు ధరలు భారీగా పెరిగి, సరఫరా గొలుసులు దెబ్బతిన్నాయి. ఈ ఒత్తిడి కారణంగా అమెరికా, ఇతర దేశాలు చర్చలకు ముందుకొచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కాల్పుల విరమణ ఒప్పందం తరువాత, ఈ మార్గం గుండా వెళ్లే నౌకలపై టోల్ విధించే అవకాశాన్ని ఇరాన్ ప్రస్తావించడం కీలక పరిణామంగా మారింది. ఇది సాధారణ సముద్ర మార్గాన్ని ఒక ఆదాయ వనరుగా మార్చే ప్రయత్నంగా భావిస్తున్నారు. సరుకు పరిమాణం, స్వభావం ఆధారంగా రుసుములు నిర్ణయించే విధానం అమల్లోకి వస్తే, ఇది అంతర్జాతీయ రవాణా ఖర్చులను పెంచే ప్రమాదం ఉంది. ఈ పరిణామం ప్రభావం కేవలం షిప్పింగ్ కంపెనీలకే పరిమితం కాకుండా, గ్లోబల్ మార్కెట్లపై పడే అవకాశం ఉంది. ముఖ్యంగా భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలపై ఒత్తిడి పెరిగి, ద్రవ్యోల్బణం అధికమయ్యే అవకాశముంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందాన్ని దౌత్య విజయం గా పేర్కొనగా, ఇరాన్ దీన్ని దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహంగా మలుచుకున్నట్లు కనిపిస్తోంది. యుద్ధంలో మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నప్పటికీ, భవిష్యత్తులో స్థిరమైన ఆదాయ వనరును సృష్టించుకోవడంలో ఇరాన్ ముందంజ వేసింది. ఈ కాల్పుల విరమణ తక్షణ ఉపశమనం ఇచ్చినప్పటికీ, హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పెరిగిన నియంత్రణ ప్రపంచ వాణిజ్యానికి కొత్త రిస్క్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఖర్చుగా కాదు సామాజిక బాధ్యతగా చూడండి..
## సీఎస్ఆర్ నిధుల వినియోగంపై సీఎం కీలక సూచన!



సమాజ అభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం (ఏప్రిల్ 08) సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేట్ కంపెనీలకు సీఎం రేవంత్ కీలక సూచనలు చేశారు. సమాజ అభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం (ఏప్రిల్ 08) సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేట్ కంపెనీలకు సీఎం రేవంత్ కీలక సూచనలు చేశారు. కార్పొరేట్ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కంపెనీలు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన వారు తీర్చిదిద్దాలన్నారు. భవిష్యత్ అవకాశాలు అందిపుచ్చుకునేలా తెలంగాణ విద్య?ర్థులను తయారు చేయాలని సీఎం రేవంత్త రెడ్డి అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ మహానగరంలోనే 44 శాతం ఉన్నారని, వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. వివిధ కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. సీఎస్ఆర్ నిధుల వినియోగం కోసం ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకుని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణకు సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. వారిని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఎవరూ తమను సంప్రదించలేదని అయా కంపెనీల ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు పలు కంపెనీలు ఆసక్తి చూపాయి.

## మీరు వెండిని కొనుగోలు చేస్తున్నారా?
## తప్పకుండా గుర్తించుకోవాల్సిన విషయాలు ఇవే!



ప్రస్తుత ధర అంతర్జాతీయ మార్కెట్ ఆధారంగా వెండి ధరలు రోజూ మారుతుంటాయి. కొనే ముందు ఆ రోజు ధరను తప్పక సరిచూసుకోండి. ప్రస్తుతం దేశీయంగా వెండి ధరలు భారీ స్థాయిలో దిగి వస్తున్నాయి. గతంలో గరిష్టంగా కిలో వెండి ధర.. వెండిని (Silver) కొనుగోలు చేయడం అనేది కేవలం అలంకరణ కోసమే కాదు, ఒక మంచి పెట్టుబడి మార్గంగా కూడా చాలా మంది భావిస్తారు. అయితే, వెండి కొనే ముందు కొన్ని కీలక విషయాలను గమనించకపోతే నష్టపోయే ప్రమాదం ఉంది. మీరు వెండి వస్తువులు లేదా పెట్టుబడి కోసం వెండిని కొనాలనుకుంటే, ఈ క్రింది విషయాలను తప్పకుండా గుర్తుంచుకోండి: ప్రస్తుత ధర అంతర్జాతీయ మార్కెట్ ఆధారంగా వెండి ధరలు రోజూ మారుతుంటాయి. కొనే ముందు ఆ రోజు ధరను తప్పక సరిచూసుకోండి. ప్రస్తుతం దేశీయంగా వెండి ధరలు భారీ స్థాయిలో దిగి వస్తున్నాయి. గతంలో గరిష్టంగా కిలో వెండి ధర రూ.4 లక్షల వరకు వెళ్లగా ప్రస్తుతం రూ.2.60,000 వద్ద ట్రేడవుతోంది. అంటే గతంలో పోలిస్తే భారీ స్థాయిలోనే దిగి వచ్చింది. ఒక నెల రోజుల కిందటి ధరతో పోలిస్తే సుమారు రూ.50,000 వరకు దిగి వచ్చింది.

**వెండి కొనే ముందు గుర్తుంచుకోవాల్సిన విషయాలు:**

**మేకింగ్ ఛార్జీలు:** ఆభరణాలు లేదా పాత్రలు కొనేటప్పుడు జ్యువెలర్లు మేకింగ్ ఛార్జీలు వసూలు చేస్తారు. వీటి గురించి ముందే అడిగి తెలుసుకోవడం మంచిది. నమ్మకమైన విక్రేతలు: వెండి స్వచ్ఛత విషయంలో మోసపోకుండా ఉండాలంటే పేరున్న డీలర్లు లేదా జ్యువెలరీ షాపుల్లోనే కొనాలి. దీనివల్ల రీసేల్ (తిరిగి అమ్మేటప్పుడు) వాల్యూ బాగుంటుంది.

**సర్టిఫికేషన్**: మీరు కొనే వెండి బిస్కెట్లు లేదా ఆభరణాల స్వచ్ఛతను తెలిపే సర్టిఫికేట్ లేదా హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా ఉండాలి.

**బరువు తనిఖీ:** వెండిని కొనే ముందు, కొన్న తర్వాత ఎలక్ట్రానిక్ వెయిట్ మెషిన్‌పై బరువును చెక్ చేయండి. ఆభరణాలలో అమర్చిన రత్నాలు లేదా పూసల బరువును వెండి బరువు నుండి మినహాయించారో లేదో గమనించండి. మీరు కేవలం వెండి బరువుకు మాత్రమే డబ్బు చెల్లించాలి.

**ప్యూర్ సిల్వర్ vs స్టెర్లింగ్ సిల్వర్ (తేడాలు):** ప్యూర్ సిల్వర్ (Fine Silver): ఇది 99.9% స్వచ్ఛమైనది. ఇది చాలా మెత్తగా ఉంటుంది. అందుకే దీనితో ఆభరణాలు చేయడం కష్టం. సాధారణంగా నాణేలు, బిస్కెట్ల రూపంలో ఇది లభిస్తుంది.

# కేవలం వడ్డీతోనే రూ. 4.40 లక్షల లాభం..
# రోజుకు రూ. 300 పొదుపుతో రూ. 15 లక్షల ఫండ్!

దీవర్ ూఎష్ట్రవఎవ: ప్రతి వ్యక్తి తాను కష్టపడి సంపాదించిన డబ్బులో కొంత మొత్తాన్ని భవిష్యత్తు కోసం పొదుపు చేస్తాడు. అయితే, ఈ ద్రవ్యోల్బణ కాలంలో కేవలం డబ్బు ఆదా చేయడం మాత్రమే సరిపోదు. దానిని సరైన, సురక్షితమైన చోట పెట్టుబడి పెట్టడం కూడా అంతే.. సామాన్యుల పొదుపు కోసం పోస్ట్ ఆఫీస్ అందిస్తున్న పథకాలు ఎప్పుడూ భరోసానిస్తాయి. ప్రభుత్వ గ్యారెంటీ ఉండటంతో ఇందులో రిస్క్ సున్నా, లాభం మాత్రం ధీమాగా ఉంటుంది. అలాంటి ఒక అద్భుతమైన పథకమే పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ (=ఐ). ఈ స్కీమ్ ద్వారా మీ చిన్న చిన్న పొదుపులు కొన్నేళ్లలో భారీ నిధిగా ఎలా మారుతాయో ఇప్పుడు చూద్దాం.

**స్కీమ్ ప్రధాన అంశాలు:**

తక్కువ పెట్టుబడి: ఈ ఖాతాను నెలకు కేవలం రూ. 100తో ప్రారంభించవచ్చు. 18 ఏళ్లు నిండిన ఏ భారతీయ పౌరుడైనా ఈ ఖాతాను తెరవవచ్చు.

వడ్డీ రేటు: ప్రస్తుతం ఈ పథకంపై ప్రభుత్వం 6.7 శాతం వార్షిక వడ్డీని అందిస్తోంది.

ఇవి కూడా చదవండి

18 క్యారెట్ల బంగారు ఉంగరం చేయించుకోవాలా? ఖర్చు ఎంతవుతుంది?

కేవలం రూ.2 లక్షలతో వ్యాపారం.. నెలకు రూ.50 వేల ఆదాయం..

మీ జీవితంలో ఈ 5 మంది వ్యక్తులు ఉన్నారా? అయితే విజయం మీ సొంతమే!

పెన్షనర్లకు శుభవార్త.. ఇక నెలవారీ పెన్షన్ రూ. 25,000 దాటవచ్చు..!

కాలపరిమితి: సాధారణంగా దీని మెచ్యూరిటీ కాలం 5 ఏళ్లు. అయితే, అవసరమైతే మరో 5 ఏళ్లు పొడిగించుకోవచ్చు (మొత్తం 10 ఏళ్లు).

జప్త్రఘుజూవర్ ఖీబవశ్రీ: ప్రపంచంలోనే అత్యంత చౌకైన పెట్రోల్.. లీటర్ ధర కేవలం 3 రూపాయల లోపే..!



**అత్యవసర సమయంలో సౌకర్యాలు:**

లోన్ సదుపాయం: ఖాతా తెరిచిన ఏడాది తర్వాత మీ డిపాజిట్ మొత్తంలో 50 శాతం వరకు లోన్ తీసుకోవచ్చు. దీనిపై వడ్డీ రేటు చాలా తక్కువగా (RD వడ్డీ కంటే కేవలం 2% ఎక్కువ) ఉంటుంది.

ముందస్తు విత్‌డ్రా: అత్యవసర పరిస్థితి వస్తే, 3 ఏళ్ల తర్వాత ఈ ఖాతాను క్లోజ్ చేసే వెసులుబాటు ఉంది.

నామినీ సౌకర్యం: ఒకవేళ ఖాతాదారుడు మరణిస్తే నామినీ ఆ ఖాతాను కొనసాగించవచ్చు లేదా డబ్బును విత్డ్రా చేసుకోవచ్చు.

**రూ. 15 లక్షల ఫండ్ లెక్కలు ఇలా..**

మీరు ప్రతిరోజూ రూ. 300 పొదుపు చేయగలిగితే అది నెలకు రూ. 9,000 అవుతుంది. ఈ మొత్తాన్ని పోస్ట్ ఆఫీస్ ఆర్డీలో ఇన్వెస్ట్ చేస్తే:

5 ఏళ్ల తర్వాత: మీరు జమ చేసే అసలు రూ. 5.40 లక్షలు. వడ్డీతో కలిపి సుమారు రూ. 6.4 లక్షలు అవుతుంది.

**10 ఏళ్ల తర్వాత (పొడిగిస్తే):**

మీరు జమ చేసే మొత్తం అసలు: రూ. 10,80,000

మీకు వచ్చే వడ్డీ మాత్రమే: రూ. 4,40,889

మెచ్యూరిటీ సమయానికి మీ చేతికి వచ్చే మొత్తం: రూ. 15,20,889

ప్రభుత్వ నిబంధనల ప్రకారం వడ్డీ రేట్లు త్రైమాసికానికి ఒకసారి మారవచ్చు. పెట్టుబడి పెట్టే ముందు మీ సమీప పోస్ట్ ఆఫీస్‌లో తాజా వివరాలను సరిచూసుకోండి.

# స్లీపర్ బస్సుకు క్లయిమాక్స్ ఫిక్స్..?
# ఇకపై పుష్పక విమానాల్లాంటి బస్సులు రోడ్లపై కనిపించవా..?





నిన్నటి దాకా పుష్పక విమానాల్లా దర్జాగా తిరిగిన స్లీపర్ బస్సులు.. రేపటిరోజున వాషౌట్ అయిపోతే..! అవును, సీటర్ బస్సులుగా షేపౌట్ చేసుకుంటునే స్లీపర్ బస్సులను తిరగనిస్తామని రూలింగ్ పాస్ కాబోతోంది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆ దిశగానే ఆలోచిస్తున్నాయి. మరి, భారతదేశంలో స్లీపర్ బస్సులపై సంపూర్ణ నిషేధం సాధ్యమేనా? అంటే, వైనాట్ అంటున్నారు ఎక్స్‌పర్ట్స్. రెండేరెండేళ్లలో మన రోడ్లపై స్లీపర్ బస్సు ఒక్కటైనా కనిపించదు.. అని పక్కా యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధమవుతోంది. మరి, స్లీపర్ బస్సులకు స్పీడ్ బ్రేకర్లు తప్పవా? నిన్నటిదాకా పుష్పక విమానాల్లా దర్జాగా తిరిగిన స్లీపర్ బస్సులు.. రేపటిరోజున వాషౌట్ అయిపోతే..! అవును, సీటర్ బస్సులుగా షేపౌట్ చేసుకుంటునే స్లీపర్ బస్సులను తిరగనిస్తామని రూలింగ్ పాస్ కాబోతోంది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆ దిశగానే ఆలోచిస్తున్నాయి. మరి, భారతదేశంలో స్లీపర్ బస్సులపై సంపూర్ణ నిషేధం సాధ్యమేనా? అంటే, వైనాట్ అంటున్నారు ఎక్స్‌పర్ట్స్. రెండేరెండేళ్లలో మన రోడ్లపై స్లీపర్ బస్సు ఒక్కటైనా కనిపించదు.. అని పక్కా యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధమవుతోంది. మచ్చుకైనా కనిపించని భద్రతాప్రమాణాలు, బోలెడన్ని డిజైన్ లోపాలు , బేఖాతరయ్యే నిబంధనలు.. అన్నీ కలిసి స్లీపర్ బస్సులను నిలువునా తగలెడుతున్నాయి. ప్రయాణీకుల ప్రాణాలను మంటల్లో కలిపేస్తున్నాయి. మనుషులను కళేబరాలుగా మార్చేస్తున్నాయి. కేవలం 4 నెలల గ్యాప్‌లో ఆరు యాక్సిడెంట్లు జరిగితే 145 మంది చనిపోయారంటే స్లీపర్ బస్సులు ఎంత ప్రమాదకరమో మీకు అర్థమవుతుంది. ప్యాసింజర్ బస్సులకు సంబంధించి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ అని కొన్ని ఉంటాయని తెలుసా..? మన దేశంలో ట్రావెల్ బస్సులు వాటిలో 50 శాతం కూడా పాటించడం లేదు. అత్యంత తక్కువ ఎత్తులో, పూర్తిగా వెనక్కు వాలే ఛాన్స్ లేక.. కనీసం ఆర్మ్ రెస్ట్ ఫెసిలిటీ కూడా లేకుండా ఏర్పాటు చేసిన బెర్తులు అసౌకర్యమే కాదు, మన ఆరోగ్యాల్ని కూడా తినేస్తున్నాయి. ఖర్మకాలి యాక్సిడెంట్ అయితే.. మిగిలేదేముంది? కాలి బూడిదవడమే..! స్లీపర్ బస్సుల్లో ఉండే డబుల్ బెర్త్ అయితే ఇంకా అసౌకర్యం.. ఒకరికొకరు తగలకుండా పడుకోవడం అసాధ్యం. పడుకుంటామనే గాని, అక్కడ కలత నిద్రే తప్ప సౌండ్ స్లీప్ అనేది కల్లే. పైగా, మన భారతీయ రహదారులపై కుషనింగ్ చాలా తక్కువ. బంపీనెస్ లేని రోడ్లపై ప్రయాణమంటే చచ్చేంత కుదుపులు ఖాయం. స్లీపర్ బస్సు డిజైనింగ్‌లో మెయిన్ ప్రాబ్లమ్ ఏంటంటే, బస్సు ఎత్తు. దీంతో వచ్చే గ్రావిటీ సమస్య. మలుపులు, కుదుపుల దగ్గర స్టీరింగ్ అదుపు తప్పి, ప్రమాదాలకు ఈజీగా దొరికిపోతాయి. సీటర్ బస్సులో మాగ్జిమమ్ 52 సీట్లుంటాయి. దాన్నే 48 బెర్తులతో స్లీపర్ బస్సుగా మార్చేస్తారు. అంతే బస్సు లోపల ఎంత ఇరుగ్గా ఉంటుందో దీన్ని బట్టే అర్థమవుతుంది. ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ బ్లాకైపోకుండా ఏమేం ఏర్పాట్లున్నాయి, ఫైర్ డిటెక్షన్ సిస్టమ్స్ ఉన్నాయా లేవా.. ఫైర్ రెసిస్టెంట్ మెటీరియల్‌తో తయారయ్యే బెడ్డింగ్ ఉందా.. ఇవన్నీ ఆర్టీఓ తనిఖీల్లో రెగ్యులర్‌గా చెక్ చేసే పరిస్థితే లేదు. అందుకే, ఇలా నెలకోసారైనా మంటల్లో స్లీపర్ బస్ అనే బ్రేకింగ్ న్యూస్ వినాల్సి వస్తోంది. అన్ని వైపుల నుంచీ సిఫార్సులు వెల్లువెత్తడంతో స్లీపర్ బస్సుల నిషేధం దిశగా అడుగులు పడుతున్నాయి. వేలకొద్దీ ఉన్న స్లీపర్ బస్సులను ఉన్నపళంగా రద్దు చేయడం సాధ్యమేనా? అనే సందేహాలకు సమాధానం కూడా ఉంది. చిత్తశుద్ధి ఉంటే కేవలం రెండేళ్లలోనే స్లీపర్ బస్సులను నిర్మూలించవచ్చు.

**కంప్లీట్ బ్యాన్ ఎలా..?**

మొదటి మూడునెలల్లో ఉత్పత్తి, దిగుమతి నిలిపి వేయడం ఫస్ట్ స్టెప్.

తర్వాత తొమ్మిది నెలల పాటు రూట్ కెపాసిటీ ప్రకారం.. సీటర్ బస్సులతో స్లీపర్ సర్వీసులను రీప్లేస్ చెయ్యడం..

ఏడాదిన్నర లేదా రెండేళ్లలో స్లీపర్ బస్సులను పూర్తిగా నిలిపివేయవచ్చు.

ఈ రెండేళ్లలో ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా చూడాలి.

హైస్పీడ్ రైళ్ల సంఖ్యను పెంచడం, చవక ప్రయాణాన్ని అలవాటు చేయడానికి ప్రత్యేక బడ్జెట్లు కేటాయించడం.. ఇవీ ప్రత్యామ్నాయ మార్గాలు

అంతర్రాష్ట్ర రవాణా వ్యవస్థను సరిగ్గా సమన్వయం చేసుకోవడం, తనిఖీల సంఖ్య పెంచడం, బస్సుల ఫిట్‌నెస్‌ను పెంచడం..

పెనాల్టీల మోతాదును పది లక్షల దాకా పెంచడం.. ఈ రూల్‌బుక్‌ని పాటిస్తే స్లీపర్ బస్సులపై కంప్లీట్ బ్యాన్ సాధ్యమేగా?

మరోవైపు జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా స్లీపర్ బస్సుల ప్రమాదాలపై సీరియస్‌గా రియాక్టయింది. చీ=జ చేసిన మొదటి సిఫార్సు కూడా ఇదే. అన్ని స్లీపర్ బస్సులను వెనక్కు పిలిపించాలని సూచించింది. స్లీపర్ బస్సులను నియంత్రించాల్సిందే అని కేంద్ర ప్రభుత్వానికి, అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు, హైవేస్ అథారిటీకి లేఖలు కూడా రాసింది. సో, స్లీపర్ బస్సుకు క్లయిమాక్స్ మొదలైనట్టేనా?

విజేత



## ముంబైకు భారీ షాక్.. ఐపీఎల్ నుంచి రోహిత్ శర్మ ఔట్.. గాయంపై లేటెస్ట్ అప్డేట్ ఇదే?




ముంబై ఇండియన్స్ అభిమానులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన కీలక పోరులో ఓటమి పాలవ్వడమే కాకుండా, జట్టు స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. మైదానంలో ఇబ్బంది పడుతూనే ఆటను వదిలి వెళ్లిన రోహిత్ ప్రస్తుత పరిస్థితిపై తాజా సమాచారం వెలువడింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం సాయంత్రం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది. డిఫెండింగ్ ఛాంపియన్ బెంగళూరు చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటి వరకు 4 మ్యాచ్ లు ఆడిన ముంబై టీం కేవలం ఒక్క మ్యాచ్ లోనే గెలిచి, 3 మ్యాచ్ లు ఓడిపోయింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం సాయంత్రం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది. డిఫెండింగ్ ఛాంపియన్ బెంగళూరు చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటి వరకు 4 మ్యాచ్ లు ఆడిన ముంబై టీం కేవలం ఒక్క మ్యాచ్ లోనే గెలిచి, 3 మ్యాచ్ లు ఓడిపోయింది. ఈక్రమంలో ముంబై జట్టుకు మరో బిగ్ షాక్ తగిలింది. రోహిత్ శర్మకు తొడ కండరాల గాయం (హామ్‌స్ట్రింగ్) కావడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో 13 బంతుల్లో 19 పరుగులు చేసిన రోహిత్, క్రీజులో ఉన్నంతసేపు అసౌకర్యంగా కనిపించాడు. ముంబైలోని విపరీతమైన ఉక్కపోతకు తోడు గాయం తీవ్రత పెరగడంతో, ఫిజియోతో చర్చించిన అనంతరం ఆయన మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఈక్రమంలో ముంబై జట్టుకు మరో బిగ్ షాక్ తగిలింది. రోహిత్ శర్మకు తొడ కండరాల గాయం (హామ్‌స్ట్రింగ్) కావడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో 13 బంతుల్లో 19 పరుగులు చేసిన రోహిత్, క్రీజులో ఉన్నంతసేపు అసౌకర్యంగా కనిపించాడు. ముంబైలోని విపరీతమైన ఉక్కపోతకు తోడు గాయం తీవ్రత పెరగడంతో, ఫిజియోతో చర్చించిన అనంతరం ఆయన మైదానాన్ని వీడాల్సి వచ్చింది. మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ ఆటగాడు షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ మాట్లాడుతూ, రోహిత్ గాయం ఎంత తీవ్రంగా ఉందో ప్రస్తుతానికి ఖచ్చితంగా చెప్పలేమని పేర్కొన్నాడు. ఇది అభిమానుల్లో కొంత ఆందోళన రేకెత్తించింది. అయితే, తాజాగా అందుతున్న నివేదికల ప్రకారం రోహిత్ శర్మకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. సోమవారం నాడు ఆయనకు స్కానింగ్ పరీక్షలు జరుగుతాయని, ఆ ఫలితాల ఆధారంగానే తదుపరి మ్యాచ్‌లలో ఆయన భాగస్వామ్యంపై స్పష్టత వస్తుందని సమాచారం. మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ ఆటగాడు షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ మాట్లాడుతూ, రోహిత్ గాయం ఎంత తీవ్రంగా ఉందో ప్రస్తుతానికి ఖచ్చితంగా చెప్పలేమని పేర్కొన్నాడు. ఇది అభిమానుల్లో కొంత ఆందోళన రేకెత్తించింది. అయితే, తాజాగా అందుతున్న నివేదికల ప్రకారం రోహిత్ శర్మకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. సోమవారం నాడు ఆయనకు స్కానింగ్ పరీక్షలు జరుగుతాయని, ఆ ఫలితాల ఆధారంగానే తదుపరి మ్యాచ్‌లలో ఆయన భాగస్వామ్యంపై స్పష్టత వస్తుందని సమాచారం. పంజాబ్‌తో మ్యాచ్‌కు దూరం కానున్నారా ముంబై ఇండియన్స్ తమ తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. అయితే, జట్టు యాజమాన్యం రోహిత్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోవాలని అనుకోవడం లేదు. ఒకవేళ గాయం స్వల్పమైనది అయినప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా పంజాబ్‌తో జరిగే మ్యాచ్‌లో ఆయనకు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. ఐపీఎల్ సుదీర్ఘమైన టోర్నీ కావడంతో, కీలకమైన చివరి దశ మ్యాచ్‌ల కోసం రోహిత్‌ను సంపూర్ణ ఆరోగ్యంతో ఉంచాలని ముంబై యోచిస్తోంది. పంజాబ్‌తో మ్యాచ్‌కు దూరం కానున్నారా: ముంబై ఇండియన్స్ తమ తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. అయితే, జట్టు యాజమాన్యం రోహిత్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోవాలని అనుకోవడం లేదు. ఒకవేళ గాయం స్వల్పమైనది అయినప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా పంజాబ్‌తో జరిగే మ్యాచ్‌లో ఆయనకు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. ఐపీఎల్ సుదీర్ఘమైన టోర్నీ కావడంతో, కీలకమైన చివరి దశ మ్యాచ్‌ల కోసం రోహిత్‌ను సంపూర్ణ ఆరోగ్యంతో ఉంచాలని ముంబై యోచిస్తోంది. రోహిత్ శర్మ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు దూరం కావడం ముంబై బ్యాటింగ్ లైనప్‌కు పెద్ద లోటు. ఓపెనింగ్‌లో ఆయన ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు, ముంబై తిరిగి విజయాల బాట ఎలా పడుతుంది అనేది ఆసక్తికరంగా మారింది. అభిమానులు మాత్రం తమ అభిమాన ఆటగాడు త్వరగా కోలుకుని మైదానంలోకి అడుగుపెట్టాలని కోరుకుంటున్నారు. రోహిత్ శర్మ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు దూరం కావడం ముంబై బ్యాటింగ్ లైనప్‌కు పెద్ద లోటు. ఓపెనింగ్‌లో ఆయన ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు, ముంబై తిరిగి విజయాల బాట ఎలా పడుతుంది అనేది ఆసక్తికరంగా మారింది. అభిమానులు మాత్రం తమ అభిమాన ఆటగాడు త్వరగా కోలుకుని మైదానంలోకి అడుగుపెట్టాలని కోరుకుంటున్నారు.

## ఆర్‌సీబీ తుఫాన్ బ్యాటింగ్ వెనుక 'మాస్టర్‌మైండ్' అతనే కృనాల్ పాండ్యా ఆసక్తికర వ్యాఖ్యలు

**బెంగళూరు జట్టు బ్యాటర్ల వీరవిహారం వెనుక ఉన్న అసలు రహస్యాన్ని కృనాల్ పాండ్యా బయటపెట్టాడు. జట్టులోని ప్రతి ఆటగాడి నైపుణ్యాన్ని సానబెట్టడంలో దినేష్ కార్తీక్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రస్తుతం ఆర్‌సీబీ బ్యాటింగ్ లైనప్ ఉన్న ఫామ్ చూసి అందరికంటే**




**ఎక్కువగా ఆయనే సంతోషిస్తున్నారని కృనాల్ ప్రశంసల వర్షం కురిపించాడు.**

ఆర్‌సీబీ తుఫాన్ బ్యాటింగ్ వెనుక 'మాస్టర్‌మైండ్' అతనే: కృనాల్ పాండ్యా ఆసక్తికర వ్యాఖ్యలు ప్రస్తుత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు బ్యాటింగ్ విభాగం అద్భుతమైన ప్రదర్శనతో దూసుకుపోతోంది. మైదానంలో ఆటగాళ్లు కనబరుస్తున్న దూకుడు వెనుక ఒక వ్యూహకర్త కృషి ఉందని లక్నో జట్టు ఆటగాడు కృనాల్ పాండ్యా అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా క్లిష్ట పరిస్థితుల్లో కూడా బ్యాటర్లు ఆత్మవిశ్వాసంతో ఆడటం వెనుక దినేష్ కార్తీక్ అందించిన శిక్షణ, సూచనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు.

### దినేష్ కార్తీక్ జట్టు వ్యూహకర్త..

జట్టులో దినేష్ కార్తీక్‌ను అందరూ 'మాస్టర్‌మైండ్' అని పిలుచుకుంటారని కృనాల్ వెల్లడించాడు. కేవలం అనుభవం ఉన్న ఆటగాడిగానే కాకుండా, తోటి క్రీడాకారులకు మార్గనిర్దేశం చేయడంలో ఆయన ముందుంటారని తెలిపాడు. నెట్స్ ప్రాక్టీస్ సమయంలో ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారి లోపాలను సరిదిద్దడంలో కార్తీక్ పడుతున్న శ్రమ ఇప్పుడు ఫలితాలను ఇస్తోందని కృనాల్ కొనియాడాడు.

### సమిష్టి కృషికి లభించిన ఫలితం..

గత కొన్ని మ్యాచ్‌లుగా బెంగళూరు బ్యాటర్లు భారీ స్కోర్లు సాధిస్తుండటం గమనార్హం. దీనిపై కృనాల్ మాట్లాడుతూ, "మా జట్టు బ్యాటింగ్ ఇంత బలంగా తయారవ్వడానికి ప్రధాన కారణం దినేష్ కార్తీక్. ఆయన ప్రతి ఆటగాడితో కలిసి గంటల తరబడి శ్రమించాడు. ఈ రోజు మా బ్యాటర్లు ఆడుతున్న తీరు చూసి కార్తీక్ అత్యంత ఆనందంగా ఉన్నాడు. ఆయన పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కుతోంది" అని అన్నాడు.

### భవిష్యత్తు లక్ష్యాలపై ధీమా..

బ్యాటింగ్ విభాగంలో వచ్చిన ఈ సానుకూల మార్పులు జట్టును విజయపథంలో నడిపిస్తాయని యాజమాన్యం నమ్మకంతో ఉంది. అనుభవజ్ఞుడైన కార్తీక్ వ్యూహాలు కుర్రాళ్లకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. మైదానంలో బంతిని బాదే విధానం నుంచి, వికెట్ల మధ్య పరుగెత్తడం వరకు ప్రతి అంశంలోనూ కార్తీక్ మార్కు కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ జోరును ఇలాగే కొనసాగిస్తే

## ముంబయిపై గెలిచినా కోపం ఎందుకు హెల్మెట్ విసిరేసిన విరాట్- బీసీసీఐ యాక్షన్ తీసుకుంటుందా

**ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోపంతో ఊగిపోయిన విరాట్- ఔటైన తర్వాత మైదానంలోనే హెల్మెట్, గ్లోవ్స్ విసిరేసిన వీడియోలు వైరల్- ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ క్రమశిక్షణా చర్యల ముప్పు**



ఐపీఎల్ 2026లో భాగంగా వాంఖడే స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఘనవిజయం సాధించింది. అయితే ఈ గెలుపు కంటే ఎక్కువగా విరాట్ కోహ్లీ ప్రవర్తన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్‌లో 50 పరుగులతో మెప్పించిన కోహ్లీ, ఔటైన తర్వాత తన కోపాన్ని ఆపుకోలేకపోయారు. పెవిలియన్‌కు వెళ్లే క్రమంలో అతను చేసిన ఒక పని ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. ఇది కేవలం కోపమేనా లేక ఐపీఎల్ నిబంధనల ఉల్లంఘనా అనే చర్చ మొదలైంది. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బీసీసీఐ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అసలు విరాట్ ఏం చేశారు నిబంధనలు ఏం చెబుతున్నాయో ఇప్పుడు చూద్దాం.

మైదానంలో కోహ్లీ ఆగ్రహం- వీడియోలు వైరల్

ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 38 బంతుల్లో 50 పరుగులు చేశారు. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో సూర్యకుమార్ యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగారు. అయితే తన ఆట తీరు పట్ల అసంతృప్తిగా ఉన్న కోహ్లీ, బౌండరీ లైన్ దాటిన తర్వాత తన గ్లోవ్స్ హెల్మెట్‌ను కోపంతో నేలకేసి విసిరేశారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. సాధారణంగా అగ్రెసివ్‌గా ఉండే కోహ్లీ, ఇలా క్రీడా సామగ్రిని విసిరేయడం ఐపీఎల్ నిబంధనల ప్రకారం నేరంగా పరిగణించబడుతుంది.

బీసీసీఐ యాక్షన్ తీసుకుంటుందా

కోహ్లీ ప్రవర్తన ఇప్పుడు క్రమశిక్షణా చర్యలకు దారితీసేలా కనిపిస్తోంది. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ఆటగాళ్లు మైదానంలో సంయమనం పాటించాలి. కోహ్లీ గ్లోవ్స్ హెల్మెట్ విసిరేయడం ఆర్టికల్ 2.2 నిబంధనలను ఉల్లంఘించినట్లు అవుతుంది. ఒకవేళ మ్యాచ్ రిఫరీ దీనిని తీవ్రంగా పరిగణిస్తే విరాట్‌పై జరిమానా విధించే అవకాశం ఉంది. గతంలో కూడా పలువురు ఆటగాళ్లు ఇలాంటి పనులు చేసి జరిమానాలు ఎదుర్కొన్నారు. స్టార్ ప్లేయర్ అయినంత మాత్రాన నిబంధనల నుంచి మినహాయింపు ఉండదు కాబట్టి బీసీసీఐ దీనిపై విచారణ జరిపే అవకాశం ఉంది.

ఆర్టికల్ 2.2 ఏం చెబుతోంది

ఐపీఎల్ నిబంధనావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం క్రికెట్ పరికరాలను, దుస్తులను లేదా మైదానంలోని వస్తువులను దుర్వినియోగం చేయడం నేరం. వికెట్లను తన్నడం, అడ్వర్టైజింగ్ బోర్డులను కొట్టడం, డ్రెస్సింగ్ రూమ్ తలుపులను బాదడం వంటి చర్యలు ఇందులోకే వస్తాయి. కోహ్లీ హెల్మెట్ విసిరేయడం కూడా 'అబ్యూస్ ఆఫ్ క్రికెట్ ఎక్విప్‌మెంట్' కిందికే వస్తుంది. ఇది లెవల్ 1 నేరంగా పరిగణించబడుతుంది. ఇలాంటి పనులు చేసినందుకు ఆటగాళ్లకు హెచ్చరికలతో పాటు జరిమానా కూడా విధిస్తారు.

జరిమానా ఎంత ఉండవచ్చు

ఐపీఎల్ నిబంధనల ప్రకారం లెవల్ 1 నేరం రుజువైతే సదరు ఆటగాడికి మ్యాచ్ ఫీజులో 10 శాతం నుంచి 25 శాతం వరకు జరిమానా పడే అవకాశం ఉంది. అంతేకాకుండా ఒక డెమెరిట్ పాయింట్‌ను కూడా కేటాయిస్తారు. కోహ్లీ వీడియో ఆధారంగా రిఫరీ చర్యలు తీసుకుంటే మ్యాచ్ ఫీజులో కోత పడటం ఖాయంగా కనిపిస్తోంది. సాధారణంగా ఇలాంటి విషయాల్లో మ్యాచ్ రిఫరీదే అంతిమ నిర్ణయం. కోహ్లీ ఉద్దేశపూర్వకంగా చేశారా లేక ఆవేశంలో జరిగిందా అనే కోణంలో విచారణ జరగనుంది.

ముంబయిపై కోహ్లీ అరుదైన రికార్డ్

వివాదాల సంగతి పక్కన పెడితే, ఇదే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఒక అరుదైన రికార్డును చేరుకున్నారు. ముంబయి ఇండియన్స్‌పై ఐపీఎల్, ఛాంపియన్స్ లీగ్ కలిపి 1000 పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు సృష్టించారు. ఈ మ్యాచ్‌కు ముందు అతనికి 20 పరుగులు అవసరం కాగా, కేవలం 11 బంతుల్లోనే ఆ మార్కును చేరుకున్నారు. ప్రస్తుతం ముంబయిపై కోహ్లీ ఖాతాలో 1030 పరుగులు ఉన్నాయి. కేఎల్ రాహుల్ (977), శిఖర్ ధావన్ (901) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. తన ఫేవరెట్ టీమ్‌పై కోహ్లీ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకున్నారు. మరోవైపు ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 18 పరుగుల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో మూడవ స్థానానికి చేరుకుంది. ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్ అర్ధశతకాలతో రాణించడంతో ఆర్సీబీ 240 పరుగుల భారీ స్కోరు సాధించింది. ముంబయి ఆటగాళ్లు పోరాడినా లక్ష్యం పెద్దది కావడంతో ఓటమి తప్పలేదు. ఆర్సీబీకి ఇది మూడవ విజయం కావడం విశేషం.

## గ్రౌండ్ సిబ్బందికి రూ.25 లక్షల నగదు బహుమతి- ఎందుకంటే?

**గ్రౌండ్ సిబ్బంది అవిశ్రాంత కృషికి ఏసీఏ సత్కారం- మూడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించినందుకు గ్రౌండ్‌బాయ్స్ కు దక్కిన గౌరవం**




అసోం క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) గువాహటిలోని తమ గ్రౌండ్ సిబ్బంది అవిశ్రాంత కృషిని సత్కరించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనప్పటికీ, వారి కృషి వల్లే ఐపీఎల్ 2026కు సంబంధించిన మూడు షెడ్యూల్డ్ లీగ్ మ్యాచ్‌లు విజయవంతంగా నిర్వహించగలిగారని చెప్పింది. ఈ మేరకు ఆదివారం నాడు ఒక ప్రశంసనీయమైన చర్యగా, బర్సపారా స్టేడియంలోని గ్రౌండ్స్‌మెన్‌లకు క్రికెట్ బోర్డు రూ. 25 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది.అసోం క్రికెట్ అసోసియేషన్, బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా, ఏసీఏ అధ్యక్షుడు తరంగ గొగోయ్ ఏసీఏ సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్ 'లో పోస్ట్ చేశారు. "గువాహటిలోని ఏసీఏ స్టేడియంలో మూడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించడం వెనుక, ప్రచారానికి దూరంగా ఉంటూ, అవిశ్రాంతంగా పనిచేసే ఒక బృందం ఉంది. అదే మా అంకితభావం గల గ్రౌండ్ సిబ్బంది" అని పేర్కొన్నారు. "ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య పనిచేస్తూ, క్యూరేటర్లు, గ్రౌండ్స్‌మెన్‌లు పిచ్‌లను అత్యున్నత ప్రమాణాలతో సిద్ధం చేసి, నిర్వహించేలా చూసుకున్నారు" అని తమ ప్రకటనలో పేర్కొన్నారు. "వారి కృషి మ్యాచ్‌లు సజావుగా జరగడంలో కీలక పాత్ర పోషించింది. అలాగే జాతీయ స్థాయిలో ఈ వేదికకు పెరుగుతున్న ఖ్యాతిని నిలబెట్టడంలో కూడా సహాయపడింది" అని ఆ ప్రకటనలో తెలిపారు.

ఆ సేవకు గుర్తింపుగా ఈ రివార్డ్

కాగా, వారి అమూల్యమైన సేవలకు గుర్తింపుగా, క్యూరేటర్, గ్రౌండ్స్‌మెన్‌లకు రూ.25 లక్షల రివార్డును ప్రకటించడానికి అసోం క్రికెట్ అసోసియేషన్ గర్విస్తోందని తెలిపింది. అసోసియేషన్ అధ్యక్షుడు తరంగ గొగోయ్, కార్యదర్శి సనాతన్ దాస్, జట్టు వృత్తి నైపుణ్యాన్ని, నిబద్ధతను ప్రశంసించారు. మ్యాచ్‌లు సజావుగా జరగడంలో వారి అంకితభావమే కీలకమని ఎక్స్ పోస్ట్ లో పేర్కొన్నారు. "మ్యాచ్ కార్యకలాపాలకు అసలైన వెన్నెముక మీరు. మీ కృషి వృథాగా పోదు" అని ట్వీట్ చేశారు.

వర్షం పడినా మ్యాచ్ కు అంతరాయం కలుగకుండా

ఈ వేదికపై నిర్వహించిన మూడు మ్యాచ్‌లలో, రెండు మ్యాచ్‌లకు వర్షం అంతరాయం కలిగించింది. వర్షం కారణంగా రాజస్థాన్ రాయల్స్ (== ), ముంబయి ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ ను 11 ఓవర్లకు కుదించారు. ఇందులో రాజస్థాన్ విజయం సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన రాజస్థాన్ మ్యాచ్ ప్రారంభానికి కూడా వర్షం అంతరాయం కలిగించింది. ఫలితంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. కానీ ఒక్క ఓవర్ కూడా వృథా కాలేదు. వర్షం పడుతున్నప్పటికీ మ్యాచ్ జరిగేలా కృషి చేసినందుకు గానూ గ్రౌండ్స్‌మెన్‌లకు ఏసీఏ పురస్కారం అందజేసింది.

రాజస్థాన్ అద్భుత ప్రదర్శన

ఐపీఎల్ 2026లో భాగంగా ముంబయి, రాజస్థాన్ మధ్య జరిగి మ్యాచ్ ను వర్షం కారణంగా 11 ఓవర్లకు కుదించారు. అయినప్పటికీ ఆటలో ఎక్కడా ఉత్కంఠ తగ్గలేదు. ముఖ్యంగా యువ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ చేసిన విధ్వంసకర బ్యాటింగ్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. అలా రాజస్థాన్ అద్భుత ప్రదర్శనతో ముంబయి ఇండియన్స్‌పై 27 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా వైభవ్

గువాహటి వేదికగా జరిగిన మరో మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ ఆర్సీబీపై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. బెంగళూరు టీం 202 స్కోర్ ను లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ రాజస్థాన్ 18 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి, ఆ లక్ష్యాన్ని ఛేదించింది. ఈ ఛేదనలో వైభవ్ ఆటే హైలైట్ గా నిలిచింది. తుఫాన్ ఇన్నింగ్స్ తో చెలరేగిన యంగ్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా దక్కింది.

## హై స్కోరింగ్ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం- పోరాడి ఓడిన ముంబయి

**ముంబయి ఇండియన్స్‌దకు మూడో ఓటమి- సొంతగడ్డపై భంగపాటు- ఆర్సీబీ 18 రన్స్ తేడాతో విజయం**



వాంఖడే వేదికగా ముంబయి ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఆర్సీబీ 18 పరుగుల తేడాతో నెగ్గింది. ఆర్సీబీ నిర్దేశించిన 241 పరుగుల భారీ ఛేదనలో ముంబయి 20 ఓవర్లలో 5 వికెట్లకు 222 పరుగులే చేసింది. రూథర్ ఫోర్డ్ (71) మెరుపులు సరిపోలేదు. హార్దిక్ పాండ్య (40), రికెల్టన్ (37) ఫర్వాలేదనిపించారు. ఆర్సీబీ బౌలర్లలో సుయాశ్ శర్మ 2, రసిక్ ధర్, డఫీ, కృనాల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ భారీ స్కోరు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (78 పరుగులు), విరాట్ కోహ్లీ (50 పరుగులు)లతో పాటు కెప్టెన్ రజత్ పటీదార్ (53 పరుగులు) హాఫ్ సెంచరీలు చేశారు. ముంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్య, శాంట్నర్, శార్దూల్ ఠాకూర్, బౌల్ట్ తలా వికెట్ తీశారు.

మ్యాచ్ గురించి మరిన్ని విషయాలు

ఐపీఎల్ లో 200+ టార్గెట్ ను అత్యధికసార్లు కాపాడుకున్న జట్టుగా చెన్నై సూపర్ కింగ్స్ తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్ లో నిలిచింది. ఈ రెండు జట్లు చెరో 23సార్లు ఈ టార్గెట్ ను కాపాడుకున్నాయి ముంబయి- ఆర్సీబీ మధ్య గత 8 మ్యాచ్ ల్లో ఆర్సీబీదే పైచేయిగా ఉంది. ఇందులో అత్యధికంగా ఆర్సీబీ ఆరుసార్లు నెగ్గగా, ముంబయి రెండు మ్యాచ్ ల్లో మాత్రమే విజయం సాధించింది ఈ మ్యాచ్ లో ముంబయి స్కోర్ 222-5. ఐపీఎల్ లో ఆర్సీబీపై ఆ జట్టుకిదే హైయ్యెస్ట్ స్కోర్. గతంలో 2018లో 213-6 స్కోర్ టాప్ లో ఉండేది ముంబయి బ్యాటర్ షర్ఫేన్ రూథర్ ఫోర్డ్ 71 పరుగులు చేశాడు. ముంబయి తరఫున ఆరు లేదా అంతకంటే తక్కువ బ్యాటింగ్ ఆర్డర్ లో ఓ బ్యాటర్ చేసిన రెండో అత్యధిక స్కోర్ ఇది. టాప్ లో హార్దిక్ పాండ్య ఉన్నాడు. అతడు 2019లో కోల్ కతా నైట్ రైడర్స్ పై 91 పరుగులు చేశాడు ప్రస్తుత సీజన్‌లో ఆర్సీబీకి ఇది నాలుగు మ్యాచ్ ల్లో మూడో విజయం. మరోవైపు అన్నే మ్యాచ్ లు ఆడిన ముంబయి ఇది మూడో ఓటమి

రోహిత్ కు ఏమైంది

ఛేజింగ్ లో రోహిత్ శర్మ బ్యాటింగ్ చేస్తుండగా అతడికి తొడ వెనుక కండరాలు పట్టేశాయి. అప్పటికి అతడు 13 బంతుల్లో 19 పరుగులు చేశాడు. ఇందులో 2 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి ఊపు మీద కనిపించాడు. దీంతో ముంబయి అభిమానుల్లో కొండంత ఆశలు నెలకొన్నాయి. కానీ, ఆరో ఓవర్లో ప్రారంభానికి ముందే అతడికి నొప్పి ఎక్కువైంది. ఫిజియో వచ్చి చూశాడు. దీంతో రోహిత్ సెట్ అయినట్లు కనిపించాడు. కానీ తొలి బంతికే సింగిల్ తీసి, రెండో బంతి ఆడిన తర్వాత మళ్లీ నొప్పితో బాధపడ్డాడు. దీంతో క్రీజును వీడాలని డిసైడ్ అయ్యాడు. అంపైర్ అనుమతితో రోహిత్ 5.2 ఓవర్ వద్ద రిటైర్ హర్ట్ గా వెనుదిరిగాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ క్రీజులోకి వచ్చాడు. అప్పటికి ముంబయి స్కోర్ 51-0. ఇక హిట్ మ్యాన్ గాయంపై అప్డేట్ రావాల్సి ఉంది. ఈ నెల 16న పంజాబ్ కింగ్స్ తో ముంబయి ఆడాల్సి ఉంది. అప్పటిలోగా రోహిత్ కమ్ బ్యాక్ ఇవ్వాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

హిట్ మ్యాన్ సూపర్ రికార్డ్

ఈ మ్యాచ్ లో రోహిత్ చేసింది 19 పరుగులే అయినా ఖాతాలో అరుదైన రికార్డు వేసుకున్నాడు. ఐపీఎల్ లో అతడు ముంబయి ఇండియన్స్ తరఫున 6 వేల పరుగులు చేసిన తొలి బ్యాటర్ గా రికార్డు కొట్టాడు. 2011లో ముంబయి ఫ్రాంచైజీతో చేరిన రోహిత్ 15ఏళ్లుగా ఇదే జట్టుకు ఆడుతున్నాడు. ఈ క్రమంలో 231 ఇన్నింగ్స్ లో 6013 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 40 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ లిస్ట్ లో రోహిత్ తర్వాతి స్థానంలో సూర్యకుమార్ 3809 రన్స్ తో సెకండ్ ప్లేస్ లో ఉన్నాడు

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com